నల్లగొండ
# వార్త
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
సోమవారం 20, అక్టోబర్ 2025 16 పేజీలు


## అసమానతలు లేని సమాజం కోసం యువత ఉద్యమించాలి

16లో...






# దీపాల పండుగ దీపావళి

## దివ్య దీప్తుల దీపావళి

2లో..

- నరకాసురుడిని సంహరించిన మరుసటి రోజే దీపావళి
- మహాలక్ష్మి పూజకు ప్రాధాన్యత
- నేడు దీపాల వరుస పండుగ దీపావళి
- చీకటిని పారదోలేందుకు దీపాల అలంకరణ, బాణాసంచా కాల్చడం



వార్త పాఠకులకు దీపావళి శుభాకాంక్షలు

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)

దేశంలోని ప్రతి ఒక్కరూ ఆనందోత్సాహాలతో జరుపుకునే పండుగ దీపావళి. గ్రామాల్లో, పట్టణాలలో, నగరాలలో దీపావళి శోభ సంతరించుకుంది. దీప కాంతుల నడుమ దీపావళి పర్వదినాన్ని ప్రజలు ఘనంగా భక్తశ్రద్ధలతో జరుపుకుంటారు. దీపావళిని పలువురు దీపాల పండుగ అంటుంటారు. దీపాల వరుస అంటారు. దీపావళికి పలు రకాల పేర్లు ఉన్నాయి.సుదూర ప్రాంతాలలో ఉంటున్న వారంతా తమ స్వగ్రామాలకు చేరుకున్నారు. కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితుల నడుమ ఆనందోత్సాహాలతో దీపావళి పర్వదిన వేడుకలను జరుపుకొనున్నారు. ఈ మేరకు ఏర్పాట్లు సిద్ధం చేసుకున్నారు. ఉమ్మడి నల్గొండ జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామాలలో దీపావళి శోభ సంతరించుకుంది. దీప కాంతులతో గ్రామ వీధులన్నీ దర్శనం ఇవ్వనున్నాయి. భారతీయ సంస్కృతి ప్రతిబింబించేలా పండుగను జరుపుకుంటారు. కుల, మత, వర్గ విభేదాలను విస్మరించి సమైక్యంగా జరుపుకునే పండుగ దివ్య దీప్తుల దీపావళి. జగతిని జాగృతం చేసే చైతన్య దీప్తుల శోభావళి.


## అందినకాడికి నిలువు దోపిడి

- అక్రమ ధాన్యం తూకాలకు అడ్డాగా మారుతున్న వే బ్రిడ్జి కాంటాలు
- అన్నదాతలకు తప్పని శరగోపాలు, కర్షకుల కన్నీళ్లు తుడిచే వారే కరవు
- నిద్ర మత్తులో జోగుతున్న తూనికల కొలతల శాఖ.

2లో...

భువనగిరి, అక్టోబర్ 19 (ప్రభాతవార్త :

పంట పొలంలో రైతు చెమటతో పండించిన ధాన్యం తూకం వద్ద చిల్లరగా మారిపోతోంది. వానాకాల సీజన్ ధాన్యం కొనుగోలు కార్యక్రమం ప్రారంభమైనప్పటి నుంచి రైతు మనసులో ఒకే ఆవేదన కొట్టొచ్చినట్లు కనిపిస్తుంది. అదే తూకం న్యాయం జరగడం లేదని.



## తగ్గిన కిక్కు

16లో...



- గతం కంటే భారీగా తగ్గిన దరఖాస్తులు
- ఉమ్మడి నల్గొండలో భారీగా కోల్పోయిన ఆదాయం
- 336 షాపులకు 9883 దరఖాస్తులు
- యాదాద్రి జిల్లాలో 82వైన్స్ లకు2647దరఖాస్తులు
- మరో మారు పొడగించిన ప్రభుత్వం
- ఈనెల 23 వరకు దరఖాస్తుల స్వీకరణ
- అక్టోబర్ 27న కలెక్టర్ల సమక్షంలో డ్రాటెండర్ దారుల్లో కనిపించని కోలాహలం

## తెల్లారితే ప్రారంభం... కానీ చీకటిలోనే విషాదం

డాంకిట్ ఫిల్టర్ కాఫీ హోటల్‌లో ఘోర ప్రమాదం

ఒకే కుటుంబానికి చెందిన ఇద్దరు మృతి - మరో ఇద్దరికి తీవ్ర గాయాలు

3లో...

చిట్యాల రూరల్, అక్టోబర్ 18, (ప్రభాతవార్త :

## ముహూర్తం మెప్పుడో...!

ఇంచార్జిల పాలనలో ఇష్టరాజ్యం

16లో...

భువనగిరి, అక్టోబర్ 19 (ప్రభాతవార్త

# దీపాల పండుగ దీపావళి

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)

దేశంలోని ప్రతి ఒక్కరూ ఆనందోత్సాహాలతో జరుపుకునే పండుగ దీపావళి. గ్రామాల్లో, పట్టణాలలో, నగరాలలో దీపావళి శోభ సంతరించుకుంది. దీప కాంతుల నడుమ దీపావళి పర్వదినాన్ని ప్రజలు ఘనంగా భక్తశ్రద్ధలతో జరుపుకుంటారు. దీపావళిని పలువురు దీపాల పండుగ అంటుంటారు. దీపాల వరుస అంటారు. దీపావళికి పలు రకాల పేర్లు ఉన్నాయి.సుదూర ప్రాంతాలలో ఉంటున్న వారంతా తమ స్వగ్రామాలకు చేరుకున్నారు. కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితుల నడుమ ఆనందోత్సాహాలతో దీపావళి పర్వదిన వేడుకలను జరుపుకొనున్నారు. ఈ మేరకు ఏర్పాట్లు సిద్ధం చేసుకున్నారు. ఉమ్మడి నల్గొండ జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామాలలో దీపావళి శోభ సంతరించుకుంది. దీప కాంతులతో గ్రామ వీధులన్నీ దర్శనం ఇవ్వనున్నాయి. భారతీయ సంస్కృతి ప్రతిబింబించేలా పండుగను జరుపుకుంటారు. కుల, మత, వర్గ విభేదాలను విస్మరించి సమైక్యంగా జరుపుకునే పండుగ దివ్య దీప్తుల దీపావళి. జగతిని జాగృతం చేసే చైతన్య దీప్తుల శోభావళి. లంకలోని రావణుడిని సంహరించి శ్రీరాముడు సతీ సమేతంగా అయోధ్యకు తిరిగి వస్తాడు. రామాయణం ప్రకారం దీపావళి అంటే రాముడు, సీత, లక్ష ్మణుడు, హనుమంతుడు. 14 సంవత్సరాలు అయోధ్యలో గడిపిన తర్వాత రాముడు రాక్షస రాజైన రావణుడిని సంహరించి అయోధ్యకు చేరుకున్న రోజు. అయోధ్యలో రాముడు, సీత పట్టాభిషిక్తుడు అయిన రోజుగా దీపావళిని పేర్కొంటారు. రాముడు నిర్ణయాలు ఎప్పుడు ధర్మానికి అనుగుణంగా ఉంటాయి. దీపావళి పండుగ ప్రతి ఒక్కరికి తమ జీవితంలో ధర్మాన్ని కాపాడుకోవడానికి ఒక జ్ఞాపికగా పనిచేస్తుంది. ఈ క్రమంలో ప్రజలంతా ఆనందోత్సాహాలతో దీపావళి పండుగ జరుపుకుంటారని రామాయణం పేర్కొంటుంది. నరకాసురుడనే రాక్షసుడిని సంహరించిన మరుసటి రోజు అతడి పీడ విరగడైందని ఆనందంతో ప్రజలు దీపావళి జరుపుకుంటారని పురాణాలు చెబుతున్నాయి. చీకటిని పారద్రోలుతు వెలుగులు తెచ్చే పండుగగా విజయానికి ప్రతీకగా దీపావళి పండుగను జరుపుకుంటారు. ఈ పండుగ ప్రతి సంవత్సరం ఆశ్వయుజ అమావాస్య రోజున వస్తుంది. దీనికి ముందు రోజు నరక చతుర్దశి జరుపుకుంటారు. దీపాలతో గృహాల ప్రాంగణాలు అలంకరిస్తారు. నూతన వస్త్రాలు ధరిస్తారు. పిండి వంటలు చేసుకుంటారు. ఆనందోత్సాహాలతో బాణాసంచా కాలుస్తారు. దీపావళి పండుగ రోజు మహాలక్ష్మి ్మ పూజను జరుపుకుంటారు. ఆశ్వయుజ బహుళ చతుర్దశి నరక చతుర్దశి గా ప్రసిద్ధి చెందింది. నరకాసురుడు అనే రాక్షసుడు సాధు జనాలను పీడిస్తూ దేవ, మర్త్య లోకాలలో సంక్షోభాన్ని కలిగించాడు. కృతయుగంలో హిరణ్యాక్షని వధించిన వరాహ స్వామి కి, భూదేవికి అసుర సంధ్యా సమయంలో జన్మిస్తాడు నరకుడు. లోక కంటకుడైన మహావిష్ణువు వధించరాదని తల్లి అయిన తన చేతిలోనే మరణించేలా వరం పొందుతుంది భూదేవి. మహావిష్ణువు ద్వాపరయుగంలో శ్రీకృష్ణ భగవానునిగా అవతరించినప్పుడు భూదేవి సత్యభామగా జన్మిస్తుంది. ఈ క్రమంలో నరకాసురుడు చేస్తున్న అధర్మ కృత్యాలను అరికట్టేందుకు సత్యభామ సమేతంగా తరలి వెళ్తాడు శ్రీకృష్ణుడు. వారి మధ్య జరిగిన భీకర సంగ్రామంలో భూదేవి అంశ అయిన సత్యభామ శరఘాతాలకు మరణిస్తాడు నరకుడు. తన పుత్రుని పేరైనా కలకాలం నిలిచి ఉండేలా చేయమని సత్యభామ ప్రార్థించడంతో సదరు రోజు నరక చతుర్దశిగా పిలవబడుతుందని వరం ప్రసాదించాడు శ్రీకృష్ణుడు. నరకుని చెర నుండి సాధుజనులు 16 వేలమంది రాజకన్యలు విడిపించబడ్డారు. ధర్మం సుప్రతిష్టమైనది. నరకాసురుడి పీడ విరగడైందని సంతోషంతో మరుసటి రోజు ప్రజలు సంబరాలు చేసుకుంటారు. ఆరోజు అమావాస్య కావడంతో చీకటిని పారదోలుతూ ప్రజలు దీపాలతో తోరణాలను వెలిగించి బాణాసంచా కాల్చి వేడుకలు చేసుకుంటారు. కాలక్రమంలో దీపావళి పర్వదినంగా మారింది. దీపావళి పండుగ రోజు ఇంటిని దీపాలతో అలంకరిస్తారు. మట్టి ప్రమిదలు, నువ్వుల నూనె వాడటం మంచిదని భావిస్తారు. లక్ష్మీ ్మదేవికి ఇష్టమైన నువ్వుల నూనెతో దీపాలు వెలిగిస్తే అమ్మ అనుగ్రహం కలుగుతుందని నమ్మకం. గుమ్మాలు, తులసి కోట దగ్గర మాత్రం తప్పనిసరిగా మట్టి ప్రమిదలలో నువ్వుల నూనె, ఆవు నేతితో దీపాలు వెలిగించాలి. లక్ష్మీ ్మదేవి పూజ చేస్తారు. ఈ పూజ చేయడం ద్వారా ధనధాన్యాలు అష్టైశ్వర్యాలు లభిస్తాయని వ్యాపారం వృద్ధి చెందుతుందని నమ్ముతారు. ఉదయాన్నే లేచి మంగళహారతులను ఇస్తారు. మహిళలు తలంటు స్థానాలను ఆచరించి మంగళహారతుల కార్యక్రమాన్ని చేపడతారు. సోదరులు తమ సోదరీమణులను ఆహ్వానించి మంగళహారతుల సందర్భంగా కొంతమొత్తంలో నగదు అందజేస్తారు. మంగళ హారతులను నివాళులు అని కూడా అంటారు. ఎక్కడో ఉంటున్న సోదరీమణులంతా తమ సోదరుల గృహాలకు చేరుకొని నివాళుల కార్యక్రమంలో పాల్గొంటారు. సోదరులను దీవిస్తారు. ఆశీర్వదిస్తారు. దీపావళి సందర్భంగా నిర్వహించే లక్ష్మీ ్మ పూజకు కూడా పలు కథలు ఉన్నాయి. లక్ష్మీ ్మ పూజలను నిర్వహించి అమ్మవారి కృపకు పాత్రులవుతారు. గ్రామాల్లో బాణాసంచా దుకాణాలు వెలిశాయి. ప్రజలు దుకాణాల వద్ద బాణాసంచా కొనుగోలుకు బారులు తీరుతున్నారు. బాణాసంచా కాల్చేటప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఒకవైపు పోలీస్ శాఖ మరోవైపు అగ్నిమాపక శాఖ అధికారులు సూచనలు ఇచ్చారు. నిఘా ఉంచారు. బాణాసంచా కాల్చేటప్పుడు పాటించాల్సిన పద్ధతులను తెలియజేశారు. అవగాహన కల్పించారు. గ్రామాల్లో దీపావళి శోభ సంతరించుకుంది.

# అందినకాడికి దోపిడి

భువనగిరి, అక్టోబర్ 19 ప్రభాతవార్త :

పంట పొలంలో రైతు చెమటతో పండించిన ధాన్యం తూకం వద్ద చిల్లరగా మారిపోతోంది. వానాకాల సీజన్ ధాన్యం కొనుగోలు కార్యక్రమం ప్రారంభమైనప్పటి నుంచీ రైతు మనసులో ఒకే ఆవేదన కొట్టొచ్చినట్లు కనిపిస్తుంది. అదే తూకం న్యాయం జరగడం లేదని.ధాన్యం బస్తాలు కష్టపడి మోసుకొచ్చి వే బ్రిడ్జ్‌పై పెట్టినా, యంత్రాలు రైతుల కష్టానికి తక్కువ తూకమే చూపిస్తున్నాయి.

**తూకం తేడాలతో తప్పని దోపిడీ..**

జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ రైతులకు అందుబాటులో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి ఆరగాలం చెమటోడ్చి పండించిన ధాన్యాన్ని అమ్ముకునేలా చర్యలు వేగవంతంగా కదులుతున్న అక్రమ తూకాలు మాత్రం ఆగడం లేదు . వే బ్రిడ్జి కంటాల వద్దనే అక్రమ తూకాలకు అడ్డాలుగా మారాయి. నిత్యం అధికారులు రద్దీగా జరిగే ప్రాంతాల్లోనే వే బ్రిడ్జి కాంటాల నిర్వాహకులు తమ వ్యాపారాలను దర్జాగా మూడు పూలు ఆరు కాయలుగా తూకాల్లో శఠగోపం పెడుతూ అన్నదాతలను నిలున దోచుకుంటున్న అటువైపు కన్నెత్తి చూసే నాధుడే కరువయ్యారన్న విమర్శలు క్షేత్రస్థాయిలో బలంగా వినిపిస్తున్నాయి . అక్రమ తూకాలకు అడ్డాలుగా మారిన వే బ్రిడ్జి కాంటాలపై ఉక్కు పాదం మోపాల్సిన శాఖ అధికారులు అటువైపు కన్నెత్తి కూడా చూడకపో తుండడంతో వారి ఆగడాలు రోజూ రోజుకు పెరిగిపోతున్నాయేతప్ప తగ్గడం లేదు. ఒక లారీకి 40 నుండి 80 కిలోల వరకు తేడా రావడం సాధారణమైపోయింది.ప్రతి రోజు సుమారు 60నుంచి70 లారీలు తూకం వేస్తున్న కేంద్రాల్లో ఇది రైతులపై లక్షల్లో నష్టం తెస్తోంది. మండల స్థాయిలో చూస్తే, నెలాఖరుకి ఇది కోట్ల రూపాయల దోపిడీగా మారుతోంది.తూకం తేడా పసిగట్టినా ఎవరూ స్పందించరు. అధికారులు కూడా ప్రైవేట్ కాంటాల పట్ల మోనం వహిస్తున్నారన్న ఆరోపణలు లేకపోలేదు.

**లైసెన్సులు లేని వే బ్రిడ్జ్‌లు..**

తూనికల కొలతల శాఖ నుంచి లైసెన్సులు తీసుకోకుండా పనిచేస్తున్న వే బ్రిడ్జ్‌లు అనేకం ఉన్నాయన్న విషయం బయటపడింది. కొందరు యజమానులు రాజకీయ నాయకులు, మిల్లర్ల అనుచరులు కావడంతో ఎవరూ వాటిపై చర్యలు తీసుకోలేకపోతున్నారు.కొన్ని యంత్రాలకు చివరి సారి కేలిబ్రేషన్ సర్టిఫికేట్ రెండు సంవత్సరాల క్రితం మాత్రమే జారీ చేయబడిందని సమాచారం.యంత్రాలు సరిగా పనిచేస్తున్నాయా, లేదో ఎవరూ పట్టించుకోవడం లేదు. తూకం తక్కువ చూపించి లాభం మిల్లర్లకే, నష్టం రైతుకేనని పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇదిలా ఉంటే యాదాద్రి భువనగిరి జిల్లాలోని మోత్కూరు ,అడ్డగూడూరు, ఆత్మకూరు, మోటకొండూరు, ఆలేరు, భువనగిరి ,రామన్నపేట వలిగొండ తదితర మండలాల పరిధిలో ఏర్పాటుచేసిన కొన్ని వే బ్రిడ్జి కాంటాల్లో తూకాలకు శతకోపం పెడుతున్నారన్న ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి.

**తూనికల శాఖలో పేపర్ తనిఖీలే!..**

తూనికల కొలతల శాఖ అధికారులు పత్రాల తనిఖీలకే పరిమితమవుతున్నారు. జిల్లాలో వందకు పైగా వే బ్రిడ్జ్‌లు ఉన్నప్పటికీ, వాటి పర్యవేక్షణకు కేవలం ముగ్గురు, నలుగురు అధికారులే ఉండటం ప్రధాన సమస్యగా మారింది.వే బ్రిడ్జ్‌ల తనిఖీల పేరుతో ఫీల్డ్ విజిట్‌లు జరగడం లేదు. ఫలితంగా ఎవరైనా తూకం యంత్రాన్ని కావాలనే సర్దుబాటు చేసి రైతును మోసం చేయగల పరిస్థితి ఏర్పడిందన్న ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయిప్రైవేట్ ల్యాబ్ సర్టిఫికేట్‌లపై అన్నీ అనుమానాలే..వే బ్రిడ్జ్ యజమానులు లైసెన్సు రీన్యువల్ కోసం తీసుకునే కేలిబ్రేషన్ సర్టిఫికేట్‌లు కూడా అనుమానాస్పదంగా మారుతున్నాయి. కొన్ని ప్రైవేట్ ల్యాబ్‌లు యంత్రాలను తనిఖీ చేయకుండానే సర్టిఫికేట్‌లు జారీ చేస్తున్నాయని సమాచారం.అదనంగా, ల్యాబ్ సిబ్బందికి సేవా ఫీజు పేరుతో లంచాలు ఇవ్వడం సాధారణమైందని పేరు వెల్లడించడానికి నిరాకరించిన ఒక అధికారి స్పష్టం చేశారు.

**మాఫియా చక్రంలో నలిగిపోతున్న రైతు...**

కొనుగోలు కేంద్రాల వద్ద పనిచేస్తున్న సిబ్బంది, వే బ్రిడ్జ్ యజమానులు, మిల్లర్లు ఒకరికొకరు ముడిపడి ఉన్నారన్న ఆరోపణలు ఉన్నాయి. తూకం తేడా నుంచి వచ్చే లాభం ఒక భాగం కాంటా యజమానికీ, మరో భాగం మిల్లర్‌కీ వెళ్తోందట.మాకు ఏదైనా చెప్పే హక్కు లేదు. మాట్లాడితే ధాన్యం తీసుకోరని బెదిరిస్తారని పలువురు రైతులు ఆరోపిస్తున్నారు.సాంకేతిక పరిజ్ఞానంతో పారదర్శకత సాధ్యమే...తూకం వ్యవస్థలో అవినీతి తగ్గించాలంటే ప్రతి వే బ్రిడ్జ్‌ను డిజిటల్ జిపిఎస్ ట్రాకింగ్ ఆన్‌లైన్ రికార్డింగ్ సిస్టమ్ ను అనుసంధానం చేయాలని నిపుణులు సూచిస్తున్నారు.అదే విధంగా, ప్రతి రైతు తూకం వివరా లు ఎస్ఎంఎస్ లేదా యాప్ ద్వారా మొబైల్‌లో అందే విధానం కూడా తప్పనిసరిగా అమలు చేయాలని సూచిస్తున్నారు.దోపిడికి ఇప్పట్లో అడ్డుకట్ట పడేనా..మా ధాన్యం నిజమైన తూకం వేస్తే చాలు, ఇంకేమీ కోరుకోమని రైతులు చెబుతున్నారు. కానీ ఈ దోపిడీకి అడ్డుకట్ట ఎప్పుడు వేస్తారనే ప్రశ్నకు సమాధానం ఎవరికీ తెలియదు.రైతు కష్టానికి బదులు దోపిడీ జరుగుతున్న ఈ వ్యవస్థపై తక్షణ చర్యలు అవసరం. వే బ్రిడ్జ్‌లపై ప్రత్యేక దర్యాప్తు, లైసెన్సు రీన్యువల్ కఠినతరం చేయడం, తూనికల శాఖలో ఫీల్డ్ సిబ్బంది పెంపు వంటి చర్యలు తీసుకుంటేనే సమస్య తగ్గుతుంది.రైతు చెమటకు తూకం వేయక, దోపిడీకి ముద్ర వేసే రోజులు ఇలా కొనసాగుతూనే ఉంటాయి.

# రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలకు ఎంపికైన గురుకుల విద్యార్థులు

మల్యాల , ప్రభాతవార్త



మల్యాల మండలంలోని తాటిపల్లి బాలికల గురుకుల పాఠశాల చెందిన విద్యార్థులు రాష్ట్రస్థాయి ఖో ఖో పోటీలకు ఎంపికైనట్లు గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ మానస తెలిపారు, ఆదివారం రోజు కరీంనగర్ లో జరిగిన ఉమ్మడి జిల్లా సీనియర్ ఖో ఖో పోటీలలో అత్యంత ప్రతిభ కనబరిచిన పాఠశాలకు చెందిన విద్యార్థులు రేవంతి, సంజన, రాణవి, జాస్మిక, సంజన లను ఈ సందర్భంగా గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ మానస, పి ఈ టి మాదురిక లు అభినందించారు,

# ఆటపాట సీజన్ 2 లో గడ్డం రమేష్ కు బెస్ట్ సింగర్ గా అవార్డు ప్రధానం

చొప్పదండి ప్రభాతవార్త,



చొప్పదండి పట్టణానికి చెందిన గడ్డం రమేష్ కు ఆటపాట సీజన్ 2 ఫైనల్ లో బెస్ట్ సింగర్ అవార్డును ప్రధానం చేశారు ఈ మేరకు దూరదర్శన్ యాదగిరి ఛానల్ లో ప్రసారమవుతున్న ఆటపాట సీజన్ 2 లో ఆయన పాల్గొని తన తన యక్ష గానాన్ని జానపద గానాన్ని వినిపించడంతో పోటీలలో న్యాయ నిర్ణయితలుగా పాల్గొన్నవారు ఆయన పాటకు పరవశించిపోయి50 మందిలో ఆయనను బెస్ట్ సింగర్ అవార్డుకు ఎంపిక చేసి అవార్డును అందజేశారు హైదరాబాదులో నిర్వహించిన ఈ కార్యక్రమంలో గడ్డం రమేష్ పాల్గొని తన గానాన్ని అత్యంత అద్భుతంగా వినిపించారు గత 30 వసంతాలుగా యక్షగానాన్ని గడ్డం రమేష్ బతికిస్తున్నారు కనుమరుగైపోతున్న కలలను ఆయన బతికిస్తున్నారని పలువురు ఆయన సేవలను కొని ఆడారు ఈ సందర్భంగా దూరదర్శన్ అవార్డు అందుకోవడంతో పలువురు ఆయనను ప్రత్యేకంగా అభినందించారు

# ఆర్థిక సహాయం అందజేత

రామడుగు,ప్రభాత వార్త:

రామడుగు మండలం లక్ష్మీ ్మపూర్ గ్రామానికి చెందిన నిరుపేద



కుటుంబానికి సామాజిక వేత్త.టి ఎల్ యువసేన అధినేత తూడి లచ్చన్న ఆర్థిక సహాయం అందించారు. లక్ష్మీ ్మపూర్ గ్రామానికి చెందిన ముజహిద్ కూతురు వివాహానికి రూ.10,000/ సహాయం అందజేశారు. అదే గ్రామంని చెందిన జనగాం రమేష్ ఇంటికి వెళ్లి, ఆయన భార్య ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు. వైద్య ఖర్చుల నిమిత్తం రూ.5,000/ అందజేశారు. ఈ కార్యక్రమంలో , టి ఎల్ యువసేన సభ్యులు,గ్రామప్రజలు పాల్గొన్నారు.

# తెల్లారితే ప్రారంభం... కానీ చీకటిలోనే విషాదం

**డాంకిట్ ఫిల్టర్ కాఫీ హోటల్‌లో ఘోర ప్రమాదం!!**
**ఒకే కుటుంబానికి చెందిన ఇద్దరు మృతి**
**– మరో ఇద్దరికి తీవ్ర గాయాలు**




**చిట్యాల రూరల్, అక్టోబర్ 18, ప్రభాతవార్త :** జాతీయ రహదారి పక్కన కొత్తగా నిర్మించిన ఓహోటల్ పైకప్పు కూలిపోవడంతో ఒకే కుటుంబానికి చెందిన ఇద్దరు మృతి చెందగా, మరో ఇద్దరు తీవ్రంగా గాయపడిన విషాద ఘటన చిట్యాల మండలం పెద్దకాపర్తి గ్రామ శివారులో ఆదివారం తెల్లవారుజామున చోటుచేసుకుంది. చిట్యాల ఎస్ఐ మామిడి రవికుమార్ తెలిపిన వివరాల ప్రకారం నల్లగొండ జిల్లా మాడ్గులపల్లికి చెందిన తగుళ్ల వెంకన్న పెద్దకాపర్తి శివారులోని పెద్దచెరువు సమీపంలో 'డాంకిట్ ఫిల్టర్



కాఫీ' పేరుతో హోటల్ నిర్మించాడు. హోటల్ నిర్మాణంలో భాగంగా పైకప్పు రేకులపై 2వేల లీటర్ల సామర్థ్యం గల సింటెక్స్ వాటర్ ట్యాంక్‌ను ఏర్పాటు చేశారు. హోటల్ ప్రారంభోత్సవం ఆదివారం ఉండటంతో శనివారం రాత్రి వెంకన్న కుటుంబంతో కలిసి హోటల్‌లో బస చేశారు. అదే రాత్రి సింటెక్స్ వాటర్ ట్యాంక్‌ను నీటితో నింపగా, తెల్లవారుజామున నీటి బరువును తట్టుకోలేక పైకప్పు రేకులు ఒక్కసారిగా కూలిపోయాయి. దీంతో లోపల నిద్రిస్తున్న వెంకన్న భార్య నాగమణి, కుమారుడు విరాట్ కృష్ణ, తల్లి పార్వతమ్మ, కూతురు నందిని తీవ్రంగా గాయపడ్డారు. గాయపడిన వారిని నార్కట్‌పల్లి కామినేని ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ నాగమణి (32), విరాట్ కృష్ణ (07) మృతి చెందారు. పార్వతమ్మ, నందిని పరిస్థితి విషమంగా ఉండటంతో వారిని హైదరాబాద్‌లోని కామినేని ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై హోటల్ యజమాని వెంకన్న ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ మామిడి రవికుమార్ తెలిపారు. పెద్దకాపర్తి శివారులోని పెద్దచెరువు బఫర్ జోన్‌లో అనుమతులు లేకుండానే హోటల్ నిర్మించినట్టు సమాచారం.

## వర్షానికి తడిసిన ధాన్యం.. ఆందోళనలో రైతులు

**చిట్యాల రూరల్, అక్టోబర్ 19, ప్రభాతవార్త :**




ఆదివారం సాయంత్రం కురిసిన అకాల వర్షానికి చిట్యాల మండలం పెద్దకాపర్తి గ్రామంలోని కొనుగోలు కేంద్రంలో ఆరబోసిన ధాన్యం తడిసి ముద్దయ్యాయి. వరదలో కొట్టుకుపోతున్న వడ్లను నీళ్లలో నుండి కాపాడుకునే ప్రయత్నం చేశారు. రైతులు ఆరబోసిన వడ్లను కుప్పలు పోస్తుండగా ఒక్కసారిగా వాన పడింది. దీంతో రైతులు తీవ్ర ఇబ్బందులుపడ్డారు. వర్షపు నీటిలో ధాన్యం కొట్టుకుపోయాయని ఆందోళన చెందుతున్నారు. వర్షపు నీరు ధాన్యపు రాశుల మధ్యకు చేరడంతో రైతులు దోసిళ్లతో నీటిని తొలగిస్తూ తీవ్రంగా ఇబ్బందులు పడ్డారు. ఇప్పటికే ధాన్యం కొనుగోలు మందకొడిగా సాగుతున్న నేపథ్యంలో వర్షం ధాన్యంలో తేమ శాతం పెరగటానికి కారణమైందని వాపోయారు. దీంతో కొనుగోలు మరింత ఆలస్యమయ్యే అవకాశం ఉందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తడిసిన ధాన్యాన్ని ఎలాంటి షరతులు లేకుండా ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేయాలని, రైతులు మార్కెటింగ్ శాఖ అధికారులను, ప్రజాప్రతినిధులను కోరుతున్నారు.

## ఘనంగా కల్లుగీత కార్మిక సంఘం వార్షికోత్సవ వేడుకలు



**చిట్యాల రూరల్, అక్టోబర్ 19, ప్రభాతవార్త :** కల్లుగీత కార్మిక సంఘం 68వ వార్షికోత్సవాన్ని ఆదివారం చిట్యాల మండలం తాళ్లవెల్లంల గ్రామంలో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పానుగుల్ల అచ్చాలు గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై సంఘం జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. 1957లో బొమ్మగాని ధర్మభిక్షం, ఎస్ఆర్ దాట్ల నాయకత్వంలో గార్లలో జరిగిన తొలి మహాసభతో సంఘం స్థాపనకు నాంది పలికిందని ఆయన గుర్తుచేశారు. అప్పటి నుండి నేటి వరకు గీత కార్మికుల హక్కుల సాధన కోసం నిరంతరం పోరాటం కొనసాగిస్తున్న ఏకైక సంఘం అని పేర్కొన్నారు. సంఘం కృషితో గీత కార్మికులకు రూ.5 లక్షల ఎక్స్ గ్రేషియా, 50 ఏళ్లు దాటిన వారికి పెన్షన్ వంటి అనేక సంక్షేమ పథకాలు ప్రభుత్వం అమలు చేయాల్సి వచ్చిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల గీత కార్మిక సంఘ నాయకులు నకిరేకంటి రాములు, గునగంటి నర్సింహా, నకిరేకంటి అంజయ్య, బత్తుల స్వామి, పామనుగుళ్ళ బుచ్చి రాములు, మారేష్, జనగాం వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## రాపర్తి నాగలక్ష్మి కుటుంబానికి రూ.లక్ష ఆర్థిక సహాయం అందజేత

**కట్టంగూర్, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త,**

మండలంలోని అయిటీ పాముల గ్రామానికి చెందిన రాపర్తి నాగలక్ష్మి ఇటీవల జరిగిన ట్రాక్టర్ ప్రమాదం లో తీవ్ర గాయాలపాలై, చికిత్స కోసం యశోద ఆసుపత్రికి తరలించగా ఇప్పటివరకు ఆమె కుటుంబం సుమారు రూ. 17 లక్షలు ఖర్చుపెట్టిన విషయం విదితమే. తమ వంతు సహాయంగా కట్టంగూర్ మండల కేంద్రంలోని శ్రీ రేణుక ఎల్లమ్మ జమదగ్ని సమేత చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆదివారం రూ. 1,04,000ల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ బుడిగ అనూష సైదులు గౌడ్, సభ్యులు తేల మల్లయ్య, కావేటి మధు, కంచర్ల విజయ, కావేటి కార్తిక, తేల శైలజ, మహేష్, పద్మ, కానుగు విజయ, సైదులు, వీరయ్య, కడారి శీను, నాగమణి, బిక్షం, వెంకన్న, బొబ్బలు, జానయ్య, కడారి నరేష్, అన్వేష్ తదితరులు పాల్గొన్నారు.



# నేరాలు-దారుణాలు

## రెండు బైకులు ఢీ వ్యక్తి మృతి

**నార్కట్పల్లి ప్రభాతవార్త అక్టోబర్ 19**



మండలంలోని చెరగట్టు గ్రామానికి చెందిన మేక వెంకట్ రెడ్డి తన వ్యవసాయ భావి దగ్గరికి వెళ్లి తన నివాసానికి వస్తుండగా మార్గమధ్యలో చెరువుగట్టు నందుల వద్ద రోడ్డు దాటుతుండగా మిర్యాలగూడ వైపు నుండి నార్కట్పల్లి కి వస్తుండగా ఇద్దరు వ్యక్తులు బైక్ పై అతివేగంతో రావడంతో వెంకట్ రెడ్డి బైకు ను ఢీకొట్టారు.వెంకటరెడ్డి అక్కడికక్కడే కుప్పకూలి తలకు రోడ్డు దెబ్బ తగిలి తీవ్ర రక్తస్రావం జరిగి అక్కడికక్కడే మృతి చెందాడు. ఢీ కొట్టిన వ్యక్తికి గాయాలపాలైన వారిని కూడా నల్లగొండ ప్రభుత్వ ఆసుపత్రికి 108లో తరలించి చికిత్స చేయించుకున్నారు. మృతి చెందిన వెంకట్ రెడ్డిని నలగొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి పోస్టుమార్టం చేసి దర్యాప్తు చేస్తున్నట్లు నార్కెట్పల్లి పోలీసులు తెలిపారు. ఈ విషయం తెలుసుకున్న గ్రామస్తులు సంఘటన స్థలానికి చేరుకొని వెంకట్ రెడ్డి మృతి దేహాన్ని నల్లగొండకు 108 వాహనంలో తరలించారు. విషయం తెలుసుకున్న మాజీ జిల్లా గ్రంథాలయ చైర్మన్ రేగటి మల్లికార్జునరెడ్డి. స్థానిక తాజా మాజీ సర్పంచ్ మల్గా బాలకృష్ణ. కమ్మంపటి వెంకటయ్య. దిగ్భ్రాంతి చెందారు. విషయం తెలుసుకున్న గ్రామస్తులు అందరూ ఆందోళనకు గురి అయ్యారు. గ్రామ ప్రజలందరూ తన మృతి పట్ల సంతాపం తెలిపారు.

## కోడలు పై మామ దాడి ..

**తలకు గాయాలు, ఆసుపత్రికి తరలింపు ..**
**నల్లగొండ టూ టౌన్ పీఎస్ లో కేసు నమోదు**



**నల్లగొండ, ప్రభాతవార్త, అక్టోబరు 19 :** కుటుంబ పంచాయతీ సంబంధించి మాట మాట పెరిగి కోడలుపై మామ దాడి చేసిన ఘటన ఆదివారం జిల్లా కేంద్రంలోని టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. నల్లగొండ పట్టణానికి చెందిన బి. భార్గవి తన మామ బుడంకాయల శ్రీనివాస్ కు శివాజీ నగర్ సెంటర్ లోని గన్ని మిల్స్ బస్తాల దుకాణం వద్ద ఇద్దరికీ మాట మాట పెరగడంతో భార్గవి పై మామ శ్రీనివాస్ దాడి చేశారు. దీంతో ఆమెకు తలకు తీవ్ర గాయాలు కావడంతో స్థానికులు ప్రభుత్వ ఆసుపత్రికి తర లించారు. తనకు బలమైన గాయం కావడంతో కుట్లు పడినట్లు ఆస్పత్రి వర్గాలు పేర్కొన్నాయి. కుటుంబ పచాయితీ దాడికి దారి తీసినట్టు సమాచారం. మహిళపై దాడి చేసింది ఆమె భర్త తండ్రి కావడం గమనార్హం. బాధితురాలు ఫిర్యాదు మేరకు టూ టౌన్ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేశారు.


**IN THE COURT OF THE HON'BLE II ADDITIONAL SENIOR CIVIL JUDGE CUM ADDITIONAL CHIEF JUDICIAL MAGISTRATE, AT: MALKAJGIRI**
**O.S NO.322 OF 2023**

Between:-
**1) Sri. Danturuli Vijaya Kumar Raju** Represented by his GPA Holder C.Vijayindranath S/o C. Ravndranath, 42 yrs, Occ: Advocate, R/o 12-11-28, Maruthi Nelayam, Seethphalmandi, Secunderbad 500061 **...plaintiff**
AND
**1) Gajjala Maisamma and others**
To,
**1) Smt. Gajjelli Srividya,** D/o Gajjelli Sriramulu, Aged about 19 years, Occ: Student,, R/o 7-9-, Kondapur, Chada, Motakondur, Yadadri Bhuvanagiri, Telangana-50811 (D-5) **...Defendants**

Whereas the Plaintiff has instituted against you for SUIT FOR CANCELLATION OF DOCUMENTS WITH PERMANENT AND MANDATORY INJUNCTION and you are hereby summoned to appear in this court in person or by a pleader duly instructed and able to answer all material questions relating to the suit on the **06-11-2025 at 10-30 am** in the forenoon to answer the claim, and further you are hereby directed appear before the court on 06-11-2025 at 1030 am And service of this summons by way of this publication, a written statement of your defense and produce on the said day all documents in your possession or power upon which you base your defense.

(BY ORDER OF THE HON'BLE COURT)

**Smt. D. Sumitha,**
**Sri. C. Vijayindranath**
**office address:** 12-11-28, Maruthi Nelayam, Seethphalamandi, Secundranad 500061.

## సమాజ సేవలో ఎల్డర్స్ రిక్రియేషన్ సొసైటీ

**కోదాడ,అక్టోబర్ 19,ప్రభాతవార్త:**




సమాజసేవలో కోదాడ ఎల్డర్స్ రిక్రియేషన్ సొసైటీ భాగస్వామ్యం అవుతుందని సొసైటీ అధ్యక్షుడు డాక్టర్ ఏటుకూరి రామారావు అన్నారు. ఆదివారం స్థానిక ఎల్డర్స్ రిక్రియేషన్‌క్లబ్ లో నిర్వహించిన సొసైటీ సర్వ సభ్య సమావేశంలో ఆయన మాట్లాడారు.విద్యా,వైద్యం,క్రీడా సాంస్కృతిక రంగాల్లో అభివృద్ధికి సొసైటీ సహకారం అందిస్తుందన్నారు.విజ్ఞానం,వినోదం ఆనందం,ఆరోగ్యం అంశాలే సొసైటీ కి ప్రధానసూచికలు అన్నారు. సమాజం లో సభ్యుల గౌరవాన్ని పెంచే విధంగా ఎల్డర్స్ రిక్రియేషన్ సొసైటీ కృషి చేస్తుందన్నారు.సమావేశంలో కార్యదర్శి నివేదికను చదివి వినిపించగా సభ్యులందరూ ఏకగ్రీవంగా ఆమోదం తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధాన సలహాదారు డాక్టర్ జాస్తి సుబ్బారావు,ప్రధాన కార్యదర్శి చిన్నపరెడ్డి, ఉపాధ్యక్షులు ఆవుల రామారావు,రామినేని శ్రీనివాసరావు,కోశాధికారి తోట రంగారావు,జాయింట్ సెక్రెటరీ ఎండి జాకీర్, ఇమ్మడి రమేష్, ఈసీ మెంబర్లు పెదనాటి వెంకటేశ్వరరావు, తుమాటి సురేష్ రెడ్డి, మాదాల శ్రీధర్, కనగాల బ్రహ్మయ్య,రిటైర్డ్ డిటి రమణరావు,పారా సీతయ్య,డాక్టర్ అశోక్ కుమార్, చంద్రశేఖర్,సట్టు నాగేశ్వరరావు,గంధం బంగారు తదితర కోర్‌కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## కోదాడ



## అన్న ప్రసాద వితరణ

**మునగాల,అక్టోబర్19,ప్రభాతవార్త:**



మునగాల మండల కేంద్రంలోని శ్రీహరిహర సుతఅయ్యప్ప దేవాలయం లో అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా శ్రీనివాస గురుస్వామి మాట్లాడుతూ మాలాదరణ అయ్యప్పలు ఇబ్బంది పడకుండా మధ్యాహ్నం దేవాలయంలో అన్నప్రసాదాన్ని అందిస్తున్నట్లు తెలిపారు.ప్రసాద వితరణకు ఆలయ కమిటీ సభ్యులు మండలంలోని వివిధ గ్రామాల ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొని భాగస్వాములు అవుతున్నారన్నారు. ప్రతి ఒక్కరూ తమవంతుగా సహకరించి ఆలయ అభివృద్ధికి కృషి చేయాలని వారు కోరుతున్నారు.ఈ కార్యక్రమంలో మాలాధారణ సభ్యులు భక్తులు ఆలయ అభివృద్ధి కమిటీ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో దాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభం

**నడిగూడెం,అక్టోబర్ 19,ప్రభాతవార్త:**



వానాకాలం వరి కోతలు ప్రారంభమై ధాన్యం చేతికి వచ్చే సమయం ఆసన్నం కావడంతో గ్రామాల్లో అధికారులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తున్నారు.సూర్యాపేట జిల్లాలో 486 గ్రామపంచాయతీలు 23 మండలాలు ఉన్నాయి.అధికారులు గుర్తించిన గ్రామాలలో కొనుగోలు కేంద్రాల ను గత వారం రోజులుగా ప్రారంభిస్తున్నారు.ఈసారి అధికారులు ముందస్తు గానే కేంద్రాలను ప్రారంభించి అన్ని సౌకర్యాలను కల్పించి గన్ని బ్యాగులు కూడా అందుబాటులో ఉంచుతున్నారు.జిల్లాలో 336 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలని నిర్ణయించారు.298 ప్రారంభిస్తున్నట్లు సన్న రకం ధాన్యం కొనుగోలుకు 195 కేంద్రాలు దొడ్డు రకం ధాన్యం కొనుగోలుకు 103 కేంద్రాలు ప్రారంభిస్తున్నట్లు వ్యవసాయశాఖ అధికారులు తెలిపారు. ధాన్యం కాంటావేయగానే వెంటనే కేటాయించిన మిల్లులకు తరలించేలా చర్యలు తీసుకుంటున్నారు.బస్తాలు లారీల్లోకి ఎక్కించాక డ్రైవర్ ఖర్చులు అంటూ రైతులనుంచి డబ్బులు వసూలు చేయవద్దని అధికారులు సూచించారు.వర్షం వస్తే దాన్యం తడవకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ధాన్యం కొనుగోలు చేసిన తర్వాత 48 గంటల్లో రైతుల ఖాతాల్లో పైకం జమ అవుతుందని అధికారులు తెలిపారు.బోనస్ కూడా సన్నధాన్యానికి జమ అవుతుందన్నారు.జిల్లాలో 29 బాయిల్డ్,25 రారైస్ మిల్స్ కు ధాన్యం కేటాయింపులు చేశారు.మిల్లర్లు రైతులను ఇబ్బందుల గురి చేస్తే చర్యలు తీసుకుంటామన్నారు.జిల్లాలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభిస్తూ రైతులకు ఇబ్బందులు కలగకుండా కొనుగోలుకు ఏర్పాట్లు చేస్తున్నారు.

## జాబ్ మేళా ను సద్వినియోగం చేసుకోవాలి

**నడిగూడెం,అక్టోబర్19,ప్రభాతవార్త:** ఈనెల 25న హుజూర్‌నగర్ లో నిర్వహించే జాబ్ మేళాను ఉద్యోగార్థులు సద్వినియోగం చేసుకోవాలని కంపెనీల ప్రతినిధులు కోరారు.మంత్రి ఉత్తం కుమార్‌రెడ్డి చొరవతో ప్రభుత్వ ము ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న మెగా జాబ్‌మేళా ను వినియోగించు కోవాలని కోరారు. 150 కంపెనీల స్టాల్స్ ఏర్పాటు చేస్తున్నారు. ముఖ్యంగా నిరుద్యోగ యువతీ యువకులు జాబ్ మేళాకు హాజరై ఆన్లైన్, ఆఫ్లైన్లో దరఖాస్తులు చేసుకోవచ్చన్నారు. సింగరేణి పరిశ్రమలు, ఉపాధిశాఖ ప్రతి నిధులు ఆధ్వర్యంలో జాబ్ మేళా నిర్వహిస్తున్నారు.ఉద్యోగ అవకాశాలు కల్పించే నిమిత్తం ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తున్నందున నిరుద్యోగ యువతీ యువకులు వినియోగించుకోవాలని అధికారులు కోరుతున్నారు.

## ధన్వంతరి జయంతి వేడుకలు

**కోదాడ,అక్టోబర్ 19, ప్రభాతవార్త:**



ధన్వంతరి జయంతిని పురస్కరించుకొని కోదాడ నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో ఆదివారం సంఘభవనం నందు ధన్వంతరి చిత్ర పటానికి పూలమాలలు వేసి సాంప్రదాయంగా భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించారు.నాయిబ్రాహ్మణ సంఘం కోదాడ అధ్యక్షులు ఆలేటి గోపి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో నాయి బ్రాహ్మణ సంఘం పెద్దలు పాల్గొని మాట్లాడుతూ సంపూర్ణమైన ఆరోగ్యాన్ని అందించే ఆయుర్వేద వైద్యానికి ఆద్యుడు భగవాన్ ధన్వంతరి అని,ఆయన సమాజానికి అందించి న ఔషధ సేవలను స్మరించారు.ఆయన ఆశయలను ఆదర్శంగా తీసుకొని ప్రతి ఒక్కరు ఆయన చూపిన బాటలో నడవాలన్నారు.ఈ కార్యక్రమంలో సురభి నరసయ్య,ఆలేటి పెద్ద సత్యనారాయణ,పాలూరు సత్యనారాయణ, ఆలేటి చిన్న సత్యనారాయణ, గుడిమల్ల శ్రీహరి, ఆలేటి వెంకటేశ్వర్లు, వినకొల్లు శ్రీనివాస్,పిన్నెల్లి మురళి,మునగపాటి శ్రీను, తూముల రాంబాబు పాల్గొన్నారు.

## ఘనంగా ధన్వంతరి జయంతివేడుకలు

**మునగాల, అక్టోబర్ 19, ప్రభాతవార్త:**

మునగాల మండల కేంద్రం లో నాయి బ్రాహ్మణులు ఆధ్వర్యంలో ధన్వంతరి జయంతిని ఘనంగా నిర్వహించారు. ధన్వంతరి చిత్రపటానికి పూలమాలలో వేసి పూజలు చేశారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ నాయి బ్రాహ్మణ కుల దేవ మూల పురుషుడు భగవాన్ ధన్వంతరి భారదేశంలో మొట్టమొదటి ఆయుర్వేదిక దైవం వైద్య నారాయణ గా భారత దేశ ప్రజలుకు వైద్య అందించడం పేరుంది నారన్నారు. ఈ కార్యక్రమంలో నాయి బ్రాహ్మణ మండల అధ్యక్షుడు బెజవాడ గోవర్ధన్ గ్రామ శాఖ అధ్యక్షుడు వల్లోజు నరసింహారావు, తుమ్మల వీరస్వామి,వల్లోజు వసంత కుమార్, అక్కినేపల్లి రవి,వల్లోజు గురవయ్య,వల్లోజు వెంకటకృష్ణ, సుంకర సతీష్, ఆలేటి వీరబాబు, అమరోజు భాస్కర్, దయ ,నాగరాజు, మురళి, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలి

**మునగాల,అక్టోబర్ 19,ప్రభాతవార్త:**

ఈనెల 25న హుజూర్‌నగర్ లో నిర్వహించే జాబ్ మేళాను ఉద్యోగార్డులు సద్వినియోగం చేసుకోవాలని మునగాల కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు కొప్పుల జైపాల్ రెడ్డి కోరారు.మంత్రి ఉత్తం కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మెగా జాబ్‌మేళా ను యువత అవకాశాన్ని నియోగించు కోవాలన్నారు.నిరుద్యోగ యువతీ యువకులు జాబ్‌మేళాకు హాజరై ఆన్లైన్,ఆఫ్లైన్లో దరఖాస్తులు చేసుకోవచ్చన్నారు.ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకే జాబ్ మేళా అన్నారు.

## కొండంతా భక్తజన సందోహం

**యాదగిరిగుట్ట,అక్టోబర్ 19,ప్రభాతవార్త:**



యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి క్షేత్రం ఆదివారం భక్తజన సందోహంతో నెలకొంది.ఉదయం నుంచి రాత్రి వరకు కొండ భక్తులతో కిటకిటలాడింది.స్వామివారిని దర్శించుకునేందుకు మొక్కు పూజలు చెల్లించుకునేందుకు భక్తులు అధిక సంఖ్యలో వివిధ ప్రాంతాల నుండి యాదగిరిగుట్టకు చేరుకున్నారు.తలనీలాల సమర్పణ,పుష్కర స్నానం, సత్యనారాయణ స్వామివ్రత పూజలు,కొండపైన కల్యాణోత్స వం,శ్రీ సుదర్శన నరసింహహోమం మొక్కు పూజల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. శ్రీ స్వామివారిని దర్శించుకునేందుకు ధర్మ దర్శనం రెండు గంటలకు పైగా సమయం పట్టగా,విఐపి దర్శనం గంట సమయం పట్టింది.ఆలయ ఈవో రవి నాయక్ ఆధ్వర్యంలో అధికారులు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకున్నారు.శ్రీ స్వామివారిని దర్శించుకున్న భక్తులందరికీ పులిహోర ప్రసాదాన్ని అందజేశారు.

## లండన్ లో శ్రీ స్వామివారికి నిత్య కైంకర్యాలు

**యాదగిరిగుట్ట,అక్టోబర్ 19, ప్రభాతవార్త:**



యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో లండన్ లోని లెస్టర్ నగరంలో యూకేటిపి ఆధ్వర్యంలో ఆదివారం నిత్య కైంకర్యాలు నిర్వహించారు.శివ మందిర్ లో శ్రీ స్వామివారి కైంకర్యాలలో భాగంగా సుప్రభాత సేవ తో ప్రారంభమైంది. అనంతరం ఆరాధన సుదర్శన నరసింహ హోమం లాంటి కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తుల అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుని మృతి

**కోదాడ టౌన్,అక్టోబర్ 19,ప్రభాతవార్త:**

65 నెంబర్ జాతీయ రహదారిపై గుర్తుతెలియాని వాహనం ద్విచక్ర వాహనాన్ని ఢీకొన్న సంఘటనలో ఒకరు మృతి చెందగా మరొకరు తీవ్ర గాయాలు పాలైన సంఘటన ఆదివారం చోటు చేసుకుంది. కోదాడ మండలం నల్లబడ్డగూడెంకు చెందిన మల్లెల గోపి, పిడతల రాములు ద్విచక్ర వాహనంపై కోదాడ నుండి స్వగ్రామానికి వెళ్తున్న క్రమంలో ఈ సంఘటన చోటు చేసుకుంది. ప్రమాద స్థలంలోని పిడతల రాము 29 మృతిచెందగా మల్లెల గోపి తీవ్ర గాయాలయ్యాయి. గోపిని మెరుగైన చికిత్స కొరకు ఖమ్మం వైద్యశాలకు తరలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పట్టణ పోలీసులు తెలిపారు.

## టపాసులు కాల్చేటప్పుడు జాగ్రత్తలు పాటించాలి

**నడిగూడెం, అక్టోబర్ 19, ప్రభాతవార్త :**

దీపావళి పర్వదినం సందర్భంగా ప్రజలు టపాసులు కాల్చేటప్పుడు తగిన జాగ్రత్తలు పాటించాలని అగ్నిమాపకశాఖ అధికారులు సూచించారు. అనుకోకుండా అగ్నిప్రమాదాలు సంభవిస్తే వెంటనే సమీపంలోని అగ్నిమాపక కేంద్రానికి సమాచారం ఇవ్వాలని కోరారు.ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 14 అగ్నిమాపక కేంద్రాలు ఉన్నాయి.ఆయా కేంద్రాల ఫోన్ నెంబర్లకు సమాచారము ఇవ్వవచ్చని పేర్కొన్నారు.అనుమతులు ఉన్న దుకాణాల నుండి మాత్రమే టపాసులను కొనుగోలు చేసుకోవాలన్నారు.కాకర పూవులు కాల్చిన వెంటనే నీటితో చల్లార్చాలని గుడిసెలు గడ్డివాముల సమీపంలో టపాసులు కాల్చవద్దన్నారు.ఆసుపత్రులు, పెట్రోల్ బంకుల వద్ద కాల్చకుండా జాగ్రత్త పడాలన్నారు.టపాసుల పొగ శబ్దం నుండి గర్భిణీలు బాలింతలు దూరంగా ఉండాలని సూచించారు.పేలని టపాసుల వద్దకు వెంటనే వెళ్ళకూడదని, జేబుల్లో పెట్టుకోవద్దన్నారు.చెప్పులు కళ్లద్దాలు ధరించి టపాసులు కాల్చాలన్నారు.తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

## నిబంధనలు బేఖాతారు

# వాహనాలపై హ్యూమన్ రైట్స్ స్టిక్కర్ల తో హల్ చల్

**నాగార్జునసాగర్,అక్టోబర్18,ప్రభాతవార్త:**

చూసి చూడనట్లు వ్యవహరిస్తున్న అధికారులు వాహనాలపై హ్యూమన్ రైట్స్ కమిషన్,అడ్వకేట్,ప్రెస్,ఆన్ గవర్నమెంట్ డ్యూటీ,అంటూ స్టిక్కర్లు ఏర్పాటు చేయడం నిబంధనలకు విరుద్ధమని ఇట్టి వాహనదారులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ సంబంధిత అధికారులను కోరింది.ఇటీవల కాలంలో చాలామంది వాహన యజమానులు తమ వాహనాలపై ఆయాపేర్లతో కూడిన స్టిక్కర్లతో చలామణి అవుతుండటాన్ని గుర్తించిన హెచ్ఆర్సీ దీనిని సుమోటోగా స్వీకరించింది. చట్ట విరుద్ధంగా ఇటువంటి స్టిక్కర్లతో తిరుగుతున్న వాహనాల ఫోటోలను సైతం మీడియాకు విడుదల చేసింది.ఇలా వ్యవహరించడం స్టేట్ ఎంబ్లం ఆఫ్ ఇండియా యాక్ట్, మోటారు వాహన చట్ట ప్రకారం చట్ట విరుద్ధమని తేల్చి చెప్పింది.ఇట్టి విషయమై నాగార్జునసాగర్ పరిధిలో కూడా కొందరు వాహనాలపై హ్యూమన్ రైట్స్,ఆన్ గవర్నమెంట్ డ్యూటీ,అంటూ స్టిక్కర్లతో, పోలీస్ సైరన్లతో అనధికారకంగా తిరగటం గమనించిన ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ క్రైమ్ కంట్రోల్ కౌన్సిల్, నేషనల్ యాంటీ కరప్షన్ కమిటీ సభ్యులు,సమాచార హక్కు మానవ హక్కుల సమితి రాష్ట్ర కోశాధికారి గొట్టిముక్కలశివశంకరాచారి 8 సెప్టెంబర్ 2025 నా స్థానిక నాగార్జునసాగర్ టౌన్ పోలీస్ స్టేషన్ లో, సమాచార హక్కు మానవ హక్కుల సమితి వ్యవస్థాపక అధ్యక్షులు కన్నెకంటి క్రాంతికుమార్ నల్లగొండ జిల్లా పోలీసు




కార్యాలయంలో ఇటువంటి వారిపై తగిన చర్యలు తీసుకోవాలని కోరుతూ వినతి పత్రం అందించారు.కానీ సంబంధిత అధికారులు దీనిపై సరైన రీతిలో స్పందించకపోవడంతో ఇప్పటికీ కొంతమంది స్టిక్కర్లతో చలామణి అవుతూ సెటిల్మెంట్ దందాలు నిర్వహిస్తున్నారని,ఇట్టి విషయమై వార్తలు రాసిన విలేకరులను సైతం కేసులు పెడతాం అంటూ బెదిరింపులకు గురి చేస్తున్నార ని ఇప్పటికైనా సంబంధిత అధికారులు, పోలీసుశాఖ వారు ఇట్టి వారిపై తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## చల్లూరు లో బీర్ల ఫౌండేషన్ సభ్యుల సహాయం

**రాజాపేట, అక్టోబర్ 19, ప్రభాతవార్త:**



రాజపేట మండలంలోని చల్లూరు గ్రామంలో ఇటీవల మరణించిన చింతల శ్రీనివాస్ కుటుంబాన్ని కాంగ్రెస్పార్టీ యూత్నాయకులు పరామర్శిం చి సాయం చేశారు.ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఆదేశాల మేరకు బీర్ల ఫౌండేషన్ చైర్మన్ బీర్ల అనిత సహకారంతో మృతుని కుటుం బానికి 50 కిలోల బియ్యం అందజేశారు.ఈ కార్యక్రమంలో శాగ నవీన్, గుంటీ నరేష్,సార్ల దశరథ,యూత్ కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షులు నంగునూరి మణిగౌడ్,బీర్ల యువసేన అధ్యక్షులు చాడ బంగారి, సట్ట శ్రీకాంత్,మండల ఉపాధ్యక్షులు నంగునూరు శివగౌడ్.సోషల్ మీడియా అధ్యక్షులు పల్లెపాటి ప్రవీణ్,యూత్ నాయకులు వర్కల ప్రశాంత్,బడే అఖిల్ లు పాల్గొన్నారు.

## డిసిసి అధ్యక్ష పదవి పోత్నాక్ ప్రమోద్ కుమార్ కే ఇవ్వాలి

**మాజీ సర్పంచ్ బుగ్గ శ్రీశైలం**

**మోటకొండూర్,అక్టోబర్ 19, ప్రభాతవార్త:**





యాదాద్రి భువనగిరి జిల్లా డిసిసి అధ్యక్ష పదవి పోత్నాక్ ప్రమోద్ కుమార్ కే ఇవ్వాల ని మోట కొండూర్ మాజీ సర్పంచ్ బుగ్గ శ్రీశైలం అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 45 సంవత్సరాల నుండి కాంగ్రెస్ పార్టీకి సేవలు అందించిన ఏకైక వ్యక్తి పోత్నాక్ ప్రమోద్కుమార్ అని అన్నారు. ఎన్ఎస్యు ఐ ద్వారా విద్యార్థి దశలోనే రాజకీయాల్లోకి వచ్చారని, గతంలో కాంగ్రెస్ పార్టీలో వివిధ హోదాలలో పనిచేశారని అన్నారు.కాంగ్రెస్పార్టీ కష్టకాలంలో ఉన్నప్పటికీ ఎన్నో ఒడుదోడుకులు వచ్చిన కాంగ్రెస్పార్టీకి అండగా ఉండి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పలుసేవా కార్యక్రమాలను చేపట్టారాని తెలిపారు.

## సరిహద్దు చెక్పోస్టులో ఏసీబీ తనిఖీలు

**కోదాడ,అక్టోబర్ 19,ప్రభాతవార్త:**

మండల పరిధిలోని రామాపురం క్రాస్ రోడ్ వద్ద గల అంతర్రాష్ట్ర సరిహద్దు చెక్ పోస్టులో శనివారం అర్ధరాత్రి ఏసీబీ అధికారులు ఆకస్మిక దాడులు నిర్వహించారు.చెక్ పోస్ట్ కార్యాలయంలో ఉన్న ఫైల్స్ మరియు కంప్యూటర్ డిస్క్ లను పరిశీలించారు. తమ పరిశీలనలో చెక్పోస్ట్ కార్యాలయంలో ఎలాంటి అవకతవకలు జరగలేదని అధికారులు నిర్ధారించినట్లు స్థానిక చెక్పోస్ట్ అధికారులు తెలిపారు.

## ఏబీవీపీ మండల నూతన కమిటీ ఎన్నిక

**తుర్కపల్లి,అక్టోబర్ 19, ప్రభాతవార్త:**




తుర్కపల్లి మండల ఏబీవీపీ నూతన నగర కార్యదర్శిగా జూపల్లి శివకుమార్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఎస్ఎఫ్ఎస్ ఇన్చార్జిగా మేకల కృష్ణ,ఎస్ఎఫ్డి ఇన్చార్జిగా వినోద్ ను ఎన్నుకున్నారు.వారికి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఉప్పు సాయికిరణ్ నియామక పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో పనగట్ల మహేష్,లోపల అక్షయ్,వరుసు వంశీ, మహేష్, నవీన్,గడ్డ అరవింద్,చిలుకూరి అనిల్,గడ్డ శివ పాల్గొన్నారు.

## బీసీ బంద్ కు మద్దతు తెలిపిన అఖిలపక్షాలకు కృతజ్ఞతలు

**బీసీ నేత జూకంటి ప్రవీణ్ కుమార్**

**రాజాపేట, అక్టోబర్ 19, ప్రభాతవార్త :**




స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు సాధనే లక్ష్యంగా బీసీ సంఘాలు చేపట్టిన రాష్ట్రవ్యాప్త బీసీ బందుకు మద్దతు తెలిపి బందును విజయవంతం చేసిన అన్ని రాజకీయ పక్షాల నాయకులకు, దళిత బహుజన సంఘాల నేతలకు బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జూకంటి ప్రవీణ్ కుమార్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఆదివారం రాజపేట మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బందుకు సహకరించిన విద్యా సంస్థల యాజమాన్యాలకు, వర్తక వాణిజ్య సంస్థలకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఇటువంటి ప్రజాతంత్ర ఉద్యమాలకు తెలంగాణ ప్రజల మద్దతు ఎప్పుడూ ఉంటుందని చెప్పడానికి తెలంగాణ ప్రాంతంలో జరిగిన రాష్ట్ర సాధన ఉద్యమమే సజీవ సాక్ష్యం అన్నారు.బీసీ రిజర్వేషన్ సాధన కోసం నిన్న జరిగిన ఉద్యమం ఆరంభం మాత్రమే అన్నారు. త్వరలోనే రాజకీయ పక్షాలను, కుల సంఘాలను కలుపుకొని భవిష్యత్తు కార్యాచరణ రూపొందిస్తామన్నారు.

## రిజర్వేషన్లు సాధించేంత వరకు ఉద్యమిస్తాం

**నడిగూడెం, అక్టోబర్ 19, ప్రభాతవార్త:**

స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించేంతవరకు ఉద్యమిస్తామని సామాజిక న్యాయ ఐక్యవేదిక రాష్ట్ర కన్వీనర్ గుండు విజయరామారావు అన్నారు.ఈనెల 18న నిర్వహించిన రాష్ట్ర బందు విజయవంతమైందని ఇందుకు సహకరించిన రాజకీయ పక్షాల నాయకులకు, ప్రజా సంఘాలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.వర్తక, వ్యాపార, వాణిజ సంస్థల యజమానులు,విద్యాసంస్థల యాజమాన్యాలు సహకరించాయన్నా రు. స్వచ్ఛందంగా బంద్ విజయవంతనికి ముందుకు వచ్చారన్నారు.బీసీ సంఘాల ఐక్యవేదిక త్వరలో చేపట్టబోయే ఉద్యమానికి కార్యాచరణ ప్రణాళికను రూపొందిస్తున్నట్లు విజయరామరావు తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం కూడా 42శాతం రిజర్వేషన్లు బీసీలకు కల్పించిన తర్వాతే ఎన్నికలకు వెళ్లేందుకు సుముఖంగా ఉందన్నారు.మరోసారి ఉద్యమాన్ని ఉధృతం చేసి రిజర్వేషన్లు సాధించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.

# నాగార్జున సాగర్ వార్త



## గ్రామీణ ఉపాధి హామీ పథకం 15వ విడత సామాజిక తనిఖీ


**తుర్కపల్లి,అక్టోబర్ 19, ప్రభాతవార్త:**



తుర్కపల్లి మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఆదివారం మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం 15వ విడత సామాజిక తనిఖీ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా అడిషనల్ డిఆర్డిఓ గుర్రం సురేష్ మాట్లాడుతూ మండలంలో 416 పనులను చేపట్టినట్లు కూలీల వేతనాలు 4,99,96,026.అందజేసినట్లు, మెటీరియల్ 36,55,168.మొత్తం 53651194.రూపాయలు వెచ్చించినట్లు తెలిపారు. 36 పి.ఆర్ పనులకు 10 9 28 మెటీరియల్ 1968 29 26 మొత్తం 19682925 రూపాయలు వెచ్చించినట్లు తెలిపారు.చేపట్టిన పనులు భూమి అభివృద్ధి, నీటి కుంటల నిర్మాణము, మట్టి రోడ్స్, వనమహోత్సవం, పండ్ల తోటలు, పశువుల పాకలు, సిసి రోడ్లు, స్మశాన వాటికలు నిర్మించినట్లు తెలిపారు.కొలతల్లో చిన్నచిన్న తేడాల వలన టీఏల ద్వారా 3000 రూపాయలు రికవరీ చేసినట్టు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా అసిస్టెంట్ విజిలెన్స్ అధికారి మందాడి ఉపేందర్ రెడ్డి,ఎంపీడీవో లెంకల గీతారెడ్డి ,అంబుల్స్ పర్సన్స్ వీరమల్లు, విజిలెన్స్ మేనేజర్ ఆదిత్య వర్ధన్,ఎస్యూసీ పసియుద్దిన్,ఎంపీఓ వెంకటేశ్వర్లు,పిఆర్ఏఈ చక్రధర్, ఎస్ఆర్పి గోవింద్ కాశన్న,ఏపీవోలు ఎర్ర నారాయణ,లింగంపల్లి నరసయ్య,ఈసీ యశోద, టెక్నికల్ అసిస్టెంట్స్,పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్స్, సోషల్ ఆడిట్ బిఆర్పిలు విఎస్ఏలు,మెట్స్, ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.

## చెక్డ్యామ్ పేపర్ తేలేలా ఇసుక తోడేశారు

**రాజాపేట,అక్టోబర్19,ప్రభాతవార్త:**



ఇందిరమ్మ ఇండ్లపుణ్యమా అంటూ ఇసుకమాఫియాకు కాసులవర్షం కురిపిస్తున్నాయి.ఇండ్లపర్మిషన్ వ్యాపారానికి కలిసొస్తుందని ప్రజలు అంటున్నారు.ఇసుకమాపియా కు మూడుపువ్వులు ఆరుకాయలు లా వ్యాపారం కొనసాగుతున్నదని ప్రజలు ఆరోపిస్తున్నారు. మండలంలోని బేగంపేట,దూది వెంకటాపురం, రఘు నాథపురం వాగు వెంట ఇసుక తోడేసి ఇతర మండలాలకు జోరుగా వ్యాపారం కొనసాగిస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి.నెమిల గ్రామంలో జమాల్ చంద్రయ్య బావి దగ్గర 2005 లో పది లక్షల రూపాయలుతో చేపట్టిన పేపర్ చెక్ డ్యామ్ పేపర్ తేలేలా ఇసుక తోడేసినట్లు గ్రామస్తులు ఆరోపించారు. భూగర్భజలాలు అడుగంట కుండా కాపాడాలని ప్రభుత్వం చెక్ డ్యామ్ నిర్మిస్తే ఇసుక మాపియా మూలాన కొట్టుకుపోయే ప్రమాదం ఉన్నదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.జిల్లా కలెక్టర్ వెంటనే విచారణ చేసి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరారు.

## సాయం చేసిన గౌటె ఫౌండేషన్ చైర్మన్ లక్ష్మణ్

**రాజాపేట, అక్టోబర్ 19, ప్రభాతవార్త:**



గౌటే ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇటీవల మరణించిన రాజపేట కొత్త కాలనీలో వాసాలమర్రి చంద్రయ్య కి ఫౌండేషన్ అధినేత గౌటే లక్ష్మణ్ 50 కిలోల బియ్యం అందజేశారు.ఈ కార్యక్రమంలో మిత్రులు ఎర్ర గోకుల జస్వంత్,వెంకటేష్,డప్పు రాజు, సున్నంబట్టి రాజు,వరిమడ్ల కనకయ్య, గౌటే ప్రశాంత్,గౌటే కృష్ణ,గౌటే అరుణ్,గౌటే భాస్కర్,దార్ల కనకరాజు,గిర్క బాలకృష్ణ, కాజా దార్ల నరేష్, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# ప్రజలకు సుశీలమ్మ ఫౌండేషన్ అండగా ఉంటుంది: కోమటిరెడ్డి

మర్రిగూడ,19అక్టోబర్,ప్రభాతవార్త:

కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ మునుగోడు ప్రజలందరికీ విద్య,వైద్యంతోపాటు ఏ సమస్య ఉన్నా పరిష్కరించడానికి సిద్ధంగా ఉందని మునుగోడు శాసనసభ్యుడు కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అన్నారు.మర్రిగూడ మండల కేంద్రంలో ఫౌండేషన్ ఆధ్వర్యంలో కస్తూరిబా బాలికల పాఠశాలలో రూ.1కోటి 50లక్షల సొంత నిధులతో నిర్మించిన మౌలిక సదుపాయాలను ఆదివారం ఆయన ఫౌండేషన్ చైర్మన్,తన సతీమణి అయిన కోమటిరెడ్డి లక్ష్మితో కలిసి ప్రారంభించారు.కెజీబీవీలో విద్యార్థినిల సౌకర్యంకోసం 9నూతన తరగతి గదులు,36బాత్రూంలు,రెండు ఎకరాల స్థలంలో ప్లేగ్రౌండ్‌వంటి మెరుగైన మౌలిక సదుపాయాలను వారు కల్పించారు.తమ సొంత నిధులతో అత్యాధునిక హంగులతో నిర్మించిన భవనాల ప్రారంభోత్సవానికి విచ్చేసిన రాజగోపాల్‌రెడ్డి దంపతులను పాఠశాల విద్యార్థినిలు, సిబ్బంది ఘన స్వాగతం పలికారు.రాజగోపాల్‌రెడ్డి దంపతులు విద్యార్థినిలకు స్వయంగా వడ్డించి,సహపంక్తి





భోజనం చేశారు.అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ నియోజకవర్గంలో ఉన్న 18 రెసిడెన్సియల్ పాఠశాలలో ఉన్న సమస్యలను కూడా పరిష్కరిస్తామని తెలిపారు.విద్యార్థులు కష్టపడి తల్లిదండ్రులకు,పాఠశాలకు పేరుతేవాలని అన్నారు.ఫౌండేషన్ ద్వారా ఎంతోమంది తల్లిదండ్రులను కోల్పోయిన పిల్లలకు పోస్ట్ ఆఫీస్‌లో లక్ష రూపాయలను డిపాజిట్ చేస్తూ వారిని ఆదుకుంటున్నామని,.అంతేకాకుండా కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ పేరుమీద ఉచిత కంటి వైద్యశిభిరాలు నిర్వహించడం జరుగుతుందని వారు తెలిపారు.కస్తూరిబా పాఠశాలలో బాలికలు సరైన వసతులు లేక ఇబ్బందులు పడుతున్న విషయం తెలుసుకుని మౌలిక సదుపాయాలు కల్పించినట్లు తెలిపారు.పాఠశాలలో సిబ్బంది అతి తక్కువ వేతనాలతో పని చేస్తున్నారని,ప్రభుత్వంతో మాట్లాడి వారి వేతనాల పెంపుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే తెలిపారు.వేతనాలు పెంచేవరకు ఫౌండేషన్ ద్వారా ప్రతినెల వారిఖాతాలోకి 5వేల రూపాయల చొప్పున 14మందికి అందిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ నాయకులు,కార్యకర్తలు,మహిళలు,కస్తూరిబా పాఠశాల ప్రిన్సిపాల్,సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## సర్వేయర్‌గా ఫయాజ్

కొండమల్లేపల్లి,19అక్టోబర్,ప్రభాతవార్త:

కొండమల్లేపరిధిలోని గుమ్మడవల్లి గ్రామానికి చెందిన షేక్ ఫయాజ్ సర్వేయర్‌గా శిక్షణపూర్తి చేసుకుని సర్వేయర్ అర్హత పరీక్షలలో ఉత్తీర్ణత సాధించినందుకు నియామకపత్రం అందుకున్నారు.తెలంగాణ రాష్ట్రంలో భూముల సర్వేలో సమస్యలకు అడ్డుకట్ట పడనుంది. రెవెన్యూశాఖకు కొత్త శక్తినిస్తూ,ప్రభుత్వం లైసెన్స్‌డ్ సర్వేయర్‌లను రంగంలోకి దించింది. రాష్ట్రవ్యాప్తంగా మొదటివిడతకింద 6,465మంది లైసెన్స్‌డ్ సర్వేయర్‌లను నియమించింది. ఈ మేరకు ఆదివారం హైద్రాబాద్‌లోని శిల్పకళా



వేదికలో ఆయా సర్వేయర్‌లకు సిఎం రేవంత్‌రెడ్డి లైసెన్స్‌లు అందజేశారు.ప్రతి మండలానికి నలుగురునుంచి ఆరుగురివరకు లైసెన్స్‌డ్ సర్వేయర్‌లను నియమించాలనేది ప్రభుత్వ లక్ష్యం.రెండోవిడతలో మరో 3వేల మంది శిక్షణ పూర్తిచేసుకోనున్నారు.ప్రస్తుతం భూమి కొలతలు,భూ దస్త్రాల నిర్వహణ శాఖలో 612మండలాలకు సుమారు 330మంది సర్వేయర్లు మాత్రమే ఉన్నారు.కొన్ని చోట్ల ఒక్కొక్కరికీ మూడు మండలాల అదనపు బాధ్యతలు అప్పగించారు.భూ భారతి చట్టంలో రిజిస్ట్రేషన్–మ్యూటేషన్‌కు భూసర్వే పటం జోడించడాన్ని ప్రభుత్వం తప్పనిసరి చేసింది. పటాల రూపకల్పనకు రాష్ట్రవ్యాప్తంగా పెద్దఎత్తున సర్వేయర్ల అవసరం ఉంది.దీనిని దృష్టిలో ఉంచుకుని లైసెన్స్‌డ్ సర్వేయర్ల వ్యవస్థను ప్రభుత్వం తీసుకొస్తోంది.అయితే సర్వేయర్లకు సంబంధించిన విధివిధానాలు జారీ కావాల్సి ఉంది.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

నేరేడుచర్ల అక్టోబర్ 19 ప్రభాతవా

నేరేడుచర్ల మండలం పెంచికల్ దిన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆదివారం 19921997 సంవత్సరంలో ఆరవ తరగతి నుండి పదవ తరగతి వరకు విద్యను అభ్యసించిన పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనాన్ని అత్యంత ఉత్సాహంగా ఉల్లాసంగా జరుపుకున్నారు, అప్పటి విద్యార్థులు ఉపాధ్యాయులు నాటి మధురస్మృతులను స్నేహితుల కలయికను ఉపాధ్యాయుల వాత్సల్యాన్ని చిరస్థాయి గా నిలిచే విధంగా మరొకసారి ఆస్వాదించాలని ఈ ఆత్మీయ సమ్మేళనాన్ని జరుపుకున్నారు, గత 28 సంవత్సరాలలో విద్యా ఉద్యోగము కుటుంబ వ్యవస్థ తదితర బాధ్యతలతో తీరిక లేకుండా జీవనం కొనసాగిస్తుండగా జ్ఞాన దీపాన్ని వెలిగించి భవిష్యత్తుకు బాటలు వేసి న గురువులను మరొక్కసారి కలుసుకునే అవకాశం



ఈ ఆత్మీయ కలయికతో ఏర్పాటు చేసుకున్నారు, ఆత్మీయ సమ్మేళనంలో అప్పటి విద్యార్థులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు

## భక్తిశ్రద్ధలతో మాస శివరాత్రి వేడుకలు

రాజాపేట, అక్టోబర్ 19, ప్రభాతవార్త:

రాజపేట లోని మహిమాన్విత సకల దేవతా నిలయమైన శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో అదివారం రాత్రి మాస శివరాత్రి సందర్భంగా ప్రత్యేక పూజ కార్యక్రమాలు జరిగాయి. ఆలయ శాశ్వత గౌరవ అధ్యక్షులు చంద్ర శేఖర్ పర్యవేక్షణలో అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ పూజలు నిర్వహించగా టెక్కల దేవి సోమరాజు పార్వతిపుణ్య దంపతు లు పూజల్లో పాల్గొన్నారు. శ్రీ స్వామివారికి పంచామృత ఫలరసాల అభిషే కాలు, లఘున్యాస పూర్వక రుద్రాభిషేకం జరిగింది. బల్ల దామోదర్, వర లక్ష్మి, నంగునూరు రాజు, కూనూరు బిక్షపతి, బిర్రు సుదర్శన్,చిన్నం చంద్ర శేఖర్,భద్రయ్య, బిర్రు భాగ్యలక్ష్మి, ఉప్పల స్వప్న, రమేష్ తదితరులున్నారు.

### ప్రజల పై భారాలు.. ప్రభుత్వానికి మాత్రం ధనార్జనే ప్రాధాన్యం

ఆలేరు, అక్టోబర్ 19, ప్రభాతవా

రాష్ట్ర ప్రజల ప్రయోజనాలు పక్కన పెట్టి, ఖజానా నింపుకునేందుకు ప్రభుత్వం మద్యం టెండర్ల గడువును పొడిగించిందని బిఆర్ఎస్ యువజన విభాగం నియోజకవర్గ నాయకులు ఆరె పాండు గౌడ్ మండిపడ్డారు. ప్రజల ఆరోగ్య భద్రత, శాంతి భద్రతలపై కనీస చింతా లేకుండా మద్యం వ్యాపారాన్ని ప్రోత్సహించే దిశగా ప్రభుత్వం యత్నిస్తోందని ఆరోపించారు. రాష్ట్రానికి ప్రణాళికలు లేని పరిపాలన, ఆర్థిక సంక్షోభం ఉన్న ప్రభుత్వాలే ఇలాంటి నిర్ణయాలు తీసుకుంటాయని వ్యాఖ్యానించారు.

## దీపావళి రోజు యాదగిరిగుట్టలో ప్రత్యేక పూజలు.

యాదగిరిగుట్ట, అక్టోబర్ 19, ప్రభాతవార్త:

లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో సోమవారం ప్రత్యేక పూజలు జరుగుతాయని ఇవో రవికుమార్ తెలిపారు. దీపావళి సందర్భంగా ఉదయం జరిగేస్వామి వారి సుప్రభాతసేవలో భక్తులకు దర్శనాలు ఉండ వని చెప్పారు

## పీహెచ్సీలో ఇద్దరి ఉద్యోగుల సస్పెండ్

తుర్కపల్లి, అక్టోబర్ 19 ప్రభాత వా

తుర్కపల్లిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగికి గడువు ముగిసిన ఇంజక్షన్లు ఇచ్చిన సంఘటనపై మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రుచిరారెడ్డి సమర్పించిన నివేదిక ప్రకారం ఇద్దరు అవుట్సోర్సింగ్ ఉద్యోగులను కలెక్టర్ హనుమంతరావు ఆదివారం సస్పెండ్ చేశారు. వాసాలమర్రి గ్రామానికి చెందిన తొలిచుక్క అంజయ్య కాలుకు ఇన్ఫెక్షన్ కావడంతో ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి చికిత్స నిమిత్తం రావడంతో ఆయనకు గడువు తీరిన యాంటీ బయాటిక్స్ వైల్స్ ఇవ్వడంతో ఫార్మసీ ఆఫీసర్ టి మహేశ్వరి ఔట్సోర్సింగ్ ఉద్యోగిని, నర్సింగ్ ఆఫీసర్ రజిత ఎన్హెచ్ఎం కాంట్రాక్ట్ ఉద్యోగిని సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. రోగుల ప్రాణ భద్రతకు సంబంధించి ఎటువంటి నిరక్ష్యాన్ని కూడా సహించేది లేదని హెచ్చరించారు. .గతంలో కూడా నర్సింగ్ ఆఫీసర్ నుండి ఇలాంటి నిరక్ష ్యల్ల జరిగినందున ఇప్పటికీ హెచ్చరికలు ఇచ్చినప్పటికి మరల అదే తప్పు పునరావతమైందని అన్నారు. నిరక్ష ్యల్ల వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు




## ప్రభుత్వ ఆసుపత్రికి బెంచీలు వితరణ

మర్రిగూడ,19అక్టోబర్,ప్రభాతవార్త:



మర్రిగూడ మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రికి ఎన్నారై గోర్స్ ఫౌండేషన్ యూఎస్ఏ ఆధ్వర్యంలో 50వేల రూపాయల విలువగల పది బెంచీలను వితరణ చేశారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ రాకేష్,రమావత్ లాల్ సింగ్‌నాయక్, రమావత్ విజయకుమార్,శ్రీను నాయక్ ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు. ఆసుపత్రికి బెంచీలు అందించిన ఎన్నారై గోర్ ఫౌండేషన్‌వారికి,సరంపేటకు చెందిన రమావత్ కృష్ణనాయక్ యుస్ఏకు ప్రభుత్వ ఆసుపత్రి తరుపున,ప్రజల తరుపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## ఘనంగా చెరుకు లింగంగౌడ్ జన్మదిన వేడుకలు



మర్రిగూడ,19అక్టోబర్,ప్రభాతవార్త:

బిఆర్ఎస్ జిల్లా నాయకుడు,శివన్నగూడ మాజి సర్పంచ్ చెరుకు లింగంగౌడ్ జన్మదిన వేడుకలను ఆదివారం ఇందుర్తి గ్రామంలో పార్టీలకు అతీతంగా పలు పార్టీ మండల నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పలువురు ఆయన చేత కేక్ కట్ చేయించి, శాలువాతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి సరిత నాగేష్,గౌడసంఘం రాష్ట్ర నాయకులు అనంతల వెంకటేష్‌గౌడ్, యాలాద్రి అశోక్‌గౌడ్, గోపిరెడ్డి, యాదగిరిగౌడ్,రఘు,మిద్ద వెంకటేష్,మౌలాలి,శివ శంకర్, పవన్, మైబురావుల వెంకటేష్,రమేష్, పాల్గొన్నారు.

## కబేళాలకు తరలిస్తున్న గోమాతల పట్టివేత



మర్రిగూడ,19అక్టోబర్,ప్రభాతవార్త:

గోవులను కబేళాలకు తరలిస్తున్న వాహనాన్ని పోలీసులు ఆదివారం పట్టుకున్నారు.ఎస్ఐ మునగాల కృష్ణారెడ్డి తెలిపిన వివరాల ప్రకారం సాగర్ మండలం తిరుమలగిరినుండి హైద్రాబాద్‌కు కబేళాలకు తరలిస్తున్న 78 గోవులను మర్రిగూడ మండలంలోని అజిలాపురం గ్రామంలో పట్టుకున్నట్లు తెలిపారు.పట్టుకున్న 78 గోవులను మర్రిగూడకు తరలించి, మదేలియా దేవాలయ ప్రాంగణంలో వాటిని భద్రపరిచినట్లు ఎస్ఐ తెలిపారు.గోవులను కబేళాలకు తరలిస్తున్న వ్యక్తులపై కేసు నమోదు,గోవులను గోశాలకు తరలించినట్లు ఎస్ఐ వెల్లడించారు.

## ఏఎస్‌వోగా ఇస్లావత్ హనుమంతు

కొండమల్లేపల్లి,19అక్టోబర్,ప్రభాతవార్త:

మండలపరిధిలోని కొల్‌ముంతల్ పహాడ్ గ్రామపంచాయతీ పరిధిలోగల తండాకు చెందిన ఇస్లావత్ హనుమంతు ఏఎస్‌వోగా నియామకపత్రం అందుకున్నారు.శనివారం హైద్రాబాద్‌లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేతులమీదుగా గ్రూప్–2 విభాగంలో అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్‌గా నియామకపత్రం అందుకున్నట్లు ఆయన తెలిపారు.గ్రూప్ 2లో స్టేట్‌లో 756ర్యాంక్,ఎస్టీ కేటగిరిలో 27వ ర్యాంకు సాధించినట్లు పేర్కొన్నారు.తన తల్లిదండ్రులైన ఇస్లావత్ బద్యానాయక్,చిన్ని మోజీల ప్రోత్సాహంతో సొంతంగా పోటీపరీక్షలకు సన్నద్ధమై ఈ ఉద్యోగం సాధించినట్లు హనుమంతు తెలిపారు.జీవితంలో ఒక లక్ష్యాన్ని సాధించేవరకు వెనకడుగు వేయవద్దని అన్నారు.

# సిల్వర్ జూబ్లీ వేడుకల్లో పాల్గొన్న మాజీ జెడ్పిటిసి తరాల బలరామ్

**కట్టంగూర్, అక్టోబర్ 19, ప్రభాతవార్త,**



కట్టంగూరు మండలంలోని మల్లారం గ్రామపంచాయతీ పరిధిలోని పెద్దోని భావికి టిఆర్ఎస్ మండల పార్టీ నాయకులు పెద్ది మల్లేష్ గౌడ్ నాగమణి నూతన గృహప్రవేశానికి, సిల్వర్ జూబ్లీ వేడుకలకు కట్టంగూర్ మాజీ జెడ్పిటిసి తరాల బలరామ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పెద్ది మల్లేష్ గౌడ్ నాగమణి దంపతులకు పూలమాలలు వేసి శాలువాలతో ఘనంగా సన్మానించి కేక్ కట్ చేయించారు. ఈ కార్యక్రమంలో నకిరేకల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ పోగుల నరసింహ, నకిరేకల్ మాజీ ఎంపీపీ మాద ధనలక్ష్మి ౹ౖ నగేష్ గౌడ్, కట్టంగూర్ మాజీ వైస్ ఎంపీపీ గడుసు కోటిరెడ్డి, ఎత్తి ఫౌండేషన్ వ్యవస్థాపకులు, టిఆర్ఎస్ మండల పార్టీ నాయకులు పెద్ది బాల నరసింహ గౌడ్, టిఆర్ఎస్ పార్టీ నాయకులు నోముల కేశవ రాజు, బీరెల్లి ప్రసాద్, వడ్డే ఏసీ సైదిరెడ్డి, నకిరెకంటి నరసింహ, పనస సైదులు, షేక్ జానీ పాషా, బోడ యాదగిరి, దాసరి సంజయ్, కట్టంగూర్ మాజీ ఉపసర్పంచ్ అంతటి శ్రీను, రెడ్డిపల్లి మనోహర్, ఐతగోని సైదులుగౌడ్, పాడిచేటి సైదులు గౌడ్, మునుగోటి ఉత్తరయ్య, దేవరకొండ నరేష్, గాదెపాక కన్నయ్య, అంతటి గోపాల్ గౌడ్, ఊట్కూరి శంకర్, అంతటి నాగేష్, పోగుల అంజయ్య, పోగుల నరసింహ, ఎరుకల మల్లేష్ గౌడ్, గాదగోని మురళి, జూనియర్ మైసయ్య పాల్గొన్నారు.

## పార్వతి రామలింగేశ్వర స్వామి వారి మాస కళ్యాణం

**నార్కెట్పల్లి ప్రభాతవార్త అక్టోబర్ 19**



మండలంలోని ప్రసిద్ధ హరిహర క్షేత్రం శ్రీ వారిజాల వేణుగోపాలస్వామి దేవస్థానము గోపలాయపల్లి లో కొండపైన గల శ్రీ పార్వతి రామలింగేశ్వర స్వామి వారి ఆలయంలో మాస శివరాత్రి సందర్భంగా శ్రీ పార్వతి రామలింగేశ్వర స్వామి వారి మాసకళ్యాణం అంగరంగ వైభవంగా జరిగింది, కావున భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి స్వామివారి కల్యాణానికి విచ్చేసినారు,, తదుపరి అన్నప్రసాద వితరణ జరిగింది, ఈ కళ్యాణ కార్యక్రమంలో దేవస్థాన చైర్మన్ కోమటిరెడ్డి మోహన్ రెడ్డి రాజేశ్వరి దేవి, కార్యనిర్వాహక అధికారి చిట్టేడి వెంకట్ రెడ్డి తెలిపారు.ప్రతి నెల ఆరుద్ర నక్షత్రం రోజున శ్రీ పార్వతీ రామలింగేశ్వర స్వామి వార్లకు మహాన్యాసక పూర్వక ఏకాదశ మహా రుద్రాభిషేకం, మాస శివరాత్రి రోజున శ్రీ పార్వతీ రామలింగేశ్వర స్వామి వార్ల మాస కళ్యాణం జరుప బడునని, ఆయా కార్యక్రమాలలో పాల్గొనదలచిన భక్తులు దేవాలయ కార్యాలయంలో సంప్రదించాలని కోరారు. మాస కల్యాణంలో పాల్గొనదలచిన భక్తులు సాంప్రదాయ దుస్తులను ధరించాలని తెలిపారు.




## చేపల వేటకు వెళ్లి ఒకరు గల్లంతు

**పెద్ద అడిశర్లపల్లి, 19 అక్టోబర్ ప్రభాతవార్త:**



అక్కంపల్లి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ లో చేపలు పట్టేందుకు వెళ్లిన ఓ వ్యక్తి ప్రమాదవశాస్తూ నీటిలో మునిగిపోయి గల్లంతయిన సంఘటన నల్లగొండ జిల్లా పీఏ పల్లి మండలంలోని అక్కంపల్లి బ్యాలెన్స్ రిజర్వాయర్ లో ఆదివారం నాడు చోటు చేసుకుంది, తోటి స్నేహితులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం హైదరాబాద్ చెందిన సయ్యద్ హర్షత్ 45 సం, స్నేహితులతో కలిసి చేపలు పడుతుండగా కాలుజారి ఓ వ్యక్తి కాలువలో పడిపోవడంతో అతని కాపాడే ప్రయత్నం లో సయ్యద్ హర్షద్ తన ప్రాణాలను కోల్పోయినట్లు స్నేహితులు పోలీసులు తెలిపారు, విషయం తెలుసుకున్న గుడిపల్లి ఎస్సై డి. నరసింహులు వెంటనే సంఘటన స్థలానికి చేరుకొని స్థానిక మత్స్యకారులతో గాలింపు చర్యలు చేపట్టారు,

# రాగిజావ కు మారుపేరు అంబేద్కర్ నగర్ పాఠశాల

### రెండు రాష్ట్రాలకు రోల్ మోడల్ ఆ పాఠశాల...
### రాష్ట్రస్థాయిలో గుర్తింపు... అవార్డుల అందజేత..











**కట్టంగూర్, అక్టోబర్ 19, ప్రభాతవార్త,** ఓ మారుమూల పాఠశాల రాగి జావ ద్వారా గుర్తింపు పొంది ఉమ్మడి రాష్ట్రాల్లో ఒక రోల్ మోడల్ నిలిచిన ఆ పాఠశాలే అంబేద్కర్ నగర్ ప్రాథమిక పాఠశాల. వివరాల్లోకి వెళితే నల్గొండ జిల్లాలోని కట్టంగూర్ మండలంలో మండలం ఎన్ఐఆర్డీ పీఆర్ అవుట్‌రీచ్ కార్యక్రమం క్రింద 2018లో దత్తత తీసుకున్న అంబేద్కర్ నగర్ ఎం.పి. ప్రాథమిక పాఠశాల, కేవలం కొన్ని సంవత్సరాల్లోనే సమూల మార్పు సాధించి మంచి గుర్తింపు పొందింది. ఒకప్పుడు పాడైపోయిన తరగతి గదులు, తగిన సదుపాయాలు లేకపోవడం, 26మంది విద్యార్థులు మాత్రమే ఉండడం వంటివి సమస్యలతో పాటు సురకిత త్రాగునీరు, పరిశుభ్రమైన మరుగుదొడ్లు, మధ్యాహ్న భోజనంలో నాణ్యత లోపించడం, తల్లిదండ్రుల నిరక్ష్యం, అసమాన హాజరు, పాఠశాల విడిచిపెట్టే పిల్లల సంఖ్య ఎక్కువగా ఉండడం ఆందోళన కలిగించేవి.. అలాంటి పాఠశాల నేడు అందరికీ ఒక రోల్ మోడల్ గా నిలిచి ప్రశంసలు అందుకుంటుంది.

### అధికారుల జోక్యం.. వ్యూహం....

ఎన్ఐఆర్డీ పీఆర్ డైరెక్టర్ జనరల్ మార్గదర్శకత్వంలో, సెంటర్ ఫర్ ఈక్విటీ అండ్ సోషల్ డెవలప్మెంట్ (సి.ఈ.ఎస్.డి) అధిపతి డా. టీ. విజయ కుమార్, తన బృందంతో కలిసి మార్పు కార్యక్రమాన్ని రూపుదిద్దారు. ఈ ప్రయత్నానికి అప్పటి, ఇప్పటి నకరేకల్ శాసనసభ్యులు ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం, ఉద్దీపన ఎడ్యుకేషన్ ఫౌండేషన్, మండల విద్యా అధికారులు, గ్రామ పంచాయతీ సభ్యులు, పాఠశాల అభివృద్ధి సంఘం (ఎస్ఇ.సి) సహకారం అందించారు.

### తీసుకున్న ప్రధాన చర్యలు:

దత్తత, మెంటరింగ్ – ఎన్ఐఆర్డీ పీఆర్ అధ్యాపకులు, పరిశోధకుల నిరంతర విద్యా మార్గదర్శనంలో ఆరోగ్యం, పోషణ – సమాజ సహకారంతో రోజూ రాగి మాల్ట్, యోగా, వెల్‌నెస్ కార్యక్రమాలు చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా అంబేద్కర్ నగర్ ప్రాథమిక పాఠశాలలో అప్పటి ప్రధానోపాధ్యాయురాలు నాయిని ఇందిరాదేవి, ఎస్ఎంసి మాజీ చైర్మన్ మేడి శంకర్ ల సహకారంతో ఆ ప్రాథమిక పాఠశాలలో సదుపాయాల మెరుగుదల – తరగతి గదుల మరమ్మతులు, శుభ్రమైన మరుగుదొడ్లు, త్రాగునీరు, సీసీ కెమెరాలు ఏర్పాటుపై చొరవ తీసుకున్నారు. ఈ సందర్భంగా సమాజ భాగస్వామ్యం – "చర్చా వేదిక" ద్వారా తల్లిదండ్రులు, దాతలు, స్వచ్ఛంద సంస్థలు భాగస్వామ్యంతో చక్కటి ఫలితాలను సాధించారు. అదేవిధంగా విద్యార్థుల చేరిక – "బడి బాట" ద్వారా పాఠశాలలో చేరికలు పెంపునకు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ఒక యజ్ఞంలా చేపట్టారు. దీంతోపాటు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మన ఊరు మనబడి ద్వారా ఈ పాఠశాలకు రూ. 6.56 లక్షలు పొందడం ద్వారా పాఠశాలను అన్ని రంగాల్లో అభివృద్ధి పరిచారు.

### ప్రభుత్వ ప్రోత్సాహం ప్రధానోపాధ్యాయురాలు చొరవ

ఈ సందర్భంగా ఆ పాఠశాలలో ప్రభుత్వ ప్రోత్సాహంతో పాటు, పాఠశాల యాజమాన్య కమిటీ చొరవ, ఉపాధ్యాయుల ప్రధాన ఉపాధ్యాయులు కృషి ఎంతో ఉంది అనడంలో సందేహం లేదు. వీరందరి సమిష్టి కృషితోనే ఈ పాఠశాలకు మంచి గుర్తింపు పొందడంతో పాటు బహుమతులు సాధించి పెట్టారు.

### పరిమాణాత్మక ఫలితాలు:

విద్యార్థుల సంఖ్య 26 నుండి 80కు పెరిగింది.!!!
రూ. 6.56 లక్షల నిధులు వినియోగం

### నాణ్యతాత్మక ఫలితాలు:

ఈ విధంగా పిల్లలకు అనువైన, ఆకర్షణీయ తరగతులు, పోషణతో హాజరు మెరుగుదల, సురక్షిత వాతావరణం, సమాజం చురుకైన భాగస్వామ్యం, సాంస్కృతిక కార్యక్రమాలు, యోగా, జాతీయ పండుగలలో విద్యార్థుల చురుకైన పాల్గొనడం వారు ఈ పాఠశాల మంచి గుర్తింపును పొందింది.

### ఈ పాఠశాలకు ప్రత్యేక గుర్తింపు..

జిల్లా కలెక్టర్ కార్యాలయంలో గణతంత్ర దినోత్సవ నృత్య ప్రదర్శనలో చక్కటి ప్రదర్శన చేసిన ఈ పాఠశాల విద్యార్థులతో పాటు అప్పటి ప్రధానోపాధ్యాయురాలు ఎన్. ఇందిరా దేవి – జిల్లా ఉత్తమ ఉపాధ్యాయురాలు (2021)గా ఎంపికయింది. అదేవిధంగా "పుడమీ జాతీయ రత్న పురస్కారం" (2022) అవార్డు అందుకున్నారు. పాఠశాల అభివృద్ధి సంఘం "ఉత్తమ పాఠశాల యాజమాన్య కమిటీ(ఎస్.ఎం.సి) (2023) అవార్డు ఎంపికై అప్పటి చైర్మన్ మేడి శంకర్ అవార్డులను జిల్లా కలెక్టర్, ప్రజా ప్రతినిధుల నుండి అవార్డులను అందుకునున్నారు.

### ఎమ్మెల్యే వీరేశం ప్రోత్సాహం అభినందనీయం... హెచ్ఎం ఇందిరా దేవి



2019 ఫిబ్రవరి మాసం నుండి నుండి ఈ పాఠశాలలో రాగి జావాను ప్రారంభించడం జరిగిందని, ఎందుకు ఉద్దీపన పాఠశాల చైర్మన్, నకిరేకల్ శాసన సభ్యులు వేముల వీరేశం చొరవ ఎంతో అభినందనీయమని, ఈ పాఠశాలలోని విద్యార్థుల భవిష్యత్తు కొరకు ఉద్దీపన ద్వారా వాలంటీర్లను ఏర్పాటు చేయడం జరిగిందని, తల్లి దండ్రుల ప్రోత్సాహం, దాతల సహకారం, ఎస్ఎంసి తోడ్పాటుతో నిరుపేద విద్యార్థులైన ఈ పాఠశాల విద్యార్థులకు రాగిజావ ను అందించడం జరిగిందని ప్రధానోపాధ్యాయురాలు ఇందిరాదేవి తెలిపారు. ఇది తనకు ఎంతో సంతోషాన్ని ఇచ్చిందని తెలిపారు.

### పాఠశాల అభివృద్ధే ధ్యేయంగా పనిచేశా ఎస్ఎంసి చైర్మన్ మేడి శంకర్



మండల కేంద్రంలోని అంబేద్కర్ నగర్ లో గల ప్రాథమిక పాఠశాలలోని తాను ఎస్ఎంసి చైర్మన్గా నిరుపేద విద్యార్థుల అభివృద్ధి లక్ష్యంగా పనిచేశానని, ఎమ్మెల్యే వీరేశం సహకారం, విద్యాశాఖ అధికారుల ప్రోత్సాహం, దాతలు ముందుకు రావడంతో పాటు, తల్లి దండ్రుల తోడ్పాటుతో నిరంతరాయంగా పాఠశాలలోని విద్యార్థిని విద్యార్థులకు రాగిజావన అందించమని, పాఠశాలలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేశామని తెలిపారు. ఈ సందర్భంగా సహకారం అందించిన ప్రజాప్రతినిధులకు, అధికారులకు, దాతలకు మేడి శంకర్ కృతజ్ఞతలు తెలిపారు.

# ఆంధ్రప్రదేశ్ లో వడ్డెర కులాన్ని ఆదుకుంటామని హామీ ఇవ్వడం సంతోషం

**దేవరకొండ,అక్టోబర్ 19, ప్రభాతవార్త:**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అక్కడ వడ్డెర కులం చాలా దీనమైన స్థితిలో జీవనం సాగిస్తున్నారని, ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో వడ్డెర కులాని అన్ని విధాల ఆదుకుంటామని బహిరంగ సభలలో హామీ ఇవ్వడం సంతోషకరమని వడ్డెర కులం దేవరకొండ నియోజకవర్గం అధ్యక్షులు ఇరగ దిండ్ల కృష్ణ ఆదివారం ఒక ప్రకటన ద్వారా పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వడ్డెర కులస్తులు పెద్ద బండరాళ్లు కొట్టుకుంటూ పెద్ద పెద్ద క్వారీలలో భార్య భర్తలు వారి పిల్లలు పనులు చేసుకుంటూ బ్లాస్టింగ్ చేసినప్పుడు అనుకోకుండా చాలామంది కాళ్లు చేతులు విరిగిపోయి ప్రాణాలు కోల్పోతున్నారని అన్నారు. అలాగే కాంట్రాక్టు పనులు చేసుకుంటున్నటువంటి వారికి రూ. 50 లక్షల వరకు గవర్నమెంట్ టెండర్లలో వన్ పర్సెంట్ ఈఎండి లేకుండా జీవో రిలీజ్ చేశారని తెలిపారు. అదేవిధంగా రూ. 20 లక్షల వరకు టెండర్ పనులలో నామినేటెడ్ పద్ధతి ప్రకారం కేటాయించడం జరిగిందన్నారు. వీరు కాంట్రాక్టు సర్టిఫికెట్ తీసుకోవటానికి రూ. 50 లక్షల వరకు ఎటువంటి బ్యాంకు సాల్వేన్సీ లేకుండా జీవో



రిలీజ్ చేశారని చెప్పారు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం లాగే తెలంగాణ ప్రభుత్వం ఇక్కడ అమలు చేయకపోవడం బాధాకరమన్నారు. వడ్డెర కులం అంటేనే తెలంగాణ లో ప్రభుత్వం చిన్న చూపు చూస్తుందన్నారు. ఆంధ్రప్రదేశ్ లో మా కులానికి చేస్తున్నటువంటి మంచి కార్యక్రమాలు తెలంగాణలో కూడా ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి మాకు అన్ని విధాల జీవోలు రిలీజ్ చేసి మమ్మల్ని ఆదుకోవాలని కోరారు. తెలంగాణ వడ్డెర సంఘం అండ్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ అధ్యక్షులు శివరాత్రి ఆయిల్ మల్లుకు కార్పొరేషన్ చైర్మన్ ఇవ్వాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేస్తున్నట్లు తెలిపారు. వడ్డెర కులం డిమాండ్లను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రజలందరికీ ఈ సందర్భంగా దీపావళి శుభాకాంక్షలు తెలిపారు.

# విషాద సమయంలో కూడా నేత్రదానం..

## తల్లి, కుమారుడి నేత్రాలను సేకరించిన వైద్యులు

**నల్లగొండ, ప్రభాతవార్త, అక్టోబరు 19 :**



మాడుగుల పల్లి గ్రామ వాస్తవ్యులైన 27 సం రాల వయస్సు గల తగళ్ల నాగమణి(27), వీరి కుమారుడైన తగళ్ల శివ(7) ఆదివారం తెల్లవారు జామున 4.30గం ల ప్రాంతంలో చిట్యాల మండలం పెద్దకాపర్తి వద్ద నూతనంగా నిర్మించిన కాఫీకేఫ్ పైకప్పు పైన గల నీళ్ల ట్యాంక్ బరువుకు కూలిపోవడంతో మరణించారనే విషయం తెలిసినదే. తదనంతరం, ఉదయం 8 గంటల ప్రాంతంలో, వీరి పార్థివ దేహాలను నల్గొండ ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీ వద్దకు తరలించటం జరిగింది. విషయం తెలిసిన వెంటనే వీరి కుటుంబం సభ్యులు భర్త తగళ్ల వెంకన్న, తల్లి తల్లిదండ్రులు ఆవుల వెంకన్న , ఆవుల అండాలు, తమ్ముడు మరదలు ఆవుల కొటేష్ మమత, అత్త మామలు తగళ్ల లచ్చయ్య, పార్వతమ్మ, బావ తగళ్ల లింగయ్య, స్వాతి, మంద్ర వెంకన్న తదితరులను సంప్రదించగా, వీరి అంగీకారంతో మ 1గంటల కు ఐ డొనేషన్ సెంటర్ టెక్నీషియన్ బచ్చులకూర జానీ చే నేత్రదానం ద్వారా కార్నియా అను కంటి పొరలను సేకరించడం జరిగినది. మరి కొన్ని గంటలలో తమ సొంత వ్యాపారాన్ని ఏర్పాటు చేసుకొని, ఎంతోమందికి ఆదర్శంగా నిలవాలనే ఉద్దేశంతో ఓ శుభకార్యాన్ని జరుపుకోవాలనే ఆనందంతో ఉన్న కుటుంబ సభ్యులు, ఈ హఠాత్ పరిణామంతో తీవ్ర విషాదము మరియు మనోవేదనలో ఉన్నప్పటికీ, తమ వారి ద్వారా నలుగురు నుండి ఎనిమిది మంది కార్నియల్ అంధులకు కంటిచూపును ప్రసాదించే మహోన్నతమైన కార్యక్రమానికి అంగీకరించడం వీరి త్యాగనిరతి కి ఉదాహరణ అని లయన్స్ క్లబ్ ఆఫ్ నల్గొండ చారిటబుల్ ట్రస్ట్ ఐ డొనేషన్ సెంటర్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ హరనాథ్ కడిమి తెలిపారు. ఈ నేత్రదానానికి సహకరించిన ప్రభుత్వ ఆసుపత్రి సూపరిండెండెంట్ డాక్టర్ అరుణ కుమారికి, ఫోరెన్సిక్ వైద్య నిపుణులు డాక్టర్ విజయ్ కి, నేత్రదాత కుటుంబ సభ్యులకు మా ధన్యవాదాలు తెలిపారు. ఇప్పటివరకు తమ ఆధ్వర్యంలో 215 నేత్రదానాల ద్వారా 430 కార్నియా కంటిపొర లను సేకరించి వీటిద్వారా 430 మందికి పైగా కార్నియల్ అంధులకు కంటిచూపును ప్రసాదించే మహోన్నతమైన అవకాశం మాకు కలిగినదని ఐ డొనేషన్ సెంటర్ మేనేజర్ డాక్టర్ పుల్లారావు గారు తెలిపారు. మరణానంతరం 6 నుండి 8 గంటలలోగా, పార్థివదేహం ఫ్రీజర్ బాక్స్ లో ఉంచినట్లయితే 12 నుండి 15 గంటలలోగా నేత్రదానం చేయించాలని, అందుకు తమ కోఆర్డినేటర్లు లయన్ కోట సరిత ను 9640807775, చంద్రశేఖర్ చిరునోముల 9948143299 నెంబర్ల వద్ద సంప్రదించాలని చైర్మన్ లయన్ కె. వి. ప్రసాద్ తెలిపారు. ఐ డొనేషన్ సెంటర్ సభ్యులు డాక్టర్ ప్రనూష, డాక్టర్ నితీష, సోషల్ మీడియా ఇంపాక్ట్ లీడర్ ఏచూరి శైలజ, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ దామర యాదయ్య, కార్యదర్శి డాక్టర్ ప్రవీణ్, కోశాధికారి డాక్టర్ కొనకంచి విజయకుమార్, లయన్ కక్కిరేణి శ్రీనివాస్ తదితరులు వీరి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

# తెలంగాణ రాష్ట్ర కుమ్మర్ల సంఘం

## నల్గొండ జిల్లా నూతన కమిటీ



**నల్గొండ టౌన్ అక్టోబర్ 19, ప్రభాత వార్త:** తెలంగాణ రాష్ట్ర కుమ్మర్ల సంఘం నల్గొండ జిల్లా నూతన కమిటీని సలికంటి రాములు అధ్యక్షతన రాష్ట్ర గౌరవాధ్యక్షులు ఉమ్మడి నల్గొండ జిల్లా ఇన్చార్జి ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది . జిల్లా అధ్యక్షులుగా చేతరాజు వెంకటేశ్వర్లు, గౌరవాధ్య క్షులు. గా నీలకంఠం లింగయ్య, ప్రధాన కార్యదర్శిగా తిరుమణి శేఖర్, కోశాధికారిగా తీగుళ్ల యెహోవదాస్, ఉపాధ్యక్షులుగా చిలుకూరి బిక్షం, రాయరపు గోపి, కోయడ సత్యనారాయణ, దొమ్మాటి యాదగిరి, మలికంటి అంజయ్య, కార్యదర్శిగా సలికంటి వెంకటయ్య, చిట్టిమళ్ల సత్యం, జాయింట్ సెక్రటరీగా ఘనపురం శంకర్, ప్రచార కార్యదర్శిగా కామిశెట్టి పాండు, యూత్ అధ్యక్షులుగా ఆమటి శివకృష్ణ, ప్రధాన కార్యదర్శిగా దోర్నాల శివ, ఉద్యోగుల సంఘం అధ్యక్షునిగా సిలివేరు అనిల్ కుమార్, ప్రధాన కార్యదర్శిగా సిరసవాడ సత్యనారాయణ, మహిళా అధ్యక్షురాలుగా ఉప్పునూతల సుగుణమ్మ, కార్యదర్శిగా చిట్టిమళ్ల కౌసల్య, లీగల్ అడ్వైజర్ గా రాచకొండ వెంకన్న, ముఖ్య సలహాదారులుగా అట్టురి వెంకటేశ్వర్లు , సిలివేరు మారయ్య, కామిశెట్టి యాదయ్య ఎన్నికయినారు.

# దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్

## ఆధ్వర్యంలో బెల్ట్ గ్రేడింగ్ టెస్ట్

**దేవరకొండ, అక్టోబర్ 19, ప్రభాతవార్త:** మాస్టర్ గోపి పర్యవేక్షణలో ఆదివారం దేవరకొండ నియోజక వర్గంలో వివిధ మండలా లకు చెందిన విద్యార్థులకు కరాటే బెల్ట్ గ్రేడింగ్ టెస్ట్ నిర్వహించడం జరిగింది, ఈ బెల్ట్ గ్రేడింగ్ టెస్ట్ లో సుమారు 42 మంది విద్యార్థులు




పాల్గొనగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా దేవరకొండ సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంక రెడ్డి పాల్గొని విద్యార్థిని, విద్యార్థులకు బెల్టులు, సర్టిఫికెట్స్ వారి చేతుల మీదగా అందజేశారు. సీఐ మాట్లాడుతూ నేటి సమాజంలో బాలికలు, మహిళల మీద జరుగుతున్న దాడులను ఎదుర్కోవడానికి కరాటే ఎంతో అవసరమని కరాటే నేర్చుకోవడం వలన మానసికంగా శారీరకంగా ఎంతో దృఢంగా ఉంటారని ఎలాంటి పరిస్థితుల్లోనైనా మహిళలు, బాలికలు ఎలాంటి దాడులకైనా ధైర్యంగా ఎదుర్కొంటారని సూచించారు. అందువలన ప్రతి ఒక్కరు కరాటే నేర్చుకోవాలని విజ్ఞప్తి చేశారు. దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ చేస్తున్న సేవలు అభినందనీయమని అన్నారు. దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మాస్టర్ గోపీనాయక్ ప్రతిరోజు శిక్షణ ఇస్తున్నారని తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు ఉపయోగించుకోవాలని సిఐ గారు సూచించారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ స్పోర్ట్స్ ఆర్గనైజింగ్ సెక్రటరీ తాళ్ల సురేష్ , ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు, నాయక్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ ఫౌండర్ అండ్ చీఫ్ ఎగ్జామినర్ గోపి నాయక్ , సీనియర్ కరాటే మాస్టర్ లచ్చిరాం, లక్పతి , విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.




# ఒక్కో దీపాన్ని వెలిగిస్తూ చీకటిని తరిమేసే దీపాల పండుగ.. దీపావళి

దీపావళి ఉత్సాహంగా జరుపుకోవాలని రాష్ట్ర ప్రజలకు దీపావళి పండుగ శుభాకాంక్షలు

మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి



**నల్లగొండ, అక్టోబర్ 19, ప్రభాతవార్త:** ప్రజలకు దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి."ఒక్కో దీపాన్ని వెలిగిస్తూ చీకటిని తరిమేసినట్టుగానే మనుషుల్లో అజ్ఞానమనే చీకటిని తొలగిస్తూ "జ్ఞాన వెలుగులు నింపే దీపాల పండుగ దీపావళి" అని మంత్రి పేర్కొన్నారు. దీపావళి ప్రజల జీవితాల్లో నూతన వెలుగులు నింపాలనీ, లక్ష్మీదేవి కృపాకటాక్షాలతో ప్రతి ఇల్లు సకల శుభాలు, పాడి పంటలు, సిరి సంపదలతో, ఆయురారోగ్యాలతో వెల్లివిరియాలనీ ఆకాంంచారు. పిల్లలు, పెద్దలు పటాకులు కాల్చేటప్పుడు ప్రభుత్వం సూచించిన జాగ్రత్తలు పాటిస్తూ..దీపావళి పండుగ అత్యంత ఉత్సాహంగా జరుపుకోవాలని సూచించారు.రాక్షస సంహారంతో చెడు పై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా జరుపుకునే దీపావళి పండుగ పురస్కరించుకుని మరొక్కమారు ప్రజలకు మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.

# బీసీలు ఇదే ఉద్యమ స్ఫూర్తిని కొనసాగించాలి

బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు అయితగోని జనార్దన్ గౌడ్



**నల్లగొండ, ప్రభాతవార్త, అక్టోబరు 19 :** బీసీలు రిజర్వేషన్ల సాధన కోసం ఇదే ఉద్యమ స్ఫూర్తిని కొనసాగించాలని బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు అయితగోని జనార్దన్ గౌడ్ పిలుపునిచ్చారు. బీసీ విద్యార్థి సంఘం జిల్లా కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. శనివారం జరిగిన బీసీ బంద్ ని విజయవంతం చేసిన ఉమ్మడి నల్లగొండ జిల్లా ప్రజలందరికీ అన్ని రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలకు అడ్వకేట్ల జేఏసీకి ,వాణిజ్య వ్యాపారస్తులు విద్యాసంస్థల యజమానులు స్వచ్ఛందంగా బందులో పాల్గొని బీసీల పోరాటం న్యాయమైనదని భావించి ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా బీసీ బందును విజయవంతం చేసినందుకు అందరికీ బీసీ సమాజం తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రాబోయే రోజుల్లో మా ఉద్యమానికి ఇదే స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ మద్దతు ఇచ్చి బీసీలకు రావాల్సినటువంటి న్యాయమైన రిజర్వేషన్లని వచ్చే విధంగా అందరు కృషి చేయాలని కోరుతున్నాము బీసీల మీద నిజమైన ప్రేమ ఉంటే వారికి రావలసినటువంటి న్యాయమైన రిజర్వేషన్ల కొరకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు షెడ్యూల్ తొమ్మిదిలో చేర్చి రాజ్యాంగ సవరణ చేసి బీసీలకు ఎలాంటి న్యాయపరమైన చిక్కులు రాకుండా వారికి రావలసినటువంటి జనాభా తమాషా ప్రకారం రిజర్వేషన్లు వచ్చేందుకు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో బిసి యువజన సంఘం ప్రధాన కార్యదర్శి కట్టెకోలు దీపేందర్ ,రాజ్యాధికార సమితి జిల్లా అధ్యక్షుడు కర్నాటి యాదగిరి ,బీసీ సంక్షేమ సంఘం నాయకుడు అనంతు నాగరాజుగౌడ్ విద్యార్థి సంఘం నాయకులు రవి కుమార్ యాదవ్ ,కన్నబోయిన రాజు యాదవ్, ముత్తినేని శ్రీకాంత్ వర్మ ,కారింగ్ మహేందర్ ,పరశురాములు ,పరమేష్ ,విజయ్ ,నరసింహ చారి ,తదితరులు పాల్గొన్నారు.




# రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి

*బీబీనగర్, అక్టోబర్ 19 ప్రభాతవార్త:*

రైతులు ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. మండలంలోని బ్రాహ్మణపల్లి, చిన్న రావులపల్లి గ్రామాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అందించే గిట్టుబాటు ధరను పొందేందుకు ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోని రైతులు తమ ధాన్యాన్ని విక్రయించాలని అన్నారు. ప్రభుత్వం అందించే గిట్టుబాటు ధరతో పాటు సన్నధాన్యానికి రైతులు బోనస్ కూడా పొందవచ్చు అని అన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ శ్యాంసుందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ మెట్టు శ్రీనివాసరెడ్డి, వైస్ చైర్మన్ గడ్డం బాలకృష్ణ గౌడ్, మండల పార్టీ అధ్యక్షులు సురకంటి సత్తిరెడ్డి, నాయకులు గడ్డం బాల్



రెడ్డి, కొలను సత్యమని శ్రీనివాసరెడ్డి, గూడూరు మహిపాల్ రెడ్డి, గోరుకంటి బాలచందర్, దండెం ప్రభాకర్, పంజాల శ్రీనివాస్ గౌడ్, మంగ అశోక్, ఎండి. మోహిన్, సురకంటి ధనపాల్ రెడ్డి, మహిపాల్ రెడ్డి, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఏ ఎన్ ఎం సుజాత కుటుంబానికి ప్రభుత్వం 50 లక్షలు ఇవ్వాలి

:కల్లూరి మల్లేశం సిఐటియు జిల్లా కార్యదర్శి

*రామన్నపేట, అక్టోబర్ 19 ప్రభాతవా*



విధులు నిర్వహిస్తూ రోడ్ ప్రమాదంలో మరణించిన ఏ. ఎన్ .ఎం సుజాత కుటుంబానికి ప్రభుత్వం 50 లక్షల రూపాయల ఎక్స్ గ్రేసియా ఇవ్వాలని సి.ఐ.టియు జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.రోడ్డు ప్రమాదంలో మరణించిన సుజాత శవానికి రామన్నపేట ఏరియా ఆసుపత్రిలో పోస్ట్ మార్టం అనంతరం సుజాత శవంతో ఆదివారం సంఘం ఆధ్వర్యంలో ప్రధాన రహదారిపై రాస్తారోకో నిర్వహించారు.ట్రాఫిక్ జామ్ కావడం తో పోలీస్ లకు ,రాస్తారోకో చేస్తున్న సి.ఐ.టియు కార్యకర్తలకు, ఏ.ఎన్.ఎం లకు వాగ్వాదం జరిగింది. ప్రమాదంలో మరణించిన సుజాత కుటుంబాన్నీ ఆదుకోవాలని ప్ల కార్డ్స పట్టుకొని ఏ ఎన్ ఎం లు నినాదాలు చేశారు .ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం, మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి పుష్ప లత మాట్లాడుతూ ఈనెల 18న వర్కట్ పల్లి లో విధులు ముగించుకొని తిరుగు ప్రయాణంలో ఆక్సిడెంట్ జరగడంతో ఏఎన్ఎం సుజాత మృతి చెందినా కనీసం నేటికి జిల్లా వైద్యాధికారి పరమర్శించకపోగా కుటుంబానికి ఏ విధమైన సహకారం కూడా ప్రభుత్వం నుండి ప్రకటించలేదని వెంటనే ప్రకటించాలని డిమాండ్ చేశారు.కరోనా సమయంలో ప్రతి వైద్య సిబ్బంది కి 50 లక్షల ప్రమాద బీమా సౌకర్యం కేంద్ర ప్రభుత్వం అందిస్తామని ప్రకటించిందని, కానీ నేటికి ఎక్కడ అమలుకు నోచుకోలేదని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.సుజాత ప్రమాదంలో మరణించడం వల్ల తన ఇద్దరు చిన్న పిల్లలు ,కుటుంబం దిక్కుతోచని స్థితిలో పడిందని అవేదన వ్యక్తం చేశారు.వైద్య సిబ్బందికి ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. అనంతరంపోలీస్ లు జోక్యం చేసుకొని జిల్లా వైద్యాధికారి తో ఫోన్ లో సంప్రదించగా. రెండు రోజులలో కలెక్టర్ కు రిపోర్ట్ చేస్తామని, బాధిత కుటుంబాన్నీ ఆదుకునేలా ప్రయత్నం చేస్తామని ఫోన్ లో హామీ ఇవ్వడంతో రాస్తారోకో విరమించారు..ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గొరిగే సోములు, జిల్లా సహాయ కార్యదర్శి తుర్కపల్లి సురేందర్,నాయకులు కందుల హన్మంతు,అప్పం సురేందర్, జనపాల రాములు, గాదె నరేందర్,మీనా, సుమతి,విజయ లక్షి ్మ, రత్నభాయ్, నాగలక్షి ్మ, సునంద తదితరులు పాల్గొన్నారు.

# కుమ్మర సంఘం జిల్లా కార్యవర్గానికి నియామక పత్రాలు అందజేత

రాజకీయంగా ఎదుగుతేనే అభివృద్ధి సాధ్యం

రాష్ట్ర అధ్యక్షులు నడికుడి జయంతి రావు

*భువనగిరి రూరల్ అక్టోబర్ 19 ప్రభాతవార్త*

:కుమ్మరులు అన్ని రంగాలలో ఎదుగుతేనే అభివృద్ధి సాధ్యమవుతుందని తెలంగాణ రాష్ట్ర కుమ్మర సంఘం అధ్యక్షులు నడికుడి జయంతి రావు అన్నారు. ఆదివారం పట్టణంలోని ఎస్ ఎల్ ఎన్ ఎస్ ఫంక్షన్ హాల్ లో యాదాద్రి భువనగిరి జిల్లా కుమ్మరి సంఘం నూతన కమిటీ కి నియామాకపు పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో అవకాశం ఉన్నచోట తప్పనిసరిగా పోటీలో నిలవాలని సూచించారు. కుమ్మరి హక్కుల సాధన కోసం రాబోవు రోజులలో కార్యచరణ సిద్ధం చేస్తామని తెలిపారు. నియామక పత్రాలు అందుకున్న వారిలో జిల్లా అధ్యక్షులు ఒరుగంటి గోపాల్, ప్రధాన కార్యదర్శి దరిపెల్లి ప్రవీణ్, కోశాధికారి తాడూరు ఆంజనేయులు,అసోసియేట్ అధ్యక్షులు తాడూరి వెంకటేశం, వృత్తిదారుల విభాగం జిల్లా అధ్యక్షులు చిన్నగారి కృష్ణ, ఉద్యోగ విభాగం అధ్యక్షులు తాడూరి సత్యం,లీగల్ సేల్ విభాగం అధ్యక్షులు



తాడూరి బాల మల్లేష్, రాజకీయ విభాగం అధ్యక్షులు మార్పాకుల బిక్షపతి, జీవిలికపల్లి వెంకట్ లతో పాటుజిల్లా ఉపాధ్యక్షులు, కార్యదర్శులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రాజకీయ విభాగ అధ్యక్షులు రాచకొండ కృష్ణయ్య,వృత్తిదారుల విభాగం అధ్యక్షులు గుండాల గోవర్ధన్, యువత విభాగం అధ్యక్షులు ఏరుకొండ శ్రీనివాస్, విద్యార్థి విభాగం అధ్యక్షులు కుమ్మంబటి సత్యనారాయణ,రాష్ట్ర ప్రచార కార్యదర్శి ఎగిరిశెట్టి వీరయ్య, రాష్ట్ర కార్యదర్శి జిల్లాల శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో మరణించిన హోంగార్డు ఉపేంద్ర చారి కి ఘనంగా నివాళులు

*రామన్నపేట, అక్టోబర్ 19 ప్రభాతవార్త*

మండల కేంద్రంలో విధి నిర్వహణలో భాగంగా వాహనాల తనికి చేస్తుండగా ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన మండలంలోని సిరిపురం గ్రామానికి చెందిన హోంగార్డు కూరెళ్ల ఉపేంద్ర చారి కి సిపిఎం నాయకులు ఘనంగా నివాళులర్పించారు. ఆదివారం దివంగత హోంగార్డు ఉపేంద్ర చారి దశదినకర్మ కార్యక్రమంలో పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో సిపిఎం జిల్లా నాయకులు మేక అశోక్ రెడ్డి శాఖ కార్యదర్శి అంబటి మల్లారెడ్డి పాల్గొని బాధిత కుటుంబానికి సంతాపం తెలిపారు. వారి వెంట ఉపేంద్ర చారి తండ్రి శంకరాచారి, సోదరుడు సదానంద చారి, కూరెళ్ళ కుమార్, పున్న దత్తాత్రేయ, రాపోలు ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు



# వ్యవసాయ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నరసింహా

*భువనగిరి రూరల్ అక్టోబర్ 19 ప్రభాతవార్త*



వ్యవసాయ కార్మికుల సమస్యల పరిష్కారానికి జిల్లా కేంద్రంలోని సుందరయ్య భవనంలో 24న నిర్వహిస్తున్న తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీకి రైతు కార్మికులు స్వచ్ఛందంగా పాల్గొనాలని జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ్మా పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే పేదలు సాగు చేసుకుంటున్న ప్రభుత్వ భూములకు పట్టాలిస్తామని చెప్పి అధికారంలోకి వచ్చి రెండు ఏండ్లు గడుస్తున్నా అమలు చేయడం లేదని, జిల్లాలో ఆరు మండలాల్లో కొనసాగుతున్న భూ పంపిణీ నిషేధం తొలగిస్తామని చెప్పి నేటికీ తొలగించలేదని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా భూ సమస్యలు ప్రధానంగా ఉన్నాయని 2013 భూ సేకరణ చట్టం ప్రకారం భూములు కోల్పోతున్న రైతాంగంతో పాటు భూమి మీద ఆధారపడి జీవిస్తున్న వ్యవసాయ కూలీలకు నష్టపరిహారం ఇవ్వాలని ఉన్నప్పటికీ వాటిని అమలు చేయడం లేదని అన్నారు.పై సమస్యలపై చర్చించి ఉద్యమ పోరాట కర్తవ్యాలను రూపొందిస్తామని ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ వెంకట్రాములు హాజరవుతున్న సందర్భంగా రైతాంగ సమస్యలపై ఉద్యమ కార్యాచరణ ప్రకటించాలని అన్నారు.

# ఘనంగా ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాలు

*భువనగిరి రూరల్ అక్టోబర్ 19 ప్రభాతవార్త*



:రాష్ట్రీయ స్వయం సేవ సంగ్ స్థాపించి 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్నందున్న సందర్భంగా శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఆదివారం భువనగిరి మండలం అనంతారం గ్రామంలో స్వయం సేవకులు ఘనవేష్ ధరించి గ్రామ వీధులలో పద సంచలన్ కార్యక్రమం నిర్వహించారు. దారిలో ధర్మ ధ్వజానికి స్వాగతం పలుకుతూ గ్రామ మహిళలు యువకులు పువ్వులు వేస్తూ స్వాగతించారు.

# ఒడిబియ్యం ప్రసాద వితరణ



*చౌటుప్పల్ అక్టోబర్ 19 ప్రభాతవా*

చౌటుప్పల్ లోని శ్రీ శివభక్త మార్కండేయ స్వామి దేవస్థానం శ్రీ దుర్గా ఉత్సవ కమిటీ 36వ వార్షికోత్సవ వేడుకల సందర్భంగా పోసిన అమ్మవారి ఒడిబియ్యం ప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. వేడుకల్లో దుర్గా ఉత్సవ కమిటీ అధ్యక్షులు గోశిక వినయ్ కుమార్, దేవస్థాన కమిటీ అధ్యక్షులు గోశిక నరసింహా, ధర్మకర్తలు బడుగు లక్ష ్మయ్య, బడుగు శ్రీరాములు, చిక్క నరసింహా, వనం ధనంజయ, గుర్రం వెంకటేశం, గుర్రం నరసింహా, నోముల రఘునాథ్ , బడుగు జయప్రకాష్, గోశిక బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలి

మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి

*మిర్యాలగూడ. అక్టోబర్ 19 ప్రభాతవార్త*

రాష్ట్రంలో ప్రజలు ఎదుర్కొంటున్న ప్రజా సమస్యల పరిష్కారం కోసం పాలకులు పనిచేయాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. ఆదివారం స్థానిక సిపిఎం కార్యాలయంలో నియోజకవర్గ స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న పాలకులు ఒకరిపై మరొకరు విమర్శలు చేసుకోవడం సరైంది కాదని, మంత్రులు ఎమ్మెల్యేలు ప్రజాసేవలో మరిచిపోయి తిట్ల పురాణం ఆరోపణలు చేసుకోవడం శోచనీయమన్నారు. రాష్ట్ర అభివృద్ధి కోసం కృషి చేయాల్సిన పాలకులు వాటిని విస్మరించడం సిగ్గు చేటన్నారు. రాష్ట్రంలో పేద వర్గాలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, పేదలందరికీ ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలుచేసి చిత్తశుద్ధిని నిరూపించుకోవాలన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు కార్యకర్తలు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. గ్రామస్థాయిలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కారం కోసం



ఉద్యమాలు చేసి అధికారులపై ఒత్తిడి తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, వన్ టౌన్ కార్యదర్శి డాక్టర్ మల్లు గౌతమ్ రెడ్డి, ఆయా మండలాల కార్యదర్శులు శశిధర్ రెడ్డి, వినోద నాయక్, రొండి శ్రీనివాస్, జటంగి సైదులు, జిల్లా కమిటీ సభ్యులు రాగిరెడ్డి మంగారెడ్డి, పరశురాములు, పోలే పోయిన వరలక్ష్మి, అయూబ్, నాయకులు తిరుపతి రామ్మూర్తి, ఎండి అంజద్ తదితరులు పాల్గొన్నారు.





## పారిశుద్ధ్య కార్మికులకు నూతన దుస్తులు అందజేత

శ్రీనివాస్ యాదవ్

*మిర్యాలగూడ. అక్టోబర్ 19*



ప్రభాతవార్త దీపావళి పండుగ సందర్భంగా పట్టణం లోని బాపూజీ నగర్ 7, 21 వ వార్డుల పరిధిలో పని చేస్తున్న మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులకు ఆదివారం బీ ఆర్ ఎస్ పార్టీ పట్టణ అధికార ప్రతినిధి పిన్ని బోయిన శ్రీనివాస్ యాదవ్ దంపతులు నూతన దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పారిశుద్ధ్య కార్మికుల సేవలు వెల కట్టలేనివని అన్నారు. ప్రజారోగ్యం కాపాడుతున్న వారి కుటుంబాలలో దీపావళి కాంతులు వేద జల్లాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో వార్డు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉద్యమకారునికి నివాళులు అర్పించించిన జిల్లా బిఆర్ యస్ నాయకులు


*జాజిరెడ్డిగూడెం అక్టోబర్19(ప్రభాత వార్త)*



జాజి రెడ్డి గూడెం మండలం కోదూరు గ్రామానికి చెందిన తెలంగాణ ఉద్యమకారుడు బొర్ర వెంకన్న గారి తండ్రి బొర్ర సైదులు దశ దిన ఖర్మకి జిల్లా బిఆర్ యస్ నాయకులు మాజీ జడ్పీటీసీ దావుల వీరప్రసాద్ హాజరై వారి చిత్ర పటానికి పూల మాలలతో నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ యస్ నాయకులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు

## పి ఆర్ టి యు టి ఎస్ మండల మహిళా కార్యదర్శిగా రామసాని వనజ

*పెన్ పహాడ్, అక్టోబర్ 19 ( ప్రభాతవార్త )*



పెన్ పహాడ్ మండల పి ఆర్ టి యు టి ఎస్ మహిళా కార్యదర్శిగా రామసాని వనజ ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన జిల్లా అధ్యక్షులు తంగెళ్ల జితేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి తీగల నరేష్ మరియు నా ఎన్నికకు సహకరించిన పి ఆర్ టి యు టి ఎస్ మండల అధ్యక్షులు సంధ్యాల వినోద్ కుమార్, ప్రధాన కార్యదర్శి నల్ల శ్రీనివాసులు కు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు కందుకూరి శివ శంకర్, నెమ్మని వెంకటేశ్వర్లు, తన్నీరు ప్రమీల,యరగాని లింగయ్య, మహమ్మద్ జమాల్ షరీఫ్, కొనుగంటి గవాస్కర్ రెడ్డి, రాచూరి కృష్ణయ్య, ఎర్రం శెట్టి రవీందర్ బాబు, కొచ్చర్ల ప్రభాకర్, బొమ్మిడి కృష్ణయ్య, అల్లాడి సత్యనారాయణ, సంద సైదిరెడ్డి, వేమూరి జానకిరామ్, వీరబోయిన నాగయ్య, ఎడవల్లి శ్రీధర్ రెడ్డి, పిన్నని నవీన్, బొజ్జ శోభన్ బాబు, మేడారపు శైలజ, బైరెడ్డి భద్రారెడ్డి, దార నాగయ్య, మన్నె రామిరెడ్డి తదితరులు శుభాకాంక్షలు తెలిపారు.

## ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

*మిర్యాలగూడ. అక్టోబర్ 19 ప్రభాతవార్త*



జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని సంస్థ ప్రతినిధులు పాదూరు రమణారెడ్డి, సత్యనారాయణరావు, కృష్ణమూర్తి లు కోరారు. ఆదివారం పట్టణం లోని నవజ్యోతి పాఠశాలలో ఫిట్స్, పక్షవాతము, బిపి, షుగర్ వ్యాధి గ్రస్తులకు కు న్యూరో ఫిజీషియన్ డాక్టర్ గోపాలం శివన్నారాయణ వైద్య పరీక్షలు చేయగా దాతలు కోల ప్రకృత్ దివ్యశ్రీ లు ఉచిత మందులు పంపిణీచేశారు. ఈ కార్యక్రమంలో ప్రశాంతి. వేదశ్రీ, శోభ, నసీమా, శ్రీనివాస్, శ్రీనివాస రెడ్డి, కృష్ణారావు, అమరయ్య, కోటి రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు తెలిపిన ఎస్సై కాస్తాల గోపికృష్ణ

*పెన్ పహాడ్, అక్టోబర్ 19 ( ప్రభాతవార్త )*



దీపావళి పండుగ వెలుగుల పండుగగా అందరికీ ఆనందం కలిగినప్పటికీ, అంతే సురక్షితంగా జరుపుకోవాలని, భద్రతను మరిచిపోవద్దని పెన్ పహాడ్ ఎస్ఐ కాస్తాల గోపికృష్ణ సూచించారు. ఆదివారం వార్త విలేకరితో మాట్లాడుతూ పటాకులు కాల్చేటప్పుడు జాగ్రత్తలు తప్పనిసరి అని,పిల్లలను పెద్దవారు పర్యవేక్షించాలని తెలిపారు.సింథటిక్ దుస్తులు కాకుండా కాటన్ దుస్తులు ధరించాలన్నారు.నగం కాలిన టపాసులను తాకరాదని,టపాసులు ఖాళీ ప్రదేశంలోనే కాల్చాలని సూచించారు.ప్రతి ఇంట్లో నీటి బకెట్ లేదా అగ్నిమాపక పరికరం సిద్ధంగా ఉంచితే మంచిదని చెప్పారు.జాగ్రత్తలు పాటిస్తే దీపావళి మరింత సురక్షితంగా,ఆనందంగా ఉంటుందని ఎస్ఐ తెలిపారు.

## నూతన గృహ ప్రవేశానికి హాజరైన మాజీ జడ్పీటీసీ దావుల వీరప్రసాద్



*జాజిరెడ్డిగూడెం అక్టోబర్19(ప్రభాత వార్త )*

అర్వపల్లి మండల కేంద్రంలోని సీనియర్ వైద్యులు జిల్లా కిరణ్ కుమార్ వెన్నెల దంపతుల నూతన గృహ ప్రవేశానికి బి ఆర్ యస్ జిల్లా నాయకులు దావుల వీర ప్రసాద్ యాదవ్ హాజరై కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా కిషోర్, పులిచర్ల ప్రభు,వట్టే వెంకన్న,తాడూరి యాదగిరి కుటుంబ సభ్యులు మరియు ముఖ్య కార్యకర్తలు, ఆత్మీయులు పాల్గొన్నారు

## సూర్యభగవానునికి సూర్యాపేట మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రత్యేక పూజలు

*జాజిరెడ్డిగూడెం అక్టోబర్ 19(ప్రభాత వార్త)*

ఓం నమో భగవతే సూర్యయనమః అకండ జ్యోతి స్వరూప శ్రీ సూర్యనారాయణ స్వామి క్షేత్రం ఈరోజు సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి అర్వపల్లి మాజీ సర్పంచ్ భైరబోయిన రామలింగయ్య సూర్యపేట జిల్లా కాంగ్రెస్ నాయకులు స్వామివారిని దర్శించుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో క్షేత్ర వ్యవస్థాపకుడు కాకులారపు రజిత జనార్దన్ గణపురం నరేష్ ఇంద్రారెడ్డి లక్ష్మయ్య అర్చకులు భీం పాండే అంకిత్పాండే పాల్గొనడం జరిగింది



## కృత్రిమ కాళ్లు ఉచిత పంపిణీ శిబిరంను సద్వినియోగం చేసుకోండి

పోలోజు శ్రీనివాస చారి

*చౌటుప్పల్, అక్టోబర్ 19 ప్రభాతవా*



లయన్స్ ఇంటర్నేషనల్, తెలంగాణ అమెరికా తెలుగు సంఘం సంయుక్త ఆధ్వర్యంలో ఈ నెల 26న హయత్ నగర్ లో ఉచిత కృత్రిమ కాళ్ల పంపిణీ కొరకు స్క్రీనింగ్ క్యాంపు నిర్వహించ ఉన్నారని లయన్స్ జోన్ చైర్ పర్సన్ పోలోజు శ్రీనివాసాచారి తెలిపారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కృత్రిమ కాళ్ల అవసర మైన వారు ఈ శిబిరంలో పాల్గొనాలని ఆయన కోరారు. కృత్రిమ కాళ్లు అవసరమైన వారు ప్రోగ్రాం అండ్ డిస్ట్రిక్ కో ఆర్డినేటర్ రవీంద్రరావు బాచుపల్లి, ఫోన్: 9848344767, గ్రేటర్ క్లబ్ అధ్యక్షుడు పూస లింగయ్య ఫోన్: 9848299554, ప్రోగ్రాం సంయుక్త కోఆర్డినేటర్ పరమేష్, ఫోన్: 9866549227 లను సంప్రదించి పూర్తి వివరాలు తెలుసుకుని ముందుగా పేర్లు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని శ్రీనివాసాచారి కోరారు.

## మానవత్వాన్ని చాటుకున్న ప్రభుత్వం వైద్యుడు

..సత్తుపల్లి అక్టోబర్ 13 ప్రభాతవార్త వైద్య నారాయణో హరి.. వైద్యుడు దేవుడు తో సమానం అంటారు నిజమే అది నిరూపించాడు గంగారం ప్రాథమిక వైద్యాధికారి డాక్టర్ అవినాష్. వివరాల్లోకి వెళితే మండల పరిధిలోని తుంబూరు గ్రామానికి చెందిన రాంబాబు అనే వ్యక్తి చికిత్స నిమిత్తం హాస్పిటల్ కి రాగా అతనికి ప్లేట్ లైట్స్ తక్కువగా ఉండటంతో డాక్టర్ అవినాష్ ఖమ్మం ప్రధానాస్పత్రికి వెళ్లి చికిత్స చేయించుకోవాలని సలహా ఇచ్చారు.

# గీత పని వారలకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

హుజూర్ నగర్ టౌన్, అక్టోబర్ 19, ప్రభాతవార్త

:గీత పనివారులను అన్ ఆర్గనైజ్ వర్కర్లుగా గుర్తించడం తోపాటు ప్రత్యేక సంక్షేమ బోర్డును ఏర్పా టు చేసి వారిని ఆదుకోవాలని గీత పనివారల సంఘం జిల్లా సహాయ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు, పట్టణ అధ్యక్షుడు వల్లపుదాసు కృష్ణ గౌడ్ అన్నారు. గీత పనివారాల సంఘం 68 వ వ్యవస్థాపక దినోత్సవం సంద ర్భంగా ఆదివారం పట్టణంలోని మార్కెట్ బజార్లో సంఘం జెండాను సీనియర్ నాయకుడు బెల్లం కొండ



వెంకటేశ్వర్లు ఆవిష్కరిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి గీత కార్మికుడి కి భీమా, ఆరోగ్య ప్రయోజనాలు అందించే లా ప్రభుత్వం చర్యలు తీసుకోవా లన్నారు. గీత కార్మికు ల కుటుంబాలకు ప్రభుత్వ అమ లు చేస్తు న్న అభివృద్ధి సంక్షేమ పథకాలలో ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని డిమాండ్ చేశారు. గీత పనివార్ల సంక్షేమం కోసం రాజీ లేని పోరా టాలకు సంఘం ఉద్యమిస్తుందన్నారు ఈ కార్య క్రమంలో నాయకులు దొంతగాని సత్యనారాయణ, సోమగాని కృష్ణ, బాలెబోయిన సత్యనారా యణ,కోల మట్టయ్య, చెన్నగాని సైదులు, బత్తిని శీను, దొంతగాని వెంకటేశ్వర్లు, బత్తిని మల్లయ్య, ప్రసాద్, శంభు లింగం తదితరు లు పాల్గొన్నారు.

# ఘనంగాభగవాన్ ధన్వంతరి జయంతి

నేరేడుచర్ల అక్టోబర్ 19 ప్రభాతవార్త

నేరేడుచర్ల లో ఆదివారంనాయి బ్రాహ్మణుల ఆధ్వర్యంలో ధన్వంతరి జయంతిని ఘనంగా నిర్వహించి పండ్లు పంపిణీ చేశారు, ఈ సందర్భంగా పలువురునాయి బ్రాహ్మణులు మాట్లాడుతూనాయి బ్రాహ్మణ కులదేవ మూల పురుషుడు భగవాన్ ధన్వంతరి నాయి బ్రాహ్మణ యొక్క భారతదేశంలో మొట్టమొదటి ఆయుర్వేదిక దైవం వైద్య నారాయణ గా భారత దేశ ప్రజలుకు వైద్య అందించిందని, ఆయుర్వేదిక పేరుపొందిని నాయి బ్రాహ్మణుడు మొదటి సర్జన్ గా పేరు పొందినాడని ఆధునిక యుగంలో ప్రజల యొక్క ఆరోగ్యానికి మూల ఆయుర్వేదిక్ ని ప్రజలకు పరిచయం చేసిన ఘనత కూడా నాయి బ్రాహ్మణులదె నని పేర్కొన్నారు,ఆధునిక యుగంలో ఇప్పుడున్న



యుగం లో మానవులకు వైద్యాన్ని అందించడం, నాయి బ్రాహ్మణులు దేవాలయాల్లో శుభకార్యాలు ముందుండి నిర్వహించడం మంగళ వాయిద్యాలు వాయించడం, సమాజంలో వైద్య విధానానికి ముందుటనే నాయి బ్రాహ్మణులు ఆయుర్వేదికంగా మూలపురుషులుగా భారతదేశానికి వైద్యాన్ని భగవాన్ ధన్వంతరి అందించారని తెలిపారుఈ కార్యక్రమంలొనాయి బ్రాహ్మణ పట్టణ అధ్యక్షుడుకాపర్తి శ్రీను ప్రధాన కార్యదర్శి జంపాల శ్రవణ్ ,గౌరవ అధ్యక్షులు మెగరాల సత్యనారాయణ ఉపాధ్యక్షులు కేతవరపు రాంప్రసాద్, తిరుమలగిరి నాగయ్య, కోశాధికారి దేవులపల్లి కార్తీక్ కార్యదర్శులు సమ్మెట వెంకన్న మొగరాల ఉదయ్, మిడిసిన మెట్ల ,రాజు నాయి బ్రాహ్మణ నాయకులు నాగవెల్లి ఉపేందర్, మొగరాల వాసు జంపాల వెంకన్న హుజూర్నగర్ నియోజకవర్గ యూత్ లీడర్ మిడిసిన మెట్ల సతీష్ , నాగబెల్లి ఉపేందర్, చిట్యాల శ్రీను పేరూరి సైదులు రాచమల్ల కృష్ణ పయ్యావుల వెంకన్న, వీరబాబు, సుందర్ మణిబాబు నాగరాజు తదితరులు పాల్గొన్నారు

## హిందూ జాతీయ వాద పునాదుల పై ఆవిర్భవించింది ఆర్ఎస్ఎస్



హుజూర్ నగర్ టౌన్, అక్టోబర్ 19, ప్రభాతవార్త :

హిందూ జాతీయ వాద పునా దుల పై ఆవిర్భవించిన సంస్థ ఆర్ఎస్ఎస్ అని మానవ వికాస వేదిక రాష్ట్ర అధ్యక్షులు బి సాంబ శివరావు అన్నారు. ఆదివారం హుజూర్ నగర్ పట్టణంలోని ప్రజా భవన్ టౌన్ హాల్లో మానవ వికాస వేదిక సూర్యాపేట జిల్లా శాఖ ఆధ్వ ర్యంలో నిర్వహించిన మానవ వాద అధ్యయన తరగ తులలో భాగంగా హిందూ జాతీయ వాదం ఆర్ఎస్ఎస్ అనే అంశంపై ఆయన మాట్లా డుతూ భారతదేశానికి స్వాతం త్రం తేవడమే కాకుండా హిందూ ముస్లింల ఐక్యత కోసం కృషి చేసిన జాతిపిత గాంధీని హత మార్చిన హిందూ జాతీయ వాది నాధూరం గాడ్సే ఆర్ఎస్ ఎస్ సభ్యుడే అన్న విషయం దేశ ప్రజలందరికీ తెలుసు అన్నారు. దేశంలో మరోసారి సనాతన ధర్మం పేరిట దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బిఆర్ గవాయి పై న్యాయ వాది దాడి చేయడం తీవ్ర జాతీయవాద భావజాలానికి నిదర్శనం అన్నా రు. కేంద్రంలోని బిజెపి పాలనలో హిందూ అతి తీవ్ర జాతీయవాద శక్తులు రెచ్చిపో తున్నాయటానికి ఇంతక న్నా నిదర్శనం మరొకటి అవసరం లేదు అన్నారు. మానవ వికాస వేదిక రాష్ట్ర ప్రధాన పివి దుర్గాప్రసాద్ జీవం పరిణామం అనే అంశంపై మాట్లాడగా, మత సంస్కృతి మానవ వాదం అనే అంశంపై రాష్ట్ర అధ్యక్షులు తుమ్మ భాస్కర్ ప్రసంగించారు. అలాగే భారత రాజ్యాంగం విలు వల పరిరక్షణ అనే అంశంపై డి హనుమంత రావు మాట్లాడారు. ఈ శిక్షణా తరగతుల కార్యక్ర మంలో మాన వికాస వేదిక జిల్లా అధ్యక్షులు



పుట్టపాక అంజయ్య, జిల్లా ప్రధా న కార్యదర్శి గూడా నరసింహా రా వు, జిల్లా కమిటీ సభ్యులు జక్కు ల వెంకటేశ్వర్లు, కంభంపాటి అంజయ్య, కడారు సైదులు, శివ రామయ్య తదితర నాయకులు పాల్గొన్నారు.

## అలనాటి మిత్రుల ఆత్మీయ కలయిక



హుజూర్ నగర్ రూరల్, అక్టోబర్19,ప్రభాతవా

మ్తండల పరిధిలోని లింగగిరి గ్రామంలోని ఫార్ బాయిల్డ్ రైస్ మిల్ వద్ద హుజూర్ నగర్ పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 1987 88 విద్యా సంవత్సరం 10వ తరగతి పూర్తి చేసిన విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా వారు అలనాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుని ఆడి, పాడి ఆనంద ఉత్సా లతో జరుపుకున్నారు.అనంతరం క్రికెట్ క్రీడను, సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్ర మంలో పెండ్యాల నాగరాజు, కుక్కడపు కోటేశ్వరరావు, రవీందర్,రాం ప్రసాద్ , విజయ్ శంకర్, రామనరసింహారావు, జానీ పాషా, చందాల శ్రీను, వెంకట్రావు, సులువ యాదగిరి, మిట్టపల్లి శ్రీను, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## హుజూర్ నగర్ వార్త



## బీసీ బంద్ కు సహకరించిన సకల జనులకు ధన్యవాదాలు



నేరేడుచర్ల అక్టోబర్ 19 ప్రభాతవార్త

తెలంగాణ బీసీ జేఏసీ పిలుపుమేరకు నిర్వహించిన రాష్ట్ర బందు కు సహకరించిన వారందరికీ బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాల ధనుంజయ నాయుడు ఆదివారం కృతజ్ఞతలు తెలిపారు, బీసీ బిల్లును షెడ్యూలు తొమ్మిదిలో చేర్చకుండా బీసీలకు ద్రోహం చేసిన బిజెపి పార్టీకి చెందిన రాష్ట్ర మంత్రులు రాజ్యసభ సభ్యులు తక్షణమే నైతిక బాధ్యత వహించి తక్షణమే రాజీనామా చేయాలని కోరారు , త్వరలో జరగబోయే జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లోను బీసీలు తగు రీతిలో బుద్ధి చెపుతారని బిజెపి బిఆర్ఎస్ పార్టీలు అగ్రవర్ణాల వారికి జూబ్లీహిల్స్ లో ఎమ్మెల్యే టికెట్ ఇచ్చారని ఒక్క కాంగ్రెస్ పార్టీ మాత్రమే బీసీలకు టికెట్ ఇచ్చిందని బీసీ అభ్యర్థి ని గెలిపించాలని కోరారు, ఈనెల 18 తేదిన తెలంగాణ బిసి బందులో పాల్గొన్న యావన్మంది ప్రజానీకానికి వ్యాపార వర్గాలకు ఉద్యోగ వర్గానికి ప్రత్యేక ధన్యవాదాలని తెలిపారుఈ కార్యక్రమంలో బీసీ హక్కుల సాధన సమితి జిల్లా గౌరవాధ్యక్షుడు చిలకరాజు శ్రీను, సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కోమట్రాజు వెంకట్, దీకొండ మనోజ్ పాల్గొన్నారు

## కన్నుల పండుగగా శివపార్వతుల కళ్యాణ మహోత్సవము



మేళ్ళచెర్వు అక్టోబర్ 19 ప్రభాత వా

స్థానిక శ్రీ ఇష్ట కామేశ్వరి సమేత శ్రీ స్వయంభు శంభులింగేశ్వర స్వామి వారి ఆలయములో ఆదివారం మాస శివరాత్రి సందర్భంగా శివపార్వతుల కళ్యాణ మహోత్సవ కార్యక్రమాలు కన్నుల పండుగగా జరిగాయి.

గణపతి ఆరాధన పుణ్యాహావచనం, రక్షా భందనం, పట్టు వస్త్రాల సమర్పణ, వివిధ రకాల పూల మాలలతో శివపార్వతులకు అలంకరణ జీలకర్ర బెల్లం, మాంగళ్యధారణ తలంబ్రాలు, గుడి సేవలు, అన్న ప్రసాద వితరణ మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకమలు బిళ్వ అర్చనలు, శత ఘటాభిషేకములు, గోమాతకు ప్రత్యేక పూజలు దైవ నామ స్మరణ భజనలు, మంగళ హారతులు, విశేష అర్చనలు, ఆరధనలు, వైభవంగా జరిగాయి.

ఈ కార్యక్రమాలలో కార్య నిర్వహణాధికారి నాగెళ్ళ శంభి రెడ్డి, చైర్మన్ : చాగంరెడ్డి శంబిరెడ్డి, కొంకపాక శివ విష్ణు వర్ధన శర్మ, శివ ధనుంజయ శర్మ, సాయి మహేష్ శర్మ, కూన్రెడ్డి కొండారెడ్డి, లంకెల నర్సింహా రెడ్డి తో పాటు ధర్మకర్తలు అధిక సంఖ్యలు భక్తులు పాల్గొన్నారు.

# కొనుగోలు కేంద్రంలలోనే ధాన్యం విక్రయించాలి: ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

**రాజాపేట, అక్టోబర్ 19, ప్రభాతవార్త:**



రాజపేట మండల కేంద్రంలోని రేణిగుంట పిఏసిఎస్ ఆధ్వర్యంలో ఆదివారం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ప్రారంభించారు. పిఏసిఎస్ చైర్మన్ చింతలపూరి భాస్కర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రతిఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని, నిబంధనలకు అనుగుణంగా ధాన్యాన్ని కొనుగోలు కేంద్రం వద్దకు తీసుకురావాలని కోరారు. దళారులను నమ్మిదాన్యం విక్రయించవద్దన్నారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ వైస్ చైర్మన్ కాకళ్ల ఉపేందర్, ఆలేరు మార్కెట్ కమిటీ డైరెక్టర్లు సిల్వేరు బాలరాజు గౌడ్, మాడోత్ విఠల్ నాయక్, పిఏసిఎస్ డైరెక్టర్లు జెల్ల బిక్షపతి, మర్ల నాగరాజు, గుంటి కృష్ణ, ధర్మ గోపాల్ రెడ్డి, జెన్నపల్లి ప్రభాకర్ రెడ్డి, ర్యాకల నరసింహులు, కత్తుల అంజిరెడ్డి, మాడోత్ నర్సింగ్, గొల్లపల్లి భాగ్య, మండల నాయకులు, రైతులు, పిఏసిఎస్ సిబ్బంది సెక్రటరీ సిల్వేరు శేఖర్ గౌడ్, మండల రైతులు పాల్గొన్నారు. మండలంలో రాజపేట, బొందుగుల, సోమారం, లక్ష్మక్కపల్లి, కుర్రారం, పాముకుంట, రేణిగుంట సింగారం గ్రామాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభమయ్యాయి. రాజపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నమిల మహేందర్ గౌడ్, పట్టణ అధ్యక్షులు ఐరేని నవీన్ కుమార్, రైతు విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుడిగే పెంటయ్య గౌడ్, గౌటే లక్ష్మణ్, మేడిశెట్టి సురేందర్, రామ్ గళ్ళ శ్రీను, అంకతి రమేష్, నీరటి బాల నరసయ్య, ఆడేపు శ్రీశైలం, దాచేపల్లి రాజు, అంకతి బాలయ్య, ఆలేరు నియోజకవర్గ యువజన విభాగం ఉపాధ్యక్షులు మీడియా ఇన్చార్జి ఇంజ నరేష్ తదితరులున్నారు. కార్యక్రమం సందర్భంగా చైర్మన్ భాస్కర్ రెడ్డి ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యను సత్కరించారు.

## బీసీ సంఘాల ఐక్యతే రిజర్వేషన్ సాధనకు మార్గం

పెరపు రాములు

**ఆలేరు, అక్టోబర్ 19, ప్రభాతవార్త:**



స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలు చేయించేది బీసీ సంఘాల ఐక్యతే అని బీసీ సంక్షేమ సంఘం ఆలేరు నియోజకవర్గ అధ్యక్షుడు పెరపు రాములు అన్నారు. ఆదివారం ఆలేరు పట్టణంలోని ఫ్రెండ్స్ క్లబ్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... ఆలేరు అంటేనే ఉద్యమాల గడ్డ అంటూ, బీసీ రిజర్వేషన్ ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని స్పష్టం చేశారు. రాష్ట్రబంద్‌కు స్పందించిన వ్యాపారస్తులు, ప్రజలు, బీసీసంఘాల నాయకులకు పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. బంద్ విజయవంతం కావడం బీసీ సంఘాల ఐక్యతకు నిదర్శనమని పేర్కొన్నారు. బీసీ సంఘాలు ఒక్కసారిగా గళమెత్తితే, రిజర్వేషన్ల సాధన అసాధ్యం కాదు. ప్రభుత్వం వెంటనే 42 శాతం రిజర్వేషన్ల అమలుకు చర్యలు తీసుకోవాలిఅని పెరపు రాములు డిమాండ్ చేశారు. ఆలేరు మండలంలో పాక్షికంగా బంద్ పాటించిన వ్యాపారవేత్తలకు కూడా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం నాయకులు ఆర్. జనార్ధన్, చెక్క వెంకటేష్, పుట్ట మల్లేష్, పూల నాగయ్య, కె మెడీ ఉప్పలయ్య, కళ్ళేపు ఆడవయ్య, మొరిగాడి చంద్రశేఖర్, పద్మ సుదర్శన్, చిరబోయిన కొమురయ్య, మల్లేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి కేదారి సాయం

**రాజాపేట, అక్టోబర్ 19, ప్రభాతవార్త:**



రాజాపేటలోని కొత్త కాలనీ లో మరణించిన వాసాలమర్రి చంద్రయ్య కుటుంబానికి స్వాతి చికెన్‌సెంటర్ కేదారి 50 కిలోల బియ్యం ఆదివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో మిత్రులు శ్రీను, మహేష్ రాజు, ప్రశాంత్, అవినాష్, ప్రవీణ్ రాజు, చింటూ, కుటుంబసభ్యులు పాల్గొన్నారు.

## కందుల శంకర్ ను పరామర్శించిన నాయకులు



**ఆలేరు, అక్టోబర్ 19, ప్రభాతవార్త:** ఆలేరు మండలం మంతపురి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ సినియిర్ నాయకులు కందుల శంకర్ 42 శాతం బీసీలకు రిజర్వేషన్ పెంపుపై బీసీ బంద్ పిలుపు లో భాగంగా శనివారం బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న క్రమంలో ప్రమాదవశాత్తు కింద పడడంతో స్వల్ప గాయాలకు గురైన సందర్భంగా ఆదివారం ఆలేరు పిఏసిఎస్ చైర్మన్ మొగులగాని మల్లేశం ఆయనను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో పి ఏ సి ఎస్ వైస్ చైర్మన్ చింతకింది చంద్రకళ, డైరెక్టర్ కుళ్ళ సిద్దులు, బీసీ సంక్షేమ సంఘం నియోజకవర్గం అధ్యక్షులు పెరపు రాములు, తదితరులు ఉన్నారు.

## శాస్త్రోక్తంగా సుదర్శన హోమం

**యాదగిరిగుట, అకోబర్ 19, ప్రభాతవార:**



యాదగిరి శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ఆదివారం శాస్త్రోక్తంగా సుదర్శన హోమం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ స్వామివారిని అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించారు. విష్ణువు ధరించిన దివ్య చక్రమైన సుదర్శనుడికి సమర్పించే అత్యంత ప్రభావంతమైన అగ్నికర్మ భక్తులకు దైవికశక్తి సమకూరుతుంది. అని అనర్థాలు తొలగిపోతాయి. అందుకే యాదగిరి దేవస్థానంలో సుదర్శన హోమాన్ని భక్తులు జరిపించుకుంటారు. హోమ ద్రవ్యాలతో దేవాలయ ప్రాంగణం ఆధ్యాత్మిక ప్రపంచ అనుభూతికి లోను తీస్తుంది. దేవస్థాన వేద పండితులు శాస్త్రోక్తంగా, నియమబద్ధంగా, అత్యంత వైభవంగా సుదర్శన హోమం నిర్వహించారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి : పీఏసీసీ చైర్మన్

**ఆలేరు, అక్టోబర్19, ప్రభాతవార్త:**



రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని పి ఏ సి ఎస్ చైర్మన్ మొగులగాని మల్లేశం అన్నారు. ఆదివారం ఆలేరు మండలం మంతపురి గ్రామంలో పి ఏ సి ఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ రైతులు దళారుల చేతిలో మోసపోకుండా నేరుగా ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ధాన్యాన్ని విక్రయించి మద్దతు ధర పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో పీఏసిఎస్ వైస్ చైర్మన్ చింతకింది చంద్రకళ, డైరెక్టర్ కుళ్ళ సిద్దులు, బీసీ సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు పెరపు రాములు, మాజీ సర్పంచ్ కర్రే ఎల్లయ్య, బిట్కూరి సిద్దులు, పెరపు కృష్ణ, చంద్రశేఖర్, సిఈఓ వెంకట్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, రైతులు కుండే బీరయ్య, అంకిరెడ్డి మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## యాదగిరి గుట్ట వార్త

## డిసిసి అధ్యక్ష పదవికి శంకర్ నాయక్ నామినేషన్ దాఖలు

**తుర్కపల్లి, అక్టోబర్ 19 ప్రభాతవార్త:**



యాదాద్రి భువనగిరి జిల్లా డిసిసి అధ్యక్ష పదవికి తుర్కపల్లి మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ధనావత్ శంకర్ నాయక్ ఆదివారం నామినేషన్ దాఖలు చేశారు. జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో ఏఐసీసీ పరిశీలకులు శరత్ రౌత్, సత్తుపల్లి ఎమ్మెల్యే మట్ట నాగరాగమయి, రంగనాథ్ లకు నామినేషన్ పత్రాన్ని అందజేశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 25 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీలో పని చేస్తూ సర్పంచ్ గా, జడ్పిటిసిగా, ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్గా, యాదగిరిగుట్ట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షునిగా, జిల్లా కాంగ్రెస్ ఎస్టీ సెల్ అధ్యక్షుడిగా, ప్రస్తుతం మండల పార్టీ అధ్యక్షునిగా పనిచేస్తున్నానని అన్నారు. తనకు డిసిసి అధ్యక్షునిగా అవకాశం ఇస్తే త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ గెలుపు కోసం కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసి ఉపాధ్యక్షుడు ధనావత్ భాస్కర్ నాయక్, ధ్యాప కృష్ణారెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శి గోల్కొండ యాదగిరి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చాడ భాస్కర్‌రెడ్డి, నాయకులు నూనె ముంతల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

**మోటకొండూర్, అక్టోబర్ 19, ప్రభాతవార్త:**



మోటకొండూర్ ఆలేరు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పి ఎ సి ఎస్ ఆధ్వర్యంలో ఆదివారం మండల పరిధిలోని అమ్మనబోలు గ్రామంలో వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పిఏసిఎస్ చైర్మన్ మల్లేశంగౌడ్ ప్రారంభించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ దళారులకు ధాన్యం అమ్మి మోసపోవద్దని, ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం అమ్మి మద్దతు ధర పొందాలని సూచించారు. ఎ గ్రేడ్ ధాన్యానికి క్వింటాల్‌కు రూ. 2389, బీ గ్రేడ్ ధాన్యానికి క్వింటాల్‌కు రూ. 2369 ప్రభుత్వం మద్దతు ధర ఇస్తుందని, తడిసీన వడ్లు కాకుండా ఎండబెట్టిన ధాన్యాన్ని తీసుకురావాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో డైరెక్టర్ బీస కృష్ణంరాజు, మార్కెట్‌కమిటీ మాజీ వైస్‌చైర్మన్ నాయిని రాంచంద్రారెడ్డి, సెక్రటరీ ఇందూరి వెంకటరెడ్డి, సెంటర్ ఇంచార్జి మహేందర్‌రెడ్డి, రైతులు, నాయకులు, హమాలీలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి పోటీలకు మోడల్ స్కూల్ విద్యార్థులు

**తుర్కపల్లి, అక్టోబర్ 19 ప్రభాతవార్త:**




69 వ స్కూల్ గేమ్స్ వాలీబాల్ సెలక్షన్ యాదాద్రి -భువనగిరి జిల్లాలోని జూనియర్ కళాశాలలో ఈనెల 14 నుండి నిర్వహించారు. అండర్ 19 విభాగంలో తుర్కపల్లి మండలం మోడల్ స్కూల్ విద్యార్థులు ఏ అంజలి ఇంటర్ సెకండియర్ సిఇసి, సౌమ్య ఇంటర్ సెకండ్ ఇయర్ ఎంపీసీ విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు మోడల్ స్కూల్ ఫిజికల్ డైరెక్టర్ రమేష్‌రెడ్డి తెలిపారు. ఈనెల 19,20 తేదీల్లో సంగారెడ్డి జిల్లాలోని సదాశివపేటలో జరుగు వాలీబాల్ టోర్నమెంట్లో పాల్గొంటారని తెలిపారు. మోడల్ స్కూల్ విద్యార్థులు వాలీబాల్ లో రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక కావడం పట్ల ప్రిన్సిపల్ శోభారాణి, ఫిజికల్ డైరెక్టర్ రమేష్ రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయ బృందం అభినందించారు.

# బీసీ బంద్ కు మద్దతు ఇచ్చిన రాజకీయ పార్టీలకుసంఘాల కు ధన్యవాదాలు

*తిరుమలగిరి అక్టోబర్ 19 ప్రభాతవార్త*

బంద్ ఫర్ జస్టిస్ కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో తిరుమలగిరి మండల కేంద్రంలో కృతజ్ఞతా సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు తన్నీరు రామ్ ప్రభు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కులగణన చేసి స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ అసెంబ్లీలో తీర్మానం చేసి ఆ బిల్లును గవర్నర్ కు పంపిస్తే ఆ బిల్లులను ఆమోదముద్ర వేయకుండా నిరక్ష్యంగా ఉంచడం వల హైకోర్టు, రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో నెంబర్ 9ను పరిశీలించి గవర్నర్ ఆమోదముద్ర వేయలేదన్న కారణంతో నాలుగు వారాలు రిజర్వేషన్లపై స్తే విధించడం జరిగిందని అన్నారు. గవర్నర్ రిజర్వేషన్ బిల్లుపై ఆమోదం తెలిపితే స్టే విధించేది కాదని అన్నారు. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం అన్ని రాజకీయ పార్టీలను, ప్రజాసంఘాలను, కుల సంఘాలను, సామాజిక ఉద్యమ సంఘాలను అఖిలపక్షంగా ఏర్పాటుచేసి ప్రధానమంత్రి తో అపాయింట్మెంట్ తీసుకొని ఢిల్లీకి అఖిలపక్షాన్ని తీసుకెళ్లి కేంద్ర ప్రభుత్వం మీద ఒత్తిడి తీసుకొని వస్తే కేంద్ర ప్రభుత్వం ఆ ఒత్తిడికి తలొగ్గి రాజ్యాంగ సవరణ చేసి తొమ్మిదవ షెడ్యూల్లో చేరిస్తే ఆ రిజర్వేషన్లకు చట్టబద్ధత లభిస్తుందని అన్నారు. బీసీ బందును



విజయవంతం చేసిన వివిధ రాజకీయ పార్టీ నాయకులకు, కుల సంఘ నాయకులకు, ప్రజా సంఘ నాయకులకు, సామాజిక ఉద్యమ సంఘ నాయకులకు, విద్యార్థి, యువజన, కార్మిక, కర్షక, రైతు ఉద్యోగ, సంఘాలతో పాటు సకల వృత్తుల కు, విద్యా, వ్యాపార వాణిజ్య సంస్థల యాజమాన్యాలకు పేరుపేరునా బీసీ సంక్షేమ సంఘం నుండి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం సూర్యాపేట జిల్లా కార్యదర్శి వంగరి బ్రహ్మం, చింతకింది సోమనారాయణ, పులిమామిడి బిక్షం, ముద్దంగుల యాదగిరి, చింతకాయల సుధాకర్, దుస్సా రామ్మూర్తి, శీలం ఉపేందర్ గౌడ్, పొదిలి కృష్ణ, గూడూరు వెంకన్న, పులిమాటి వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

# బహుజన రాజ్యాధికార స్ఫూర్తి ప్రదాత మహాత్మ జ్యోతిరావు పూలే

కొత్తగట్టు మల్లయ్య

*తిరుమలగిరి అక్టోబర్ 15 ప్రభాతవార్త.*




శనివారం రోజున తిరుమలగిరి మండల కేంద్రంలో పూలే అంబేద్కర్ చౌరస్తాలో ఏర్పాటుచేసిన మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహ ఆవిష్కరణ సామాజిక తెలంగాణ మహాసభ రాష్ట్ర కన్వీనర్, ఉమ్మడి నల్గొండ జిల్లా ఉద్యమాల ఉపాధ్యాయులు కొత్తగట్టు మల్లయ్య చేత ఘనంగా ఆవిష్కరించడం జరిగింది. విగ్రహావిష్కరణ తర్వాత ఆయన మాట్లాడుతూ బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ లందరూ విద్య ఆర్థిక రాజకీయ రంగాలలో ముందుకు వెళ్లాలని 18 వ శతాబ్దంలోనే కృషిచేసి బడుగు బలహీన వర్గాలకు మరీ ముఖ్యంగా అట్టడుగున వర్గాలకు,మహిళలకు విద్యను అందిస్తేనే వారు చైతన్యవంతమై ఆత్మగౌరవంతో ముందుకెళ్తారని పూలే సతీమణి సావిత్రిబాయి పూలే చదువు నేర్పి భారతదేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలిగా ఆమెను తీర్చిదిద్ది శూద్రులకు, అతిశూద్రులకు చదువును నేర్పే కార్యక్రమాన్ని రూపొందించి అనేక రకాల సంఘ సంస్కరణలు తీసుకొచ్చి ఈరోజు మనం ఇంత చైతన్యం అయ్యేలా మనందరికీ స్ఫూర్తిదాయకంగా నిలిచిన గొప్ప మహోన్నత వ్యక్తి మహాత్మ జ్యోతిరావు పూలే అని అన్నారు. ఆయన ఆశయాలు మనం పునికి పుచ్చుకోవాలని ఆయన వివరించారు ఈ కార్యక్రమంలో సామాజిక ఉద్యమ కారులు, మహిళా నాయకురాలు కొత్తగట్టు లలితమ్మమల్లయ్య బీసీ సంఘం నాయకులు కడెం మల్లయ్య యాదవ్, సామాజిక ఉద్యమ నాయకులు కందుకూరి ప్రవీణ్, చేను శ్రీనివాస్, ఎండి కాసిం, బుసిపాక ఉదయ్ కుమార్, తన్నీరు రాంప్రభూ, మాజీ ఎంపీపీ కొమ్మినేని సతీష్, మాజీ కౌన్సిలర్ ఎల్సోజి నరేష్, రజక సంఘం నాయకులు పులిమామిడి సోమన్న, బిక్షం, వెంకన్న, వడ్డెర సంఘం నాయకులు ముద్దంగుల యాదగిరి, రూపాని వెంకన్న,పద్మశాలి సంఘం నాయకులు చింతకింద మురళి, సోమనారాయణ, తుమ్మ చంద్రమోళి, ఎల్లంల యాదగిరి, బలిజ సంఘం నాయకులు సోమరాజు, వంగరి బ్రహ్మం, గంట యాకూబ్, విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు వై దీన్ దయాల్, ఏమోజు రవీంద్ర చారి, కృష్ణ చారి, మైనార్టీ సంఘం నాయకులు ఎండీ షకీల్ పాషా, రషీద్, గౌడ సంఘం నాయకులు గిలకత్తుల రాము గౌడ్,రామ్మూర్తి గౌడ్, లంబాడి సంఘం నాయకులు ఠాకూర్ నాయక్, భూక్య విజయ నాయక్, కిస్తూ నాయక్, శ్రీను నాయక్, యాదవ సంఘం నాయకులు పయ్యముల వెంకన్న యాదవ్, పనికెర యాదగిరి, కందుకూరి లక్ష్మయ్య, మున్నూరు కాపు సంఘం నాయకులు పసునూరి శ్రీనివాస్, నాయి బ్రాహ్మణ సంఘం నాయకులు జంపాల రాజు, వినయ్, వంగాల దానయ్య తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# మరణించీ నలుగురికి జీవన దానం చేసిన యువకుడు

. అవయవ దానం చేసి మానవత్వం చాటుకున్న తల్లిదండ్రులు

*నార్కట్పల్లి ప్రభాతవార్త అక్టోబర్ 19*

ప్రమాదవశాత్తు మృతి చెందిన యువకుడు నలుగురికి జీవన దానం చేసి మరణంలో నూ మానవత్వం చాటుకున్న సంఘటన ఎందరికో ఆదర్శంగా నిలిచింది. వివరాలలోకి వెళ్ళగా నార్కెట్పల్లి పట్టణానికి చెందిన నడింపల్లి సత్తయ్య హేమలతల కుమారుడు నడింపల్లి శ్రీ హర్ష యాదవ్ అబ్దుల్లాపూర్మెట్ దగ్గర బ్రిలియంట్ కళాశాలలో బీటెక్ చదువుతున్నాడు. ప్రతిరోజు నార్కెట్పల్లి నుండి కళాశాలకు వెళ్లి చదువుకుని తిరిగి ఇంటికి వచ్చేవాడు. కాగా శుక్రవారం రోజులాగే కళాశాలకు వెళ్లి క్లాసులైపోయిన తర్వాత తిరిగినార్కట్పల్లి రావడానికి బస్సు కోసం రోడ్డు దాటుతుండగా అతివేగంగా ఆజాగ్రత్తగా వచ్చిన కారు ఢీకొట్టడంతో తీవ్ర గాయాల పాలైనాడు.వెంటనే స్పందించిన స్థానికులు శ్రీహర్షను దగ్గర్లోని యశోద ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు.రోడ్డు ప్రమాదంలో శ్రీ హర్ష బ్రెయిన్ డెడ్ అయినట్లు వైద్యులు ధృవీకరించారు. అయితే మరణించిన తన కుమారుని అవయవాలను దానం చేసి ఆ తల్లిదండ్రులు మానవత్వాన్ని చాటుకున్నారు. తను చనిపోయినా మరో నలుగురికి జీవన దానం చేస్తున్నందుకు తమ పుత్రుడు నలుగురి రూపంలో బ్రతికే ఉంటాడని విశ్వ సించి ఈ అవయ ావదా నానికి ఒప్పుకున్న తల్లిద ండ్రులు సమాజానికి ఒక ఆదర్శం. పుట్టెడు దుఃఖంలో ఉండి కూడా, కడుపు కోత అనుభవిస్తూ కుమారుని అవయవాలు కిడ్నీ, గుండె, ఇతర ఉపయోగపడే అవయవాలను ఎన్జీవో కు దానం చేశారు.తమ కుమారుని అవయవాల ద్వారా మరొక్కరికి జీవితం అందాలని కోరుకున్నట్లు తెలిపారు,అవయవ దానం ద్వారా తమ కుమారుడు నలుగురికి ఉపయోగపడితే అదే తమకి సంతోషమని అన్నారు. ఇటువంటి చైతన్యం సమాజంలో ప్రతి ఒక్కరు లోని వచ్చి మరణానంతరం అవయవదానం చేయడం వల్ల తమకు సంబంధించిన వారు మరొక రూపంలో మరికొంత కాలం బ్రతికే ఉంటారని అనుకొని ప్రోత్సహించాలని గ్రామస్తులు కోరుకున్నారు.




# నిబంధనలు గాలికి....అమ్మకాలు యథేచ్ఛగా

.దుకాణాల్లో లేని అగ్నిమాపక పరికరాలుకనిపించని బ్రాండెడ్ టపాసులు

(పరకాల ప్రభాత వార్త )

పట్టణంలో బాణసంచా దుకాణాలు ప్రారంభందీపావళి వచ్చిందంటే పెద్దాచిన్నా తేడా లేకుండా బాంబులు కాలుస్తారు. అదే వ్యాపారులకు ఆదాయ వనరుగా మారుతున్నది. వ్యాపారులు దుకాణాల ఏర్పాటుకు అనుమతి తీసుకునే ముందుకు నిబంధనలు పాటిస్తామని చెప్పినా.. ఆ తర్వాత విస్మరించడం పరిపాటిగా మారుతున్నది. మంగళవారం శనివారం పట్టణంలోని ప్రభుత్వజూనియర్ కళాశాల ప్రాంగణంలో వ్యాపారులు బాణాసంచా దుకాణాలు ఏర్పాటు చేశారు. రెండు రోజుల ముందుగానే రెవెన్యూ అధికారులు వ్యాపారులకు షాపు నెంబర్లు కేటాయించి లైసెన్స్లు మంజూరు చేశారు. అయితే, వ్యాపారులు దుకాణాల ఏర్పాటులో నిబంధనలు తుంగలో తొక్కారు. బ్రాండెడ్ పేరుతో లోకల్మేడ్ టపాసులను జనానికి అంటగట్టేందుకు సిద్ధమయ్యారు. దుకాణాల్లో ధరల పట్టికను ఏర్పాటు చేయలేదు. ఆర్డీఓ, పోలీస్, ఫైర్ అధికారులు ఆదేశించినా.. వ్యాపారులు పట్టించుకోలేదు.ఒక వైపు ను నిబంధనల ప్రకారం అమ్మకాలు జరపకపోతే కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరికలు చేస్తున్నా అమ్మకం దారులు మాత్రం యథేచ్ఛగా తమ అమ్మకాలు చేస్తున్నారు. నిప్రజలు ప్రశ్నిస్తున్నారు._ వ్యాపారులంతా హోల్సేల్ దుకాణదారుల నుంచి కొనుగోలు చేసి దుకాణాలు వేసి అమ్ముతుంటారు. ఈ కారణంగా ఇక్కడ ధరలు ఎలా ఉంటాయో చూడాల్సి ఉంది. ప్రస్తుతం హోల్ సేల్ వ్యాపారుల వద్దే ధరలు పేలుతుండటంతో సామాన్య, మధ్య తరగతి ప్రజలు టపాసులు కాల్చాగలమా ?అన్న సందేహంలో పడ్డారు.

## సూర్యాపేట వార్త



# పేద ఇంటికి ఆర్థిక సాయం

*తుంగతుర్తి . అక్టోబర్ 19.ప్రభాతవార్త*



తమతో చిన్ననాటి నుండి చదువుకున్న మిత్రుడు నూతనంగా నిర్మించుకుంటున్న ఇంటికి ఆర్థిక సహాయం చేసి స్నేహబంధం యొక్క ప్రాముఖ్యతను మరియు కష్టకాలంలో ఒకరికొకరు తోడుగా ఉండటాన్ని తెలియజెప్పారు.మండల పరిధిలోని వెంపటి గ్రామానికి చెందిన నిరుపేద షేక్ పాషా కు ఇందిరమ్మ ఇల్లు మంజూరు కాగా తమవంతుగా 200809 పదవ తరగతి స్నేహితులు ఆదివారం రూ.15000 రూపాయలను ఇంటి నిర్మాణానికి ఆర్థిక సహాయం చేసి తమ మిత్రుడికి మనోధైర్యాన్ని కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...స్నేహానికి మించిన బంధం మరొకటి లేదని అందరితో మమేకమై కలివిడిగా కష్టసుఖాలను పాలుపంచుకునే బంధం స్నేహ బంధం అన్నారు. తమతో చదువుకున్న వ్యక్తి నిరుపేదరికంలో ఉంటూ ఉండడానికి ఇల్లు లేకపోవడంతో ఇందిరమ్మ ఇల్లు మంజూరు కాగా తమ వంతుగా ఇంటి నిర్మాణానికి ఆర్థిక సహాయం చేయడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. సహాయం అందజేసిన వారిలో మిరియాల యాకేష్, గిలకత్తుల మహేష్, పసుపులేటి వెంకన్న, చిటుపాక శ్రీను, సందీప్, మహేష్ తదితరులు ఉన్నారు.

# బిఆర్ గవాయి పై దాడి లో కేసు నమోదు చేయాలి

..మందకృష్ణ మాదిగ..

*హసన్ పర్తి, అక్టోబర్ 19, ప్రభాతవార్త.*

దేశ రాజధానిలో, అత్యున్నత న్యాయవ్యవస్థ సుప్రీంకోర్టులో ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బిఆర్ గవాయ్ మీద దాడి జరిగితే ఇంకా కేసులు ఎందుకు నమోదు చేయడం లేదు ? ఎన్నో కేసులను సుమోటో గా స్వీకరిస్తున్న పోలీసు వ్యవస్థకు , న్యాయవ్యవస్థకు చీఫ్ జస్టిస్ మీద జరిగిన దాడి కనిపించడం లేదా అని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ప్రశ్నించాడు.ఆదివారం హనుమకొండ జిల్లా హాసన్ పర్తి మండలం లోని కే ఎల్ ఎం ఫంక్షన్ హాల్ లో . ఎం. ఆర్. పి. ఎస్, అనుబంధ సంఘాల తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సమావేశం రాష్ట్ర అధ్యక్షుడు గోవిందు నరేష్ మాదిగ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మంద కృష్ణ మాదిగ మాట్లాడుతూ సుప్రీం కోర్టు చీఫ్ జస్టిస్ స్థానంలో ఉన్న దళితుడికే రక్షణ లేకపోతే దేశంలో సామాన్య దళితులకు రక్షణ ఎలా ఉంటుందని అన్నారు. ఈ దాడి జరిగి 12 రోజుల గడుస్తున్నా ఇప్పటికీ కేసు నమోదు చేయకపోవడం దారుణమని అన్నారు. జస్టిస్ గవాయ్ స్థానంలో ఉన్నత కులాలకు చెందిన జడ్జీ ఉంటే కేసు నమోదు చేయడంలో ఇలా నిరక్ష్యం చేసి ఉండే వారా అని ప్రశ్నించారు.అందుకే జస్టిస్ బిఆర్ గవాయ్ మీద జరిగిన దాడి దళితులపైన జరిగిన దాడిగా చూస్తున్నామని అన్నారు.దళితులు ఎంత ఉన్నత స్థానానికి కష్టపడి ఎదిగినా కుల రక్కసి వెంటాడుతుందని అన్నారు.అందుకే గవాయి పై దాడి ఘటనను నిరసిస్తూ జాతీయ స్థాయిలో దళితుల ఆత్మగౌరవ పోరాటం చేపడుతున్నామని అన్నారు. గవాయ్ పైన జరిగిన దాడి వల్ల దేశంలో ఉన్న దళితుల హృదయాలు తీవ్ర ఆవేదనకు గురయ్యాయని అన్నారు.కానీ 12 రోజులుగా ఎదురు చూస్తున్నా నేటికీ న్యాయం జరగలేదని అన్నారుగద్దల సుకుమార్ మాదిగ ,ఎం ఎస్ పి జిల్లా అధ్యక్షులు బండారి సురేందర్ మాదిగ , బొడ్డు దయాకర్ మాదిగ ,జాతీయ అధికార ప్రతినిధి బోర్ర బిక్షపతి మాదిగ , రాష్ట్ర అధికార ప్రతినిధి బుర్రి సతీష్ మాదిగ , మంద రాజు మాదిగపుట్ట రవి మాదిగ , చైర్మన్ గోపాలరావు , రాజారపు భిక్షపతి మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# గొర్రెల కాపరుల సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వాలు విఫలం

**-జిఎంపిఎస్ రాష్ట్ర**

**ఉపాధ్యక్షులు కాడబోయిన లింగయ్య**

నర్సంపేట, అక్టోబర్ 19, ప్రభాతవార్త

గొల్లకురుమల, గొర్ల కాపరుల సమస్యలు పరిష్కరించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయాని తెలంగాణ గొర్రెలు,మేకల పెంపకందార్ల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కాడబోయిన లింగయ్య అన్నారు. ఆదివారం వరంగల్ జిల్లా నర్సంపేట పట్టణ పట్టణ కేంద్రంలోని ప్రజాసంఘాల కార్యాలయంలో గొర్రెలు మేకల పెంపకందార్ల సంఘం వరంగల్ జిల్లా కమిటీ సమావేశం జిల్లా గౌరవ అధ్యక్షులు చల్ల మల్లయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా జిఎంపిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కడబోయిన లింగయ్య హాజరై మాట్లాడుతూ మన సంఘం పోరాట ఫలితంగా గొర్రెలకు మేకలకు సంవత్సరానికి మూడుసార్లు నట్టల మందు పంపిణీ జరిగిందని, గత రెండు సంవత్సరాలుగా నట్టల మందు పంపిణీ చేయకుండా ప్రభుత్వం వ్యవహరించడం సిగ్గుచేటని ఆయన అన్నారు, స్థానిక వెటర్నరీ




హాస్పిటల్లో సరైన మందులు లేక మూగజీవాల పెంపకం దారులు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారని ఆయన అన్నారు. గ్రామాలలో సరైన వెటర్నరీ సిబ్బంది లేక మూగజీవాలకు సరైన వైద్యం అందక మూగజీవాలు చనిపోతున్నాయని, మూగజీవాల పెంపకం దారులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆయన అన్నారు, గొల్లకురుమలు దేశ సంపదను పెంచడంలో ప్రత్యక్షంగాను, పరోక్షంగానూ కృషి చేస్తున్నారని ఆయన అన్నారు, మాంస ఉత్పత్తుల్లో, భూసారము పెంచడంలో గొర్రెల మేకల పెంపకం దారులు కీలక పాత్ర పోషిస్తున్నారని ఆయన అన్నారు, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే గొల్ల కురుమలకు గొర్రెల పంపిణీలో భాగంగా రెండు లక్ష రూపాయలు నగదు బదిలీ చేస్తానని హామీ ఇచ్చి మొఖం చాటేసిందని ఆయన మండిపడ్డారు, ప్రమాదంలో చనిపోయిన గొల్లకురుమలకు 10 లక్షల ఎక్స్ గ్రేషియా ఇవ్వాలని, ప్రతి గ్రామంలో వెటర్నరీ హాస్పిటల్ ఏర్పాటు చేసి, ఖాళీగా ఉన్న వెటర్నరీ పోస్టులను భర్తీ చేయాలని, మూగజీవాలకు సరిపడు మందులను అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఎన్ ఎల్ ఎం స్కీం ద్వారా గొల్లకురుమలకు ఎలాంటి షరతులు లేకుండా లబ్ధి చేకూర్చాలని వారు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, హక్కులకై గొల్లకురుమలు వృత్తిదారులు ఐక్యంగా ఉద్యమించాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి పరికి మధుకర్, జిల్లా కమిటీ సభ్యులు జక్కుల మల్లేష్, రాజులపాటి సూరయ్య, జక్క రవి, పేర్ల రాజకుమార్, నాంచారి కుమారస్వామి, బుస రాజు, జక్క వెంకన్న, బోయిని నాగరాజు, గజ్జి కుమారి, గాదం సమ్మయ్య, నాన్నబోయిన కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

## కామేపల్లి ఎస్సై శ్రీకాంత్ ను కలిసిగౌడ సంఘం జిల్లా సహాయ కార్యదర్శి ముత్యం రామకృష్ణ

కామేపల్లి, అక్టోబర్ 19 ప్రభాతవార్త:కామేపల్లి నూతన ఎస్సై పినిశెట్టి శ్రీకాంత్ ను తాళ్ల గూడెం గ్రామానికి చెందిన గౌడ సంఘం ఖమ్మం జిల్లా సహాయ కార్యదర్శి ముత్యం రామకృష్ణ,కామేపల్లి కి చెందిన మండల నాయకులు మట్ట ఉప్పలయ్య ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలిపారు.సంఘం నాయకులు పాల్గొన్నారు.

## పత్తి నాయక్ తండ మాజీ సర్పంచ్ కు పరామర్శ

చెన్నారావుపేట, అక్టోబర్ 19, ప్రభాతవార్త



మండలంలోని పత్తి నాయక్ తండ గ్రామ మాజీ సర్పంచ్ జాటోత్ స్వామి నాయక్ని కాంగ్రెస్ నాయకులు ఆదివారం పరామర్శించారు. మాజీ సర్పంచ్ తల్లి సుక్కమ్మ మృతిచెందిన విషయాన్ని తెలుసుకున్న కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సిద్దన రమేష్ వారి స్వ గృహానికి చేరుకొని భౌతిక కాయనికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బండి హరీష్, నర్సంపేట మార్కెట్ డైరెక్టర్ చీర అశోక్, కిసాన్ సెల్ మండల అధ్యక్షులు కడుదూరి సంపత్ రెడ్డి, మాజీ సర్పంచ్ బండి బాలరాజు, మాజీ ఉప సర్పంచ్ ఊరుకొండ లింగస్వామి, మాజీ వార్డ్ మెంబర్స్ మురహరి శంకర్, దయ్యాల లింగమూర్తి, మొగులోజు దామోదర్, జాటోతు రఘు, దారావత్ బీమా, గ్రామ కాంగ్రెస్ నాయకులు మారాతి శ్రీను, దారావత్ రాములు,మిల్కూరి రవీందర్ రెడ్డి, ఊరుగొండ కుమార్ స్వామి తదితరులుపాల్గొన్నారు.

## బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షునిగా నర్సయ్య గౌడ్

చెన్నారావుపేట, అక్టోబర్ 19, ప్రభాతవార్త



చెన్నారావుపేట బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షునిగా తాళ్ళపెల్లి నర్సయ్య గౌడ్ను, ఉపాధ్యక్షునిగా కుండె కుమారస్వామి కురుమలను వరంగల్ జిల్లా అధ్యక్షులు, నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జ్ ద్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ సమక్షంలో చెన్నారావుపేట మండల అధ్యక్షులు బర్ల యాకయ్య నియమించారు. ఈ సందర్భంగా ద్యాగల శ్రీనివాస్ మాట్లాడుతూ జనాభాలో 60శాతం ఉన్న మనం 42శాతం రిజర్వేషన్లకు కూడా అగ్రకులాలకు చెందిన వారు హైకోర్టు లో పిటిషన్ వేసి అడ్డుకోవడం ఎంత వరకు సమంజసం అని ఆయన ప్రశ్నించారు. ఇప్పటికైనా బీసీ కులాలకు చెందిన వారు బీసీ లకు 42 శాతం రిజర్వేషన్ల విషయాన్ని గ్రహించక పోతే విద్య, ఉద్యోగాలతో పాటు రాజకీయంగా ప్రమాదం పొంచి ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా బీసీ లు స్పందించి బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో 42 శాతం రిజర్వేషన్లను సాధించే పోరాటంలో గ్రామాల వారీగా బీసీలు భాగస్వామ్యం కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు చెన్నూరి రవి, ముదిరాజ్, జిల్లా కార్యదర్శి సంగెం రమేష్, మండల అధ్యక్షుడు బర్ల యాకయ్య, మండల మహిళా అధ్యక్షురాలు బండి విజయ, చెన్నారావుపేట గ్రామ మహిళా అధ్యక్షురాలు ముంజ లక్షీ ్ర, మహిళా ప్రధాన కార్యదర్శి కారుపోతుల శ్రీదేవిలు పాల్గొన్నారు.

## పీసీసీ అధ్యక్షులదే పార్టీలో క్రియా శీలక పాత్ర

నర్సంపేట, అక్టోబర్ 19, ప్రభాతవార్త



కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి జిల్లా పార్టీ అధ్యక్షులదే కీలక పాత్ర ఉంటుందని ఏఐసిసి పరిశీలకులు నవజోత్పట్నాయక్, ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డిలు అన్నారు. సంఘటన్ సృజన్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఆదివారం పట్టణంలోని సిటిజన్ క్లబ్లో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి పట్నాయక్, ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డిలు మాట్లాడుతూ రాష్ట్రంలో టిపిసిసి ఆధ్వర్యంలో ప్రతి జిల్లాకు పార్టీ అధ్యక్షులను ఎన్నుకోవడం జరుగుతుందన్నారు. ఎవరైతే పార్టీకి సేవలు అందించారో అలాంటి వారిని గుర్తించి ఎన్నిక చేయాల్సి ఉంటుందన్నారు. పార్టీ కోసం పనిచేసే వారికి ప్రాధాన్యత ఉంటుందని నిబద్ధతత క్రమశిక్షణ కలిగి ఉన్న వారిని ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. ఎన్నికైన జిల్లా అధ్యక్షులు పార్టీలో ఉన్న ప్రతి ఒక్కరిని చిన్నా పెద్దా తేడా లేకుండా సమన్వయం చేసుకుంటూ పార్టీ అభివృద్ధికి తోడ్పడాలన్నారు.



2014లో కాంగ్రెస్ అధిష్టానం టిక్కెట్ ఇవ్వకున్నా స్వాతంత్ర్య అభ్యర్థిగా పోటీచేసి గెలిచిన అనంతరం తిరిగి కాంగ్రెస్ పార్టీలో చేరిన ఎమ్మెల్యే మాధవరెడ్డిని ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకో వాలని పట్నాయక్ కొనియాడారు. పార్టీలో సంస్థాగత నిర్మాణ ఎన్నికలు జరపడం శుభపరిణామమని ప్రతి నాయకుడు తన అభిప్రాయం తెలిపే అవకాశం దొరుకుతుందన్నారు. పలువురు నాయకులు పాల్గొన్నారు.

## అయ్యప్పదేవాలయంలో ప్రత్యేక పూజలు

నర్సంపేట, అక్టోబర్ 19, ప్రభాతవార్త



పట్టణంలోని శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప దేవాలయ ప్రాంగణంలో ఆలయ చైర్మన్ శింగిరికొండ మాదవ శంకర్ ఆదేశాల మేరకు ఆలయ అధ్యక్షులు సైప సురేష్ ఉత్తర నక్షత్రం సందర్భంగా పడిపూజ మహోత్సవం ఏర్పాటు చేయగా మహేశ్వరం నివాసితులు కట్కూరి స్వప్న రాంరెడ్డి కుటుంబ సభ్యులు బంధుమిత్రులతో పడిపూజలో పాల్గొన్నారు. ఆలయ అర్చకులు దేవిశ్మిస్తున్న బృందం గురుస్వాములచే స్వామివారిని అలంకరణ చేయగా పసుపు, కుంకుమ, పుష్పాలు, టెంకాయలు సమర్పించగా అయ్యప్ప స్వామి పంచలోహ విగ్రహాన్ని శిరస్సుపై ధరించి ఆలయం చుట్టూ ప్రదక్షి ణ చేస్తూ పదిన్నట్టాంబడి పై ఆసిన్నం చేయగా పాలు పెరుగు తేనె పంచామృతం తో అభిషేకాలు చేయగా నూతన వస్త్రాలచే అలంకరణ చేస్తూ నైవేద్యం సమర్పిస్తూ పడిమెట్లపైపడిపూజ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హారతులు వెలిగిస్తూ శరణు ఘోష కీర్తనచే పడిపూజ వైభవంగా సాగింది. ఈ కార్యక్రమంలో శింగిరికొండ మాధవశంకర్, సైఫా సురేష్, దొడ్డ రవీందర్, బండారుపల్లి చెంచారావు, ఇరుకుల్ల వీరలింగం, పాలకుర్తి శ్రీనివాస్, అలంతుల రాము, మల్యాల రాజు, దొడ్డ వేణు తదితర భక్తులు పాల్గొన్నారు.

# దీపావళి జ్ఞాన జ్యోతి వెలుగులు ప్రతి ఇంట్లో వెలగాలి

నర్సంపేట, అక్టోబర్ 19, ప్రభాతవార్త

దీపావళి పండుగను పురస్కరించుకుని త్రైత సిద్ధాంతం ప్రబోధ సేవాసమితి ఇందూ జ్ఞాన వేదిక మహబూబాబాద్ కమిటీ సభ్యుల వారి ఆధ్వర్యంలో ఆదివారం మండలంలోని మహేశ్వరం గ్రామంలో ప్రచార వాహనం ద్వారా త్రైత సిద్ధాంత భగవద్గీత ప్రచారం చేశారు. ఈ సందర్భంగా హిదు జ్ఞాన వేదిక సభ్యులు దీపావళి గురించి మాట్లాడుతూ గురువు తన జ్ఞానాగ్ని తో శిష్యుల తలలో జ్ఞాన జ్యోతి వెలిగించి యోగ మార్గంలో నడిపిస్తాడు అనుటకు గుర్తుగా దీపావళి రోజున ఇంట్లో



దీపాలు వెలిగించాలని అలాగే శరీరం బయట అంతటా విశ్వాన్ని నడిపే పరమాత్మ శక్తి ఉంది అనేందుకు గుర్తింపుగా ఇంటి బయట కూడా దీపావళి రోజు దీపాలు వెలిగించాలని తెలిపారు. మనం నివసించే ఇల్లును మానవ శరీరంతో పోలిస్తే, ఇంటి లోపల దీపాలు వెలిగించడం అనేది జ్ఞానాగ్నికి గుర్తు అని, ఇంటి బయట దీపాలు వెలిగించడం పరమాత్మ శక్తికి సంబంధించిన గుర్తుగా ఉందన్నారు. ఇదే దీపాలు వెలిగించే దీపావళి పండుగ లోని నిజమైన రహస్యము. అర్థం తెలుసుకుని ఆచరిస్తే అది జ్ఞాన సాంప్రదాయంగా మారుతుంది అన్నారు. ఈకార్యక్రమంలో త్రైతసిద్ధాంతంప్రబోధ సేవాసమితి ఇందూ జ్ఞాన వేదిక మహబూబాబాద్ కమిటీ అధ్యక్షురాలు, సభ్యులు కృష్ణవేణి, కృష్ణ, సుజాత కాళయుక్తి , ఈశ్వర్,వంశీ, కృష్ణవేణి, రజిత, లలిత, సుష్మ, సుమలత, హేమలత, వీరలక్షి ్ర, హేమ, రజిత, జయసుధ, ధన్విక, రవి, పాపక్క లు పాల్గొన్నారు.

# చలి మొదలైంది..పగలంతా ఎండ

. రాత్రివేళ తీవ్రమైన చలివాతావరణంలో అనూహ్య మార్పులుచలి నేస్తాలకు పెరుగుతున్న గిరాకీ

( పరకాల ప్రభాత వార్త )

నైరుతి రుతుపవనాలు తిరోగమనం పట్టడంతో చలి తీవ్రత మొదలైంది. గత వారం రోజులుగా పగటి ఉష్ణోగ్రతలు పడిపోతున్నాయి. దీంతో వాతావరణంలో అనూహ్య మార్పులు చోటు చేసుకోవడంతో పగలంతా ఎండ, రాత్రి చలి తీవ్రత కనిపిస్తోంది. శీతాకాల ప్రారంభంలోనే చలి తీవ్రత ఇలా ఉంటే నవంబరు, డిసెంబరు మాసాలలో చలి ఎలా ఉండబోతుందోనని జనం బెంబేలెత్తి పోతున్నారు.ఈ యేడు వర్షాకాలంలో సమృద్ధిగా వర్షాలు కురవడంతో అతలాకుతలం చేశాయి. గత పక్షం రోజుల వరకు పరకాల డివిజన్ లో ముసురు వర్షాల ప్రభావం కనిపించింది. ఒక్కసారిగా వాతావరణంలో భారీ మార్పులు చోటు చేసుకోవడం, చలి తీవ్రత పెరగడంతో ఇక వానా కాలం ముగిసి పోయినట్లేనని ప్రజలు భావిస్తున్నారు. అత్యధికంగా కురిసిన వర్షాల మాదిరిగానే చలి తీవ్రత కూడా ఈసారి విపరీతంగానే ఉంటుందని వాతావరణ శాఖ నిపుణులు పేర్కొంటున్నారు.ఊపందుకున్న సీజనల్ వ్యాపారం...వాతావరణంలో మార్పులు చోటు చేసుకోవడంతో సీజనల్ వ్యాపారా లు ఒక్కసారిగా ఊపందుకుంటున్నాయి. చలి తీవ్రత పెరగడంతో వెచ్చని దుస్తులకు గిరాకీ పెరిగింది. అలాగే ప్రజల అలవాట్లలోనూ మార్పులు చోటు చేసుకుంటున్నాయి. విద్యుత్ డిమాండ్ భారీగా పడిపోయింది. రాత్రి వేళల్లో ఏసీలు, కూలర్లు, ఫ్యాన్లకు పనిలేకుండానే పోయింది. వెచ్చని ఉన్ని దుస్తులను ధరించేందుకు ప్రజలు ఇష్టపడుతున్నారు. పగలంతా ఎండ తీవ్రత కనిపిస్తున్నా.. సాయంత్రం 5గంటలకు చలి తీవ్రత మొదలవుతోంది.



ఉదయం 8గంటల వరకు చలి ప్రభావంతో ఆలస్యంగా ఉదయం పనులు ప్రారంభమవుతున్నాయి. ప్రధానంగా వసతి గృహాల్లో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. చాలీచాలని దుస్తులతో సర్దుకుపోతున్నారు. చలి ప్రభావం ఎక్కువగా ఉండడంతో ఇప్పటి నుంచే వెచ్చని దుస్తులను కొనుగోలు చేసేందుకు ప్రజలు ఎగబడుతున్నారు.వైద్యుల హెచ్చరికలు...వాతావరణంలో తక్షణ మార్పులు చోటు చేసుకోవడంతో సీజనల్ వ్యాధుల ముప్పు పొంచి ఉంటుందని వైద్యులు హెచ్చరికలు చేస్తున్నారు. పడిపోతున్న కనిష్ఠ ఉష్ణోగ్రతలతో చలి ప్రభావం పెరుగుతోంది. ఇలాంటి పరిస్థితులతో చిన్నపిల్లలు, వృద్ధుల్లో తీవ్ర సమస్యలు ఉంటాయ ని వైద్యులు పేర్కొంటున్నారు. అలాగే అందరిలో చర్మ సంబంధిత వ్యాధులతో పాటు దీర్ఘకాలిక వ్యాధుల భారీన పడే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు. పశువులపై కూడా చలి తీవ్రత ప్రభావం పడుతతోందని, చలి తీవ్రతతో వ్యాప్తి మరింతగా పెరిగే అవకాశం ఉందంటున్నారు. మారుతున్న వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా తగు జాగ్రత్తలు తీసుకుంటే వ్యాధుల భారీన పడకుండా బయటపడే అవకాశం ఉందంటున్నారు. అప్రమత్తంగా ఉంటేనే ప్రమాదకర వ్యాధుల నుంచి బయట పడ వచ్చని హెచ్చరి స్తున్నారు.

# నిబంధనలు గాలికి....అమ్మకాలు యథేచ్ఛగా

.దుకాణాల్లో లేని అగ్నిమాపక పరికరాలుకనిపించని బ్రాండెడ్ టపాసులు

(పరకాల ప్రభాత వార్త )

పట్టణంలో బాణసంచా దుకాణాలు ప్రారంభందీపావళి వచ్చిందంటే పెద్దాచిన్నా తేడా లేకుండా బాంబులు కాలుస్తారు. అదే వ్యాపారులకు ఆదాయ వనరుగా మారుతున్నది. వ్యాపారులు దుకాణాల ఏర్పాటుకు అనుమతి తీసుకునే ముందుకు నిబంధనలు పాటిస్తామని చెప్పినా.. ఆ తర్వాత విస్మరించడం పరిపాటిగా మారుతున్నది. మంగళవారం శనివారం పట్టణంలోని ప్రభుత్వజూనియర్ కళాశాల ప్రాంగణంలో వ్యాపారులు బాణాసంచా దుకాణాలు ఏర్పాటు చేశారు. రెండు రోజుల ముందుగానే రెవెన్యూ అధికారులు వ్యాపారులకు షాపు నెంబర్లు కేటాయించి లైసెన్స్‌లు మంజూరు చేశారు. అయితే, వ్యాపారులు దుకాణాల ఏర్పాటులో నిబంధనలు తుంగలో తొక్కారు. బ్రాండెడ్ పేరుతో లోకల్‌మెడ్ టపాసులను జనానికి అంటగట్టేందుకు సిద్ధమయ్యారు. దుకాణాల్లో ధరల పట్టికను ఏర్పాటు చేయలేదు. ఆర్డీఓ, పోలీస్, ఫైర్ అధికారులు ఆదేశించినా.. వ్యాపారులు పట్టించుకోలేదు.ఒక వైపు ను నిబంధనల ప్రకారం అమ్మకాలు జరపకపోతే కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరికలు చేస్తున్నా అమ్మకం దారులు మాత్రం యథేచ్ఛగా తమ అమ్మకాలు చేస్తున్నారు.

నిబంధనల ప్రకారం షాప్ కు షాప్ కు మధ్య కనీసం మూడు మీటర్ల దూరం ఉండాలనే ప్రాథమిక నిబంధనను కాల దాన్ని ఏకంగా షాపులు ఒకదాని పక్కన ఒకటి అంటుకుని నిర్మాణం చేపట్టి అమ్మకాలు చేపడుతున్నారు. ఒకదాని పక్కన ఒకటి దగ్గరగా ఉంటే పర్మిషన్ ఇవ్వకూడదు అనే విషయం విస్మరించి పోలీసులు,ఫైర్ సిబ్బంది పర్మిషన్ ఎలా ఇచ్చారనే విషయం పై ప్రజలు ప్రశ్నిస్తున్నారు. పేలుతున్న టపాసుల ధరలు...టపాసుల ధరలు పేలిపోతున్నాయి. గతేడాదితో పొలిస్తే అన్ని ధరలు 20 నుంచి 30 శాతం వరకు పెరిగాయి. ఏది కొందామన్న రూ.100పైనే ఉంది. రూ.1000 తీసుకెళ్లితే చిన్న క్యారీ బ్యాగ్ కూడా నిండడం లేదు. దుకాణాలకు వెళ్లితే ధరలు చూసి చెమటలు పడుతున్నాయి. అగ్గిపెట్టె నుంచి థౌజండ్ వాలా వరకు అన్ని ధరలు పేలుతున్నాయి. లేబర్, ట్రాన్స్‌పోర్టు, పన్నులు, దుకాణ అద్దెలు, కెమికల్స్ ధరల పెరుగుదల టపాసులపై పడిందని, ఆందుకే ధరలు పెరిగాయని వ్యాపారులు చెప్పుతున్నారు. అయితే ప్రస్తుతం లెసెన్స్ దుకాణాల్లోనే విక్రయాలు సాగుతున్నాయి. తాత్కాలిక లెసెన్స్‌తో అమ్మే దుకాణాలు ఒక్కోక్కటిగా పెడుతున్నారు. ఈ వ్యాపారులంతా హోల్‌సేల్ దుకాణదారుల నుంచి కొనుగోలు చేసి దుకాణాలు వేసి అమ్ముతుంటారు. ఈ కారణంగా ఇక్కడ ధరలు ఎలా ఉంటాయో చూడాల్సి ఉంది. ప్రస్తుతం హోల్ సేల్ వ్యాపారుల వద్దే ధరలు పేలుతుండటంతో సామాన్య, మధ్య తరగతి ప్రజలు టపాసులు కాల్చాగలమా ?అన్న సందేహంలో పడ్డారు.

# బిఆర్ గవాయి పై దాడి లో కేసు నమోదు చేయాలి

..మందకృష్ణ మాదిగ..

హాసన్ పర్తి, అక్టోబర్ 19, ప్రభాతవార్త.



దేశ రాజధానిలో, అత్యున్నత న్యాయవ్యవస్థ సుప్రీంకోర్టులో ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బిఆర్ గవాయ్ మీద దాడి జరిగితే ఇంకా కేసులు ఎందుకు నమోదు చేయడం లేదు ? ఎన్నో కేసులను సుమోటో గా స్వీకరిస్తున్న పోలీసు వ్యవస్థకు , న్యాయవ్యవస్థకు చీఫ్ జస్టిస్ మీద జరిగిన దాడి కనిపించడం లేదా అని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ప్రశ్నించాడు.ఆదివారం హనుమకొండ జిల్లా హాసన్ పర్తి మండలం లోని కే ఎల్ ఎం ఫంక్షన్ హాల్ లో . ఎం. ఆర్. పి. ఎస్, అనుబంధ సంఘాల తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సమావేశం రాష్ట్ర అధ్యక్షుడు గోవిందు నరేష్ మాదిగ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మంద కృష్ణ మాదిగ మాట్లాడుతూ సుప్రీం కోర్టు చీఫ్ జస్టిస్ స్థానంలో ఉన్న దళితుడికే రక్షణ లేకపోతే దేశంలో సామాన్య దళితులకు రక్షణ ఎలా ఉంటుందని అన్నారు. ఈ దాడి జరిగి 12 రోజుల గడుస్తున్నా ఇప్పటికీ కేసు నమోదు చేయకపోవడం దారుణమని అన్నారు. జస్టిస్ గవాయ్ స్థానంలో ఉన్నత కులాలకు చెందిన జడ్జీ ఉంటే కేసు నమోదు చేయడంలో ఇలా నిరక్ష ్యం చేసి ఉండే వారా అని ప్రశ్నించారు.అందుకే జస్టిస్ బిఆర్ గవాయ్ మీద జరిగిన దాడి దళితులపైన జరిగిన దాడిగా చూస్తున్నామని అన్నారు.దళితులు ఎంత ఉన్నత స్థానానికి కష్టపడి ఎదిగినా కుల రక్కసి వెంటాడుతుందని అన్నారు.అందుకే గవాయి పై దాడి ఘటనను నిరసిస్తూ జాతీయ స్థాయిలో దళితుల ఆత్మగౌరవ పోరాటం చేపడుతున్నామని అన్నారు. గవాయ్ పైన జరిగిన దాడి వల్ల దేశంలో ఉన్న దళితుల హృదయాలు తీవ్ర ఆవేదనకు గురయ్యాయని అన్నారు.కానీ 12 రోజులుగా ఎదురు చూస్తున్నా నేటికీ న్యాయం జరగలేదని అన్నారు. కనుకనే ఉద్యమానికి పిలుపునివ్వడం జరిగిందని అన్నారు. తక్షణమే దాడి ఘటన మీద కేసు నమోదు చేయాలి.నిందితుడిని అరెస్టు చేసి జైలులో పెట్టాలి.అలాగే ఈ ఘటన మీద సుప్రీం కోర్టు రిటైర్డు జడ్జీ చేత విచారణ జరిపించి దీని వెనుక ఉన్న శక్తులను గుర్తించాలి.ఇలాంటి ఘటనలు మళ్ళీ జరగకుండా తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ విషయంలో ఏ మాత్రం నిరక్ష ్యం చేసినా సహించేది లేదని అన్నారు.చీఫ్ జస్టిస్ పై దాడి విషయంలో న్యాయాన్ని కోరుతూ నవంబర్ 1 న లక్షలాది మందితో ఛలో హైదరాబాద్ పేరుతో దళితుల ఆత్మగౌరవ ర్యాలీ నిర్వహిస్తామని , ఈ ర్యాలీలో ఆత్మగౌరవంతో జీవించాలని కోరుకునే దళిత ప్రజలు పెద్ద ఎత్తున తరలి రావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలోఎం ఎస్ పి రాష్ట్ర కోఆర్డినేటర్ ఇంజన్ వెంకటస్వామి మాదిగ ,ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు గద్దల సుకుమార్ మాదిగ ,ఎం ఎస్ పి జిల్లా అధ్యక్షులు బండారి సురేందర్ మాదిగ , బొడ్డు దయాకర్ మాదిగ ,జాతీయ అధికార ప్రతినిధి బొర్ర బిక్షపతి మాదిగ , రాష్ట్ర అధికార ప్రతినిధి బుర్రి సతీష్ మాదిగ , మంద రాజు మాదిగ , ఆరేపల్లి పవన్ మాదిగ, మహిళ జాతీయ నాయకురాలు జెపి లత మాదిగ , డాక్టర్ పుల్ల శ్రీనివాస్ వెంకటరత్నం మంద కుమార్ మాదిగ , పుట్ట రవి మాదిగ , చైర్మన్ గోపాలరావు , రాజారపు భిక్షపతి మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప దేవాలయంలో వైభవంగా ఉత్తరా నక్షత్రపూజ

ప్రభాతవార్త ఏటూరి నాగారం అక్టోబర్ 19:

మండల కేంద్రంలోని శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప దేవాలయంలో స్వామి వారి జన్మ నక్షత్రం ఉత్తరా నక్షత్రం పర్వదినం సందర్భంగా ఆదివారం ఉదయం స్వామి వారికి ఆలయ అర్చకులు ఆనంద్ శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారునిర్వహించారు. తీర్థప్రసాదాలు అందజేశారు

# గెలిస్తే గర్వం... ఓడితే నిరాశ చెందొద్దు

కూడా చైర్మన్ ఇనగాల వెంకటరామిరెడ్డి



పరకాల అక్టోబర్ 19( ప్రభాత వార్త)

గెలిస్తే గర్వం... ఓడితే నిరాశ చెందొద్దని వరంగల్కూడా చైర్మన్ ఇనగాల వెంకటరామిరెడ్డి అన్నారు. ఆదివారం ఆత్మకూర్ మండలంలోని అక్కంపేట గ్రామంలో ఏ సి ఎల్ సీజన్ 5 ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్ కు ముఖ్యఅతిథిగా వెంకటరామిరెడ్డి హాజరై టోర్నమెంట్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా క్రీడాకారులను పరిచయం చేసుకొని టాస్ వేసి బ్యాటింగ్ చేసి యువకులను ఉత్సాహపరిచారు. అనంతరం అయన మాట్లాడుతూ గెలుపోటములను పక్కనపెట్టి యువకులు క్రీడల్లో రాణించాలని గెలిస్తే గర్వం, ఓడితే నిరాశ పడకూడదు అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు,కార్యకర్తలు,నిర్వాహకులు పాల్గొన్నారు.

# అపార్ట్మెంట్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ హన్మకొండ జిల్ల ఉపాధ్యక్షుడిగా గుండ్ల శ్రీనివాస్

అక్టోబర్ 19, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :



హన్మకొండ అపార్ట్మెంట్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సర్వ సభ్య సమావేశం ఆదివారం హన్మకొండ లో నక్కల గుట్టలోని మారుతీ టవర్ లో జరిగింది. ఈ సమావేశం లో 2025 2027 సంవత్సరం నకు నూతన కార్యవర్గం ను ఏకగ్రీవంగా ఏనుకున్నారు. ఉపాధ్యక్షుడిగా గుండ్ల శ్రీనివాస్, అధ్యక్షుడిగా కేశవరెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ గా విజయ్ కుమార్, ప్రధాన కార్యదర్శిగా ప్రభాకర్ రావు, కోశాధికారిగా రాజ్ కుమార్ గారు కార్యవర్గ సభ్యులు, ఏకగ్రీవంగా ఎన్నికైనారు. ఈ సందర్భంగా ఉపాధ్యక్షులు శ్రీనివాస్ మాట్లాడుతూ ఉపాధ్యక్షుడిగా తన ఎన్నికలకు సహకరించిన అపార్ట్మెంట్ వాసులకు కృతజ్ఞతలు తెలియజేశారు. అపార్ట్మెంట్ సమస్యల పరిష్కారానికి నా సాయశక్తుల కృషి చేస్తానని తెలిపారు.

# దీపావళి పండుగను ప్రజలు సంతోషంగా జరుపుకోవాలి

నేలకొండపల్లి, అక్టోబర్ 19 ప్రభాతవార్త:

దీపావళి పండుగను ప్రజలు సంతోషంగా జరుపుకోవాలని 108 సర్వీస్ లఉమ్మడి ఖమ్మం జిల్లా మేనేజర్ పి.శివకుమార్ వెల్లడించారు. ఆదివారం నేలకొండపల్లి నందు 108 వాహానంను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా శివకుమార్ స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ప్రతీ ఏడాది దీపావళి సందర్భంగా టపాసులు కాల్చే సమయంలో చాలా మంది ఆజాగ్రత్తగా ఉంటున్నారని అన్నారు. దీని వలన ప్రమాదాల బారిన పడుతున్నారని అన్నారు. చిన్న పిల్లలు టపాసులు కాల్చే సమయంలో పెద్దలు తప్పకుండా దగ్గర ఉండి వారిని గమనిస్తూ ఉండాలని సూచించారు.వదులుగా ఉండే దుస్తులను ధరించాలన్నారు. బాంబులు కాల్చే సమయంలో చెప్పులు ధరించాలని సూచించారు. కళ్లజోడు, మాస్క్. పెటుకోవాలని అన్నారు. అదే విధంగా పండుగ సమయంలో మద్యం తాగి వాహానాలు నడిపి ప్రమాదాలకు గురి అవుతున్నారని అన్నారు.ప్రతీ ఏటా ప్రమాదాల బారిన పడేవారి సంఖ్య ఎక్కువగా పెరుగుతుందని అన్నారు. పండుగను కుటుంబ సభ్యులతో సంతోషంగా జరుపుకోవాలన్నారు. అత్యవసర సమయంలో 108 సేవలను వినియోగించుకోవాలని ఆయన చెప్పారు.

# గతం కంటే భారీగా తగ్గిన దరఖాస్తులు

**భువనగిరి, అక్టోబర్ 19 ప్రభాతవార్త**

:మద్యం టెండర్లు ఈసారి ఉమ్మడి నల్గొండ జిల్లాలో ఆశించిన స్థాయిలో ఎక్సైజ్ శాఖకుకాసుల వర్షం కురిపించలేదు . స్థానిక సంస్థల ఎన్నికల దృష్టిలో పెట్టుకొని మునుపెన్నడూ లేనివిధంగా ఈసారి రెట్టింపు సంఖ్యలో దరఖాస్తులు వస్తాయని భావించిన అధికారులకు కొంత నిరాశ కలిగించింది. రానున్న కొద్ది నెలల్లో స్థానిక సంస్థలకు ఎన్నికలుజరగనుండడంతో వైన్స్ షాపులను దక్కించుకునేందుకు వ్యాపారులు పెద్ద సంఖ్యలో పోటీ పడతారని భావించిన అంచనా కాస్త దూరంగా మిగిలిపోయింది .తన్నేహితులు, బంధువుల ద్వారా టెండర్లు దాఖలుచేయించారు. వీరితో పాటు రియల్టర్లు, ఉద్యోగులు,వ్యాపారులు, ప్రజా ప్రతినిధులు, రాజకీయనాయకులు సైతం దరఖాస్తు చేసుకున్నారు.మద్యం షాపులు, దరఖాస్తులు ఇలా..ఉమ్మడి నల్గొండ జిల్లా పరిధిలోని యాదాద్రి భువనగిరి, నల్గొండ, సూర్యాపేట జిల్లాల పరిధిలోని 336 వైన్ షాపులకు టెండర్ల ద్వారా దరఖాస్తులను స్వీకరణ కోరారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 9883 దరఖాస్తులు వచ్చినట్లు అధికారులకు గణాంకాలు వెల్లడిస్తున్నాయి. 2023 సంవత్సరంలో వచ్చిన దరఖాస్తులను పోలిస్తే ప్రస్తుతం వాటి సంఖ్య గణనీయంగా తగ్గిపోయింది. అదే యాదాద్రి భువనగిరి జిల్లాలో 82 మద్యం దుకాణాలకు 2647దరఖాస్తులు వచ్చాయి. రాత్రి 9 గంటల వరకుప్రక్రియ కొనసాగి ంది.ఈసారి టెండర్ల దశలోనే వ్యాపారులు సిండికేట్అయ్యారు. దరఖాస్తు ఫీజు రూ.3లక్షలు నిర్ణయించడంతో ఒక్కటై టెండర్లు వేశారు. 10 నుంచి 200వరకు టెండర్లు వేసిన బ్యాచ్ లున్నాయి. జిల్లావ్యాపారులతోపాటు హైదరాబాద్, వరంగల్,రంగారెడ్డి, నల్లగొండ, సూర్యాపేట, జనగామ ప్రాంతాల నుంచి వచ్చి దరఖాస్తులను అందజేశారు. నల్లగొండ జిల్లాలో 154 వైన్ షాపుల గాను కేవలం 46 19 దరఖాస్తులు మాత్రమే వచ్చాయి. సూర్యాపేట జిల్లాలో 93 వైన్ షాపులకు కేవలం 2617 దరఖాస్తులకే పరిమితమయ్యాయి.భువనగిరి, ఆలేరు, రామన్నపేట, మోత్కూరుఎక్సైజ్ సర్కిళ్ల పరిధిలోని 82 మద్యందుకాణాలను ఈనెల 27న డ్రా పద్ధతిలో షాపులను కేటాయించనున్నారు. 2023లోఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 336 షాపులకు15,276 దరఖాస్తులు ఈసారి వాటి సంఖ్య గణనీయంగాతగ్గిపోయింది .యాదాద్రి భువనగిరి జిల్లాలో 82 షాపులకు 3,969 దరఖాస్తులువస్తే ప్రస్తుతం వాటి సంఖ్య 2647 కేపరిమితమైంది . 2019 21 సంవత్సరంలో 69 షాపులకు టెండర్లు పిలవగా 1629 దరఖాస్తులు వచ్చాయి. అదే 2021 23 సంవత్సరంలో 82 షాపులకు 13 79 దరఖాస్తులు వచ్చాయి. అదే 2023 25 సంవత్సరాలుగాను 3969 దరఖాస్తులు వచ్చాయి. ప్రస్తుతం వాటి సంఖ్య 2647కు పడిపోయింది. ఇదిలా ఉంటే ప్రభుత్వం ఈనెల 23 వరకు వైన్ షాపు నిర్వాహకులకు టెండర్లు పాల్గొనేందుకు మరోసారి గడువును పొడిగించింది. ఈనెల 27న జిల్లా కలెక్టర్ల సమక్షంలో వైన్ షాప్ టెండర్లకు డ్రా పద్ధతిన కేటాయించనున్నారు.

# ముహూర్తం మోప్పుడో

**12 ఏళ్లుగా చేనేత సహకార సంఘాలకు లేని ఎన్నికలు**
**ఏడేళ్లుగా పర్సన్ ఇంచార్జి లేపాలకవర్గాలు**
**కొత్త సభ్యులకు దక్కని సభ్యత్వంపాలకవర్గాలు**

**భువనగిరి, అక్టోబర్ 19 ప్రభాతవా**

ఉమ్మడి నల్గొండ జిల్లాలోని చేనేత సహకార సంఘాల ఎన్నికలు 12 ఏళ్ల కింద ఎన్నికలు జరిగాయి, . 2013లో జరిగిన పాలకవర్గాల గడువు ఫిబ్రవరి 10, 2018 తో ముగిసింది. అప్పటినుంచి నేటి వరకు ప్రతి ఆరు మాసాలకు ఒకసారి పర్సన్ ఇంచార్జి కమిటీలను బడిగిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేస్తూ వస్తుంది . చివరగా జూలై 10 తో పర్సన్ ఇంచార్జి కమిటీల పదవి కాలం ముగియడంతో మరో ఆరు నెలలు పొడిగిస్తూ ఉత్తర్వులు జారీ చేయడంతో ఉమ్మడి నల్గొండ జిల్లా పరిధిలోని 85 చేనేత సహకార సంఘాలు పర్సన్ ఇంచార్జి కమిటీల పాలనలోని కొనసాగుతున్నాయి . యాదాద్రి భువనగిరి జిల్లాలో 44 చేనేత సహకార సంఘాలు, 7 మరమగ్గాల సహకార సంఘాలు, నల్గొండ జిల్లాలో 25 చేనేత సహకార సంఘాలు, 5 మర మగ్గాల సహకార సంఘాలు, సూర్యాపేట జిల్లాలో మూడు చేనేత సహకార సంఘాలు, ఒక మరమగ్గాల సహకార సంఘాలు ఉన్నాయి. వీటి పరిధిలో సుమారుగా 18,882 మంది సభ్యులు కొనసాగుతున్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఉండగానే ఫిబ్రవరి 11, 2013న చేనేత సహకార సంఘాలకు ఎన్నికలు నిర్వహించారు. వీటి పదవి కాలం 2018 ఫిబ్రవరి 10 తో ముగిసింది . ఫలితంగా గ్రామీణ ప్రజల పాలనలో నిజమైన స్వరాజ్యం నిలవడం లేదు. స్థానిక వ్యవస్థను ఏకపక్షంగా ఇంచార్జిలే నడిపించడం, పాలక వర్గాల లేమి, కొత్త సభ్యులకు సభ్యత్వ హక్కులు లభించకపో వడం, చేనేత సంఘాల పనితీరులో ఇష్టరాజ్యం కొనసాగించడం ప్రధాన సమస్యలు.గత ఏడేళ్లుగా ఇంచార్జిలే పూర్తి అధికారాన్ని నిర్వహిస్తున్నారు.పాలకవర్గాల లేమి వల్ల కొత్త సభ్యులు, యువత, మహిళా వర్గాలు వ్యవస్థలో పాత్ర పోషించడం కష్టం అవుతోంది.కునారిల్లుతున్న చేనేత సహకార సంఘాలు ...గత ఏడేళ్లుగా చేనేత సహకార సంఘాలకు పాలకవర్గ సభ్యులు లేకపోవడంతో చేనేత సహకార సంఘాలు కునారి ల్లుతున్నాయి.కార్యాచరణలో పారదర్శకత లేమి, ఫైనాన్స్, సహకార వనరుల వినియోగం సక్రమంగా లేదన్న ఆరోపణలు లేకపోలేదు.సభ్యత్వం లేని వ్యక్తులు, రైతులు, మహిళలు పేద వర్గాల వారసత్వ హక్కులు పొందలేకపోతున్నారు.చేనేత వృత్తుల ఆదాయాలు, సంప్రదాయ వృత్తుల నిర్వహణ ప్రమాదంలో పడుత న్నాయి. పాలకవర్గాలు లేకపోవడంతో ఇంచార్జి ల పాలనలో కొనసాగుతుండడంతో గ్రామీణ కేంద్రాల్లో సమావేశాలు రద్దు అవుతున్నాయి.ఇంచార్జిల పాలనలో నిర్ణయాలు ఒక్కో కుటుంబం లేదా వ్యక్తి ప్రాధాన్యతకు అను గుణ ంగాతీసు కోబడుతున్నాయి.బడ్జెట్, నిధుల పునర్వినియోగం లాంటి ముఖ్యమైన నిర్ణయాలు సభ్యులు లేకుం డాతీసుకు ంబడుతున్నాయి.చేనేత ఎన్నికలు జరగకపోవడం, పాలకవర్గాల లేమి, ఇంచార్జిల ఇష్టరాజ్యం వల్ల గ్రామీణ పాలనలో అవినీతికి వనరులు సిద్ధమయ్యాయి. పేద యువత ఆదాయ వనరులను కోల్పోతున్నారు. ప్రభుత్వం, జిల్లా అధికారులు తక్షణ చర్యలు తీసుకుని, ఎన్నికల నిర్వహణ, పాలకవర్గ పునరుద్ధరణ ద్వారా పారదర్శక స్వయం పాలనను పునరుద్ధరించాలి. ఇప్పటికే కొన్ని పర్సన్ ఇంచార్జి కమిటీలో అవకతవకల ఆరోపణలు ఎదుర్కొంటూ పదవుల నుంచి తొలగింపుకు గురికావడంతో అధికారుల పాలనలో కొనసాగుతున్నాయి.

## డిసిసి ఎంపికపై అభిప్రాయ సేకరణ,దరఖాస్తుల స్వీకరణ

**భువనగిరి రూరల్ ప్రభాతవార్త**



డిసిసి అధ్యక్షుడి ఎంపికపై జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆదివారం స్థానిక శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో అభిప్రాయ సేకరణ చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏఐసీసీ పర్యవేక్షకులు శరత్ రౌత్,సత్తుపల్లి ఎమ్మెల్యే రాగమయి హాజరు కాగా అభిప్రాయ సేకరణ అనంతరం డిసిసి అధ్యక్ష పదవికి పలువురు నాయకులు దరఖాస్తులు అందజేశారు. ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షులు అందెం సంజీవరెడ్డి, తంగేళ్లపల్లి రవికుమార్, కుక్కదుగ సోమయ్య భువనగిరి, బీబీనగర్, పోచంపల్లి, వలిగొండ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పత్తి పంట పండించిన రైతు సోదరులు తప్పక రిజిస్ట్రేషన్ చేయించుకోవాలి

### తిరుమలగిరి మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ యెల్సొజు చామంతి నరేష్



**తిరుమలగిరి అక్టోబర్ 19 ప్రభాతవార్త**

సిసిఐ కొనుగోలు కేంద్రంలో పత్తి పంటను అమ్ముకునే రైతు సోదరులు ముందుగా మీ మీ ప్రాంత వ్యవసాయ అధికారుల వద్ద సంప్రదించి పత్తి రైతు నమోదు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తిరుమలగిరి మార్కెట్ కమిటీ చైర్మన్ ఎల్సోజు చామంతి నరేష్ అన్నారు. రిజిస్ట్రేషన్ తర్వాత మీ వద్ద ఉన్న స్మార్ట్ ఫోన్లలో కాపా కిసాన్ యాప్ ద్వారా స్లాట్ బుక్ చూసుకుంటే అందుబాటులో ఉన్న జీన్నింగ్ మిల్లు లో అమ్ముకునే ఆవకాశం ఉంది ,లేదా మీకు దగ్గరలో ఉన్న మార్కెట్ కమిటీ పరిధిలో ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్ లో సంప్రదించి రైతులు స్లాట్ బుక్ చేసుకొని ,మీకు దెగ్గర లో ఏర్పాటు చేసిన జిన్నింగ్ మిల్లుల లో సీసీఐ కొనుగోలు కేంద్రాలు ద్వారా పత్తి పంటను విక్రయించాలని ఆమె తెలిపారు. కావున పత్తి పంట పండించిన రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వై నరేష్ మార్కెట్ డైరెక్టర్ లు రాపాక సోమేష్ అంగోతు రాములు దొడ్డ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# అసమానతలు లేని సమాజం కోసం యువత ఉద్యమించాలి

**సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రం**

**రామన్నపేట, అక్టోబర్ 19 ప్రభాతవా**

దేశంలో పెట్టుబడిదారీ విధానం వలన ప్రజల్లో అసమానతలు పెరుగుతున్నాయని, ప్రజలకు కనీస అవసరాలు కల్పించాలని, పాలక విధానాలకు వ్యతిరేకంగా యువత ఉద్యమించాలని సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రం పిలుపునిచ్చారు. సిపిఎం ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక మండల కేంద్రంలో యువ కమ్యూనిస్టుల సమ్మేళనం నిర్వహించారు. సమ్మేళనం ప్రారంభానికి ముందు రామన్నపేటలో యువత భారీ బైక్ ర్యాలీ చేపట్టి అమరవీరులకు నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన తమ్మినేని వీరభద్రం ప్రారంభ సూచికంగా పతాకాన్ని ఆవిష్కరించి అనంతరం జరిగిన సభలో మాట్లాడుతూ కమ్యూనిస్టులు పురోగమిశక్తులుగా అవతరిస్తున్నారని, శ్రీలంక వంటి పరిణామాలే వీటికి నిదర్శనం అని అన్నారు. ప్రజలకు విద్య, వైద్యం కనీస అవసరాలు తీర్చలేని స్థితిలో ప్రభుత్వాలు ఉన్నాయని, ఎన్నికల్లో గెలవడం కోసం అమలు కానీ ఆచరణ లేని హామీలిచ్చి గెలిచాక ప్రజల్ని ఆర్థిక సంక్షోభంలోకి నెట్టేసి ప్రజా వ్యవస్థను చిన్నాభిన్నం చేస్తున్నాయని తెలిపారు. నాటినుండి నేటి వరకు ప్రజల కోసం ప్రాణాలను తృణప్రాయంగా చేసి పోరాటం చేస్తున్నది కమ్యూనిస్టులే అని, బిజెపికి ప్రజా సమస్యలపై పోరాడిన చరిత్ర లేదని ఈ సందర్భంగా గుర్తు చేశారు. స్వాతంత్ర దినోత్సవానికి ద్రోహం చేసి నేడు మేము దేశభక్తులు అని అబద్ధ ప్రచారం చేస్తున్న ఆర్ఎస్.ఎస్ ను యువత తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. సమాజంలో జరుగుతున్న అంతరాలు, అసమానతలపై యువ కమ్యూనిస్టులు సంఘటితంగా పోరాడాలని అన్నారు.దోపిడి వ్యవస్థ పై యువత ప్రశ్నించకుండా పోరాడకుండా ఉంటే సమాజం తిరోగమనంలో ఉంటుందని అలాంటి వ్యవస్థను కూల్చేందుకు యువత ముందుకు రావాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్ పిలుపునిచ్చారు. మనువాదం, మతోన్మాదం పేరుతో బిజెపి ప్రజల్లో విద్వేషాలు రెచ్చగొట్టి విభజన రాజకీయాలు చేస్తుందని, అది సామాజిక న్యాయానికి సమానత్వానికి వ్యతిరేకం అని అన్నారు. రిజర్వేషన్ల అంశంలో అది తేలిపోయిందని స్పష్టం చేశారు. యువత మత ఉన్మాదానికి మాం కద్రవ్యాలకు దూరంగా ఉంటూ



విశ్వమానవాళిలో ఉన్నతమైన సిద్ధాంతం మార్క్సిజన్ అవగాహన చేసుకోవాలని, రాబోయే స్థానిక సంస్థలు ఎన్నికల్లో కమ్యూనిస్టులను గెలిపించేందుకు, గ్రామాలు అభివృద్ధి చెందేందుకు పాటుపడాలని పిలుపునిచ్చారు. సిపిఎం మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం అధ్యక్షతన జరిగిన ఈ సమ్మేళనంలో సిపిఎం జిల్లా సీనియర్ నాయకులు మేక అశోక్ రెడ్డి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జల్లెల పెంటయ్య, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేశం, జిల్లా కమిటీ సభ్యులు బలుగూరి అంజయ్య, వనం ఉపేందర్, మండల కార్యదర్శి వర్గ సభ్యులు కూరెళ్ళ నరసింహ చారి, బోయిని ఆనంద్, కందుల హనుమంతు, కల్లూరి నాగేష్, మండల కమిటీ సభ్యులు గొరిగె సోములు, నాగటి ఉపేందర్, గన్నేబోయిన విజయభాస్కర్, మీర్ ఖాజా అలీ, భావండ్లపల్లి బాలరాజు, డివైఎఫ్ఐ మండల అధ్యక్ష, కార్యదర్శులు శానకొండ రామచంద్రం, మెట్టు శ్రవణ్ కుమార్, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు గంటపాక శివకుమార్, ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి పుట్టల ఉదయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.